
ఆంధ్రసచిత్రవార

పత్రిక



12-1-68


తప్పక చూడండి!
టైగర్ ప్రొడక్షన్స్
అసాధ్యుడు
దర్శకత్వం: వి. రామచంద్రరావు. B.A. (HONS)
నిర్మాతలు: నెల్లూరు కాంతారావు పహిల్వాన్ & S.H. హుస్సేన్ .... త్వరలో రిలీజ్

ఏప్కొలైట్ ప్లాస్టిక్ ఎమల్షన్



ఏ శీతోష్ణ స్థితిలోనైనా ఉపయోగించుటకు
ఏప్కొలైట్ ప్లాస్టిక్ ఎమల్షన్ మంచిది


ఇది ఒక్కటే శీతోష్ణానుకూలం చేయబడిన పెయింట్

ఏప్కొలైట్ ప్లాస్టిక్ ఎమల్షన్ శీతోష్ణ స్థితిమార్పులలో చెక్కుచెదరదు, పొరలుగా ఊడదు మరియు మాసికలు పడదు. శీతోష్ణోగ్రతలకు తట్టుకొనేటట్లు శీతోష్ణానుకూలం చేయబడింది. ఉల్లాసకరమైన వివిధ రంగులలో లభించుచున్నది. ఏప్కొలైట్ ప్లాస్టిక్ ఎమల్షన్ కడుగదగినది, త్వరగా ఆరిపోయి మొకముల వంటి మెరుగు నిస్తుంది. లోపల, బయట ఉపయోగించుటకు అనుకూలమైనది. ఇటుకమీదనైనా, థెర్మోకోల్ మీదనైనా ఉపయోగించవచ్చు. రంగులనెంచుకొనేటప్పుడు సర్వోత్కృష్టమైన వాటినే ఎంచుకోండి. ఏప్కొలైట్ ప్లాస్టిక్ ఎమల్షన్ ఎంచుకోండి.

ఏషియన్ పెయింట్స్ ఎక్కడ రంగు కావలెనో అక్కడ



A. 121. Tb


చిక్కడు
దొరకడు

ఉత్తరాలు

ముఖచిత్రం

ఈవారం (22—12—67)పత్రిక దొడ్డిగా నె ప్రత్యాకర్షించినది గనిసెట్టిగారు వేసిన 'క్రీస్తు జననం' ముఖచిత్రం. అందులో మేరీమాతకు చక్కగా భారతీయ సాంప్రదాయం ప్రకారం పువ్వుల చీర కట్టించి మేలి ముసుగు వేసి, ప్రాశ్చ్యాత్య దేశాలకు స్నేహసహకారాలు పెంపొందింప చేయుతలపెట్టి వేసిన గనిసెట్టిగారికి మీకు నా అభినందనములు.

కె. సుభద్ర (విజయనగరం)

* * *

2—12—67 వ తేదీ సంచికలోని ముఖచిత్రం శ్రీ గనిసెట్టిగారు చిత్రీకరించిన క్రీస్తు జననం చాలా బాగున్నది. మంచి రంగులతో ముద్రించినందుకు మీకు, శ్రీ గనిసెట్టిగారికి నా అభినందనలు.

ముగడ. సుబ్బారావు (విజయవాడ).

కథలు

ఎ. వి. కరుణాకర్ గారు వ్రాసిన "రక్షణ" అనే కథ చాలా వాస్తవికంగా వున్నది. కథ చదువుతూ వుంటే నిజంగా కథలో సంఘటనలు జరిగినట్టుగానే వున్నవి. యిటువంటి కథ వ్రాసిన రచయితగారికి నా అభివందనలు. మీ సంచికల ప్రసరించే సీరియల్ కథలు "ఆడది" "జీవనరాగం" బాగ వున్నవి.

బి. శివరాంప్రసాద్ (పూలపల్లి)

* * *

'రక్తం కురిసిన రాత్రి' కథలో రచయిత శ్రీ గుండుమళ్ళ కొన్ని సందర్భాలలో మానవుని ఊహించలేమిని కళ్ళకు కట్టినట్లు చిత్రించారు. వేషధారణను బట్టి మానవ లక్షణ నైజములను అంచనా వేయరాదని జగ్గడి పాత్ర ద్వారా చాటి చెప్పారు. సోదరి వాత్సల్యమును గుర్తించలేక గంగరాజు జగ్గడుని పొడిచిన తరువాత దోషగాహిత్యమునకా అన్నట్లు పోలీసుస్టేషను వైపుకు నడచుట నిజముగ రంగరాజు వ్యధిత హృదయమునకు తార్కాణము. రచయిత గుండుమళ్ళకు నా అభినందనలు.

రాజనాల సత్యనారాయణమూర్తి (కోడూరు)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 12—1—'68
శ్రీప్లవంగనామ సం॥ పుష్య మాసం శు॥ ద్వాదశి
సంపుటము: 60 సంచిక: *19*

స్థాపితము
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ


ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టుద్వారా (1-1-1968 నుండి)

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక

ముఖచిత్రం: "అవేకళ్ళు"లో నిర్మల


ఇదిగో! హిందీ నేర్చుకో
హిందీ ప్రభుత్వవాది
హిందీ
చేసిన సేవకి ప్రతిఫలం
నంబూద్రి పాద్
మీ భాష నాకు అర్థం కాదండీ
జనసంఘం
దక్షిణ భారతం
హిందీయేతర ప్రాంతాల వారికి నేనిచ్చిన హామీ కన్నా చాలా ముందుగానే జరుగుతున్నదన్నా!
పార్లమెంటులో ఆమోదింప బడిన భాషాబిల్లు
నెఫా ఆక్ర

నానాటికి దిగజారిపోతున్న కాంగ్రెసు ప్రభుత్వం కార్యక్రమాలు

1967లో మనదేశం ఏమిసాధించింది?

అసహ్యకరమైన మచ్చలతో 1967వ సంవత్సరం తప్పుకున్నది. బెంగాల్‌లో కమ్యూనిస్టులు అధికారాన్ని కైవశం చేసుకోవడంలో చచ్చినా సరే, అని ఆందోళన సాగిస్తున్నారు. మద్రాసులో, హిందీబిల్లు మీద అసంతృప్తి ప్రకటించడానికి ప్రజల ఆస్తిని తగలబెడుతున్నారు. అదేవిధంగా, ఉత్తరాదిన హిందీ కోసం రగడ జరిగింది. శాంతి భద్రతలని గాని, వ్యక్తి స్వాతంత్ర్యాన్నిగాని గౌరవించడానికి ఎటువంటి శ్రద్ధా కనిపించదు. ప్రధాన మంత్రి శ్రీమతిగాంధీ పుట్టినిల్లున్న ఉత్తర ప్రదేశ్‌లోనే ఆమెకు అంతగా మర్యాద జరగనట్టు ఆమె పర్యటన ద్వారా విశదమవుతున్నది. భారతదేశం యొక్క తీవ్రతరమైన విచ్ఛిన్నతని నూటయాభై సంవత్సరాల బ్రిటిషుపాలన అదుపులో వుంచిందని హిందీ వారు అంగీకరించక పోవచ్చు! కాని నిజాన్ని కప్పిపుచ్చడం అంత సులభమైన పనికాదు. ఇక్కడొక వ్యాఖ్యానం చెప్పుకోవాలి. ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని చక్కబేయ ప్లాను కున్నప్పుడు, కేంద్ర ప్రభుత్వం ... నెక్కారు. అప్పటినుంచి భారతదేశ సమైక్యతకి ఎంతో కీడు వాటిల్లింది.

1967వ సంవత్సరం మరో కాటకాన్ని చవిచూపింది. బీహార్‌లోను, ఉత్తర ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలోను ఇది విపరీతంగా కనిపించింది. ఈ కరువుని ఎదుర్కోవడంలో పాశ్చాత్య దేశాలకి, ముఖ్యంగా అమెరికాకి కృతజ్ఞతలు తెల్పుకోవలసి వుంటుంది. దీనినే మరో విధంగా చెప్పుకుంటే — జగద్గురువులు శంకరాచార్యులు గోవధ నిషేధం కోసం ప్రభుత్వం మీద విరుచుకు పడుతున్న పరిస్థితుల్లో ఎద్దుమాంసం తినే ప్రజలు మనదేశంలో ఆకలిచావులు లేకుండా చేశారు!

దిగజారిపోతున్న కాంగ్రెసుపార్టీ

1967వ సంవత్సరం చాలా రాష్ట్రాల్లో కాంగ్రెసు పడిపోతూ వుంటే చూస్తూ వూరుకుంది. కేంద్రంలో కాంగ్రెసు మెజారిటీ క్షీణించి పోయింది. కాంగ్రెసు పార్టీలోని పార్టీలే ఈ పతనానికి కారణం. గుణమెరిగి కూడ మందు వేసుకోలేక పోయింది కాంగ్రెసు. కేంద్ర మంత్రివర్గం విస్తరించబడింది. అందులో అనైక్యత పెరిగిపోతూ వస్తున్నది.

బెంగాల్, కేరళలోని ఓటర్లని మినహాయించి తక్కిన వారంతా మితవాదుల్ని మధ్యమార్గాన్ని అనుసరిస్తున్న వారిని సమర్థిస్తున్నారు. కాంగ్రెసు తన పేద కోపాన్ని రాజుల మీద పెద్ద వ్యాపారస్థుల మీద చూపించింది. కమ్యూనిస్టు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడమే మిగిలిన కర్తవ్యంగా ఎంచుకుని బ్యాంకుల్ని, జనరల్ ఇన్సూరెన్సుని, విదేశీ వ్యాపారాన్ని జాతీయం చేస్తూ 'ప్రీవీపర్సుల్ని' నిర్మూలించింది!

ఇస్రయేల్ విధానంలో భారతదేశం కలగజేసుకుని కొత్త స్నేహాలకి స్వస్తి పలికింది. ఈ స్థితిలో విదేశాల్నుంచి ఋణాన్ని గ్రహించడానికి ఎన్నో అడ్డంకులు ఏర్పడ్డాయి. అత్యవసర వస్తువుల దిగుమతి ఆగిపోయింది. భారతదేశం అనుసరిస్తున్న పద్ధతిని గ్రహించి రష్యా కూడా బిర్ర బిగుసుకు కూర్చుంది!

ఆర్థిక పరిస్థితి — ప్రభుత్వం కృషి

ఒక దేశంయొక్క జీవితం చాలా విషయాలమీద ఆధారపడి వుండొచ్చుగాని, ముఖ్యమైనది మాత్రం ఆర్థిక పరిస్థితి. 1967వ సంవత్సరంలో భారతదేశ ఆర్థిక పరిస్థితి ఎంతో స్తంభించి పోయింది. ఆర్థిక మంత్రిగారి 'స్టాక్ ఎక్స్ఛేంజ్' పథకం అనుకున్నంత ఫలితాల నివ్వలేదుగనక — బ్యాంకులు, జనరల్ ఇన్సూరెన్సులని జాతీయం చేయడనికి వూనుకున్నారు. ఇది కొంత సంచలనం కలిగించక మానదు. ఇది ఇలా వుండగా, కాంగ్రెసు తన బలాన్ని తిరిగి పొందడానికి భాషా విధానాన్ని ప్రవేశ పెట్టింది. ఇది అల్లర్లకు అస్థిర పరిస్థితికి దారి తీసింది.

ఆహార విధానం కేంద్రానికి రాష్ట్రాలకి ఉన్న సహకార సంబంధాలకి పరీక్ష పెట్టింది. కేంద్రంలో అప్రయోజకపు నాయకత్వం ధాన్యసేకరణ ధరలమీద ఏ ప్రయోజనాన్నీ సాధించలేక పోయింది. చెరకు పంటమీద ధరలు, వచ్చే ఏడాది ఆహార ధాన్యాలపై దెబ్బతీసేలా వున్నాయి.

ప్రభుత్వ విధానాలని వ్యతిరేకించిన వారు దేశానికి శత్రువులుగా ఎంచబడు తున్నారు. అయినా, భారతదేశ ఆర్థిక పరిస్థితిని చక్కబరచడానికి ప్రపంచ బ్యాంకు సిద్ధంగా వుంది. దానితరఫున కొందరు పరిశీలకులు మన దేశానికి వచ్చారు.

ప్రపంచ బ్యాంకు సహాయం

'భారత ఆర్థిక పరిస్థితి చాలా ప్రమాదకరంగా కనిపిస్తున్నది. కాని, అభివృద్ధికి అవకాశం లేకపోలేదు. సిరవా పంటకి వాతావరణం బాగా వుంది, అలాగే దాళవాకూడ మంచి ఫలితాన్ని ఇవ్వవచ్చు. 1967–68 సంవత్సరంలో ఆహారధాన్యాల విషయంలో మెరుగు కనిపించడానికి అవకాశంవుంది. అభివృద్ధి నెమ్మదిగా జరిగినా ఈ సంవత్సరం ఫల

ప్రదమైనదో అని ఈ ప్రముఖుల సంఘం సూచించింది. అప్పటినుంచి ఈ పరిశీలన సంఘానికి ముఖ్యుడుగా వున్న విలియమ్స్ గిల్‌మార్టిన్ భారతదేశం తరపున శాశ్వత సంఘసభ్యుడుగా వున్నారు.

ఈ సంఘం ప్రపంచ బ్యాంకుకి ఒక రిపోర్టు సమర్పించింది. అందులో ఇప్పటి ప్రమాదకరమైన భారతదేశ ఆర్థికపరిస్థితిని సూచించింది. అసంతృప్తికరమైన రెండు సంవత్సరాల పంటవల్ల ఆహారం అందుబాటులో లేకుండాపోయింది. ఆహార ధాన్యాల ధరలు సంవత్సరానికి పదిహేను శాతం సరాసరిగా పెరుగుతున్నాయి. ఈ రెండు సంవత్సరాల విఫలమైన పంట కారణంగ పరిశ్రమలకి కూడా దెబ్బ తగిలింది. మొత్తంమీద పారిశ్రామికఉత్పత్తి నిజంగా పడిపోలేదుగాని, అభివృద్ధి మాత్రం కనిపించడ లేదు. ఎన్నో తయారీ సంస్థలు పనిలేక, ఆదాయం లేక పడుకున్నాయి.

తీసికట్టుగా వున్న బడ్జెటు

వ్యవసాయ సంబంధమైన ముడిసరుకు తయారీసంస్థలకి లభించక పోవడంవల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. ఆహార ధాన్యాల ధర పెరుగుదలవల్ల అత్యవసర వస్తువుల వినియోగం కూడా, గ్రామాల్లో తగ్గిపోయింది. ఉన్న డబ్బునంతా ఆహారం మీద ఖర్చు పెడుతున్నారు. ధరల పెరుగుదలని అదుపులో పెట్టడం కోసం ప్రభుత్వం ఖర్చు హెచ్చిస్తున్నది తప్పితే జరిగే పని శూన్యం.

బడ్జెటు సందర్భంలో ఇవన్నీ నిరుత్సాహ పర్చాయి. తిర్యాగమనం ప్రభుత్వ ఆదాయాన్ని పడగొట్టింది. అందుచేత రిజర్వు బ్యాంకు ధనాన్ని పొదుపుగా వాడుకోవాలని తలచింది.

1964 నుంచి ప్రభుత్వం పెట్టుబడి తగ్గిపోతూ వస్తున్నది. 1967–68 సంవత్సరంలో మరీ తగ్గింపు కనిపిస్తున్నది. ఇది భారీ ఇంజనీరింగు పరికరాల విషయంలో నష్టాన్ని కలగజేస్తుంది. భారీ నిర్మాణ పరికరాలు, యంత్ర సామగ్రి, నూలు మిల్లులకు సంబంధించిన పెద్ద యంత్రాలు, పరిశ్రమలకి ఉపయుక్తమయిన 'బాయిలర్లు' మొదలైన వీటన్నిటి ఉత్పత్తికి అవరోధం ఏర్పడింది. అదే సమయంలో బొగ్గు, గనిజాలు; ఇనుము—ఉక్కు కాస్టింగులు, తదితర సామగ్రి మూలన పడుతున్నది. ఇప్పుడిప్పుడు సిమెంటు ఉత్పత్తి కూడా తగ్గిపోతున్నది.

ఆర్థిక పరిస్థితి పంటలతో ముడి

పంటలు సరిగ్గా పండినట్టయితే ఈ విపత్తునుంచి దాటుకోగలగము. ఈ పరిస్థితిలో దిగుమతుల్ని ఎక్కువ చేసుకున్నట్టయితే, వచ్చే సంవత్సరం కూడా ఎగుమతులకంటే దిగుమతులే ఎక్కువ కావడానికి అవకాశం వుంది. దిగుమతులు ఎక్కువయ్యేకొలదీ ఎదురయ్యే కష్టనష్టాలు వేరే చెప్పక్కర్లేదు. సహాయం కోసం, అది ఇవ్వనంటే అప్పుకోసం బయలుదేరాల్సి వుంటుంది! వచ్చే సంవత్సరానికి బకాయిలు వుంచకుండా ఖర్చుని ఈ సంవత్సరానికే పరిమితం చేసుకోవడం ఎంతయినా అవసరం. లేకపోతే సహాయం లభించనప్పుడు తెల్లముఖం వేయవలసి వస్తుంది. విదేశీ మారకద్రవ్యం గొంతు పట్టుకుంటుంది!

దిగుమతుల్ని తగ్గించుకోవడం విషయంలోను, స్వయంసమృద్ధి విషయంలోను ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటే దేశం ఆర్థిక పరిస్థితిని చక్కజేయవచ్చునో తెలుసుకోవడం అంత సులభమైన పనికాదు. ఆహారధాన్యాలు సమృద్ధిగా వుంటే ఆర్థికపరిస్థితి అదే చక్కబడుతుంది అనేది అందరికీ తెలిసిన విషయం. తెలియని విషయాన్ని ఇతరదేశాల్ని దృష్టిలో వుంచుకుంటూ గ్రహించడం చాలా అవసరం. పంటలు ఎంత ప్రధానమో, పారిశ్రామిక ఉత్పత్తి కూడా అంతే ప్రధానమైనది.

— శ్రీకృష్ణ

మనదేశానికి అత్యవసరంగా ఇప్పుడు కావలసినదేమిటి?

■ భాషావాదంతో ప్రాంతీయ విద్వేషం ఎంతగా విజృంభిస్తుందో నేటి భారతదేశ పరిస్థితుల ద్వారా సులభగ్రాహ్యమవుతున్నది. మహారాష్ట్రలో 'శివసేన' పేరుతో ఒక ఉద్యమం లేచింది. (అక్కడ ఆంధ్ర, కేరళ, మైసూరు రాష్ట్రాల వాళ్ల సందర్భి అరవంతో కలిపి మద్రాసీలనడం పరిపాటి) ఈ దక్షిణాదివారిని బొంబాయి నుంచి తరిమివేయాలనేది శివసేన లక్ష్యం. అలానే ఢిల్లీలోను, తదితర ప్రాంతాలలోను ఈ జాడ్యం అంకురించింది. 'హిందీసేన' పేరుతో అక్కడి హిందీ భాషోన్మత్తులు దేశీయ ఐక్యతని, జాతీయ సమైక్యతని దూరంచేస్తున్నది. దక్షిణాదివారిని తక్కువగా చూడడం ఆరంభించారు. అటువంటి పరిస్థితుల్లో దక్షిణాది ప్రజలకి పౌరుషం రెచ్చిపోవడం సహజమే!

ఇంతకుముందొకసారి హిందీ వ్యతిరేక ఉద్యమం పేరుతో మద్రాసులో హింసాత్మక ఆందోళనని కాంగ్రెసు ప్రభుత్వం చవిచూసివుంది. తర్వాత ఈ ప్రాంతంలో కాంగ్రెసు పడిపోయింది. ఈ పరిస్థితుల నన్నింటినీ గమనించి కూడా భాషా బిల్లుకి కేంద్రం సవరణ తెచ్చి హిందీకి ప్రాతినిధ్యాన్ని కల్పించింది. నిశ్చలంగా సాగిపోతున్న దక్షిణాది ప్రజల జీవితంలో కల్లోలం రేపింది. మద్రాసులో విద్యార్థులు తీవ్రమైన ఆందోళనని లేవదీశారు.

అధికారభాషా బిల్లుకి నిరసనగా విద్యార్థులు క్లాసులకి వెళ్లడం మానేశారు. పరీక్షలని బహిష్కరించారు. సమ్మెలు ప్రారంభించారు. ప్రదర్శనలు జరిపారు. 'హిందీరాక్షసి' పేరుతో గడ్డిబొమ్మల్ని తగలబెట్టారు. హిందీ అక్షరాలరూపంలో ఏవి కనిపించినా వాటిని రూపుమాపేశారు. అదేవిధంగా, చాలమంది ఉత్తరాదివారు కూడ నష్టపోయారు.

ఇక్కడ ఒక విషయాన్ని విశదం చెయ్యాల్సి వుంటుంది. మద్రాసునగరం నానాజాతి సమ్మిశ్రితం. ఇక్కడ అరవలే కాకుండా తెలుగువారు, గుజరాతీవారు, మహమ్మదీయులు, మహారాష్ట్రులు, సిక్కులు, పంజాబీలు—అనేకమంది వున్నారు. అరవేతరభాషల వారంతా హిందీ వారేనా? ఉత్తరాదివారినందరినీ హిందీవారుగా జమకట్టటం జరిగింది. అలాగే, హిందీ అక్షరాల్ని తుడిచిపెట్టే మిషతో సంస్కృత లిపిని కూడా మటుమాయం చేశారు!

విద్యార్థులొక్కరే ఈ చర్యలకి కారణమని చెప్పడానికి వీలులేదు. ఇంకా చాలా మంది ఈ సమయాన్ని సద్వినియోగపరచుకో


(10వ పేజీ చూడండి)

అనూరాదపురం

అనూరాధ పురానికి రయిలు, రోడ్డు, విమానాలద్వారా వెళ్ళవచ్చు. ఇది 15 శతాబ్దాలముందు రాజధానిగా వెలకొల్పబడ్డ ఊరు. ఇక్కడ సుమారు 90 మంది రాజులు ఏలారు. సింహళ సంస్కృతికి ఇదొక చిహ్నం అంటారు. శిల్పాలు, శిధిలాలు, దగోబాలు, ఆలయాలు ఎందరినో ఆకర్షించాయి. బౌద్ధులకిది పవిత్రస్థలం.

అసలు అనూరాధపురం క్రీ పూ. 437 లో స్థాపించారంటారు. దానికి అప్పుడు అనూరాధగ్రామం అనేపేరు ఉండేదిట. దానిని నిర్మించిన రాజా పండకాక భయుడట. (అతనికి ముందే అనూరాధ అనే వ్యక్తి నిర్మించినట్లు 'మహావంశ' గ్రంథంలో ఉంది.) ప్రాచీనకాలంనుంచీ రోమ్, గ్రీక్ రాజ్యాలతో సంబంధబాంధవ్యాలు ఉండేవి.

భారతదేశంలో అశోకుడు కట్టించిన స్తూపాలని చూసి వాటివంటివే సింహళంలోనూ కట్టటం మొదలు పెట్టారు.



దుతెగెముణు రాజు కట్టించిన రువన్‌వేలి డగోబా.



ఈసురమినియా ఆరామంలో మిధున శిల్పం

వీటిని డగోబాలంటారు. క్రమంగా వీటి పరిమాణాలు చాలా పెద్దవయి పోయాయి. 'థూపారామ' డగోబాని దేవానాంపియతిస్స కట్టించాడు. ఇది 56 అడుగుల ఎత్తు కలది. తిస్స వేవ తీరంమీద ఇతనే ఈసురు మినియా అనే ఆరామం కూడా కట్టించాడు.

దీనికన్నా పెద్దది 'మహా స్తూపం'. దానిని 'దుతెగెమును' రాజు కట్టించాడు. దీనినే 'రు అన్ వేలిసెయా' కూడా అంటారు. దీని ఎత్తు 178 అడుగులు. వ్యాసం 254 అడుగులు. ప్రాంగణం 475 అడుగుల చదరం! ఈ రాజే భిక్షువులకోసం 'లోహపాసాదం' కూడా కట్టించాడు. ఇది 9 అంతస్తుల మేడగా, 100 గదులతో ఒకప్పుడు విలసిల్లిదంటారు. కప్పు రాగితోనూ, బంగారు—వెండి తోరణాలతోనూ లోక ప్రసిద్ధి చెందినదిట. ఇప్పుడు శిధిలాలు మాత్రమే మిగిలాయి.

అనూరాధపురంలో బోధివృక్షం ఒకటి ఉంది. దీనిని అశోకుడి కూతురు సంగమిత్ర స్వయంగా నాటినదని సంప్రదాయం. ఈ మహావృక్షం వయస్సు 2200 సంవత్సరాలని అంచనా.


సింహళ వాస్తు శాస్త్రంలో ప్రత్యేకంగా

గమనించదగ్గవి ద్వారపాలక శిలలు. వీటినే చంద్రశిలలు కూడా అంటారు. వీటిలో అతి చక్కనిది రాణిగారి మంటపంవద్ద చూడవచ్చు. ఈ మంటపంలో 'పోకునా'లనే శీతకొలనులు చాలా ఉన్నాయి. అన్నిటిలోనూ ప్రసిద్ధి పొందినది 'కూట్టమ్ పోకునా' (220 అడుగుల పొడవు, 50 అడుగుల వెడల్పు కలది.)

అనూరాధపురంలో ఎన్నో పవిత్రస్థలాలు ఉన్నాయి. ఎన్నో పుష్కరాలు ఉన్నాయి. ఈ పుష్కరాలని పొగుబడికికూడా ఉపయోగించేవారుట. వాటిని 'వేవా' అంటారు.

అనూరాధపురంలో హైందవాలయం లేకపోలేదు. కదిరేశుడిగుడి తమిళులందరికీ పవిత్రమయినది. ఇది అసలు ఊరిలోపల ఉండేది కాని పురావస్తుశాఖవారు ఛకుల్తం అనుమతితో కొత్త గుడి కట్టించారు. అదే నేటి కదిరేశన్ గుడి.

'మిహింతాలె' అనూరాధపురానికి ఎనిమిది మయిళ్లదూరంలో ఉంది. ఇక్కడ రోగశాల, విహారం, మహాసేయ ఈ ఊరి ఆకర్షణాలు. రాతి వైద్యనావ, మహేంద్రుడి శయ్య, దేవానాం పియతిస్స విగ్రహం, చూడ్దగినవి.




దగోబాచుట్టూ ఏనుగుల వరుస వీటిని పురావస్తుశాఖవారు బాగుచేయించారు.

ఫొటోలు, వ్యాసం:
ఎన్. రామకృష్ణ ●

లానికి వారితో చేతులు కలిపారు. విద్యా ర్థుల్ని ఉసిగొల్పారు. ఆతి ఎత్తున ఉద్యమం లేచింది.

విద్యార్థులు గుంపులు గుంపులుగా పందలు వేల సంఖ్యలో ప్రదర్శనలు ప్రారంభించారు. రోడ్లవెంట నడుస్తూ— 'డవున్ విత్ హిందీ'. 'ఇందిరా డవున్'



మన దేశానికి ...

(7వ పేజీ తరువాయి)

'చవాన్ డవున్' 'ఇండియా ఆర్ హిందియా?'—ఇలా అనేక రకాలైన నినాదాలతో ఆందోళన సాగించారు.

కార్లనీ, టాక్సీలనీ, లారీలనీ, బస్సులనీ, బళ్లనీ—ఒకటేమిటి? అన్నిటినీ ఆపి, వాటిపై ఈ నినాదాలని రాశారు. గోడల సంగతి సరేసరి. వాటినిండా ఇవే అలంకారాలు! ప్రదర్శకులు నడిచిన వెనక, ఆ ప్రాంతంలో ఎక్కడా హిందీ అక్షరమన్నది మచ్చుకి కనిపించకుండ చేశారు.

ఈ చర్యలతో బాగా నష్టపోయింది రైల్వే ఆస్తి. సెంట్రల్ స్టేషన్ ముఖద్వారం వద్ద ప్రధానమంత్రి చిత్రాన్ని తొలగించారు. అద్దాన్ని పగలగొట్టి చిత్రాన్ని తీసుకుపోయారు! రైళ్ల రాకపోకలు ఎంతో ఆలశ్యమయ్యాయి. తలంగై స్టేషను భవనంమీద పెట్రోలు, కిరసనాయిలుపోసి తగలబెట్టారు. కొచ్చిన్ మెయిలుకి నిప్పంటించారు. మొత్తం పది హేను బోగీలు నష్టపోయాయి! రైలులో ప్రయాణం చేస్తున్న సైనిక శాఖవారితో కూడా బలవంతంగా హిందీ వ్యతిరేక నినాదాల్ని పలికించారు!

కంపార్టుమెంట్లులో హిందీ అక్షరాలకి, స్టేషనులో బోర్డులకీ తారుపూశారు! పోస్టాఫీసుదగ్గిరి హిందీ బోర్డులకీ అదే గతి పట్టింది. జి. పి. వో. ముందు హిందీ అక్షరాలతో వున్న మనియార్డరు ఫారాలని చింపి తగలబెట్టారు!

హిందీ ప్రచారసభ కార్యాలయంలో ప్రవేశించి ఆస్తి నష్టాన్ని కలిగించారు. రిజర్వుబ్యాంకు గోడమీది ఇత్తడి ఫలకంమీదున్న అక్షరాలు అతి ప్రయాసమీద తొలగింపజేశారు! జీవితభీమా కార్యాలయం బోర్డులో 'యోగక్షేమ' అనే సంస్కృత లిపిని తుడిచిపెట్టేశారు!

ఇక, హిందీ సినిమా పోస్టర్లకి నామరూపాలు లేకుండ చేశారు. కొన్ని సినిమా హాళ్లపై దాడులు జరిగాయి. హిందీ సినిమాలు ఆడడం మానేశాయి. వాటిలో ఇంగ్లీషు, అరవ సినిమాలు చోటు చేసుకున్నాయి!


ఉత్తరాది ఆడవారితో వస్తున్న ఒక కారుని ఆపి, అద్దాలని పగలగొట్టడం జరిగింది!

షావుకారుపేట, మింట్ ప్రాంతాలలో ఉత్తరాది వ్యాపారస్థులు షాపులని మూసేసుకున్నారు!

'తమిళనాడుని విడిచి పొమ్మని'; 'తమిళం నేర్చుకోనకపోతే తీవ్ర పరిణామాలని ఎదుర్కొనవలసి వస్తుందని' ఉత్తరాదివారిని బెదిరిస్తూ ఫోన్ పిలుపులు వస్తున్నట్టుగా వారు పోలీసులకి తెలియ పరచారు! ప్రముఖులు కలిగించుకోవడం వల్ల ఇప్పుడు పరిస్థితి కాస్త సద్దుమణిగింది.

ఇప్పుడు మనదేశానికి అత్యవసరంగా కావలసినదేమిటి? ఆర్థిక పరిస్థితిని చక్కజేయడం. స్వయంసమృద్ధిగా పంటల్ని పండించడం. దేశాన్ని సుభిక్షం చేయడం. ఈ సమస్యలకి తగిన పరిష్కారం భాషకి సంబంధించిన బిల్లులలోను, ఉద్యమాలలోను ఇమిడి ఉన్నదా? అని మనని మనమే ప్రశ్నించుకోవటం అవసరమేమో!


—నమ్మాళ్వార్ ●




"జలుబును పోగొట్టుటకు నేను విక్స్ వేపొరబ్‌ను నమ్ముకొంటాను"
"ఈమధ్య మా అబ్బాయికి ఎక్కువ జలుబు చేసి సులువుగా ఊపిరితీసుకోలేక పోయేవాడు. నేను వానికి ఎన్నో రకాల మందులను వాడేను. కాని వాటివలన ఏమీ తగ్గలేదు. అప్పుడు, విదేశాలనుండి తిరిగి వచ్చిన మా డాక్టరుగారి చిన్న అబ్బాయి గోపాలం విక్స్ వేపొరబ్ సీసాను ఇచ్చి నన్ను వాడమన్నారు. పాపం, అతను మా ఇంట్లోకి వచ్చి దానిని మా అబ్బాయి ముక్కుమీద, గొంతుకమీద, ఛాతీమీద ఎలా రుద్దాలో కూడ చెప్పేరు. మర్నాడు ఉదయానికి మా అబ్బాయి జలుబు పూర్తిగా పోయి, హాయిగా ఊపిరి పీల్చు కొంటూ లేచేడు.
ఆ అనుభవము తరువాత, జలుబును పోగొట్టుటకు విక్స్ వేపొరబ్ మహా మంచి మందని నేను నమ్ముకొంటున్నాను. నేను ఎల్లప్పుడూ ఒక విక్స్ వేపొరబ్ సీసాను అందుబాటులో ఉంచుకొంటాను."
VICKS VapoRub
గ్రాముల అనువవ్వని డబ్బీలలో కూడ లభిస్తోంది.
వాడుటకు సూచనలు: విక్స్ వేపొరబ్‌ను వాడు పడుకోబోయేముందు రుద్దండి
దానిని వాని ముక్కుమీద, రెండు వైపులా రుద్దండి
...వాని గొంతుక మీద, ఛాతీమీద రుద్దండి
...వాని వీపు అంతటి మీద రుద్దండి. కంబళి కప్పి పడుకోబెట్టండి
"జలుబును పోగొట్టుటకు మీరూ విక్స్ వేపొరబ్‌ను నమ్ముకోండి"

మూన్ రేకర్-15

జేమ్స్‌బాండ్ బొమ్మల సీరియల్



డ్రాక్స్ తన జీవిత గాథ మాకు ఇలా చెప్పటం ఎంతో విచిత్రంగా ఉంది---మేమిద్దరం అతని బందీలమూ, శత్రువులమూనూ.

'నేను చెప్పేదంతా విని ఆలోచించే వ్యవధి ఎక్కువ లేదు మీకు. రేపు మిట్టమధ్యాహ్నం రాకెట్ పయికి వెళ్లేసరికి దాని టర్బయిన్ ఇంజన్ల వేడికి సజీవంగా దహనమవుతారు.'

'---మీ కథ ఇంకా చెప్పు క్రౌట్.' (అతనికి కోపం తెప్పించాలి.)



డ్రాక్స్ తను ఇంగ్లండులో విద్యాభ్యాసం పూర్తి చేసుకుని ఎలా జర్మనీకి తిరిగి వచ్చేశాడో...

జర్మన్ సేనలో ఎలా చేరాడో...

బందీల యూనిఫారమ్‌లు తొడుక్కుని మిత్ర రాజ్యమండలి వారి ఎల్లల లోపలికి వెళ్లి ఎలా 'వెర వుల్ఫ్' దళానికి నాయకత్వం వహించాడో, ఒకనాడు తమ సైన్యంవారి విమానం వల్లనే ఎలా కూలిపోవటం జరిగిందో చెప్పాడు.



జర్మన్ డ్రాక్స్ బ్రిటిష్ సైనికుడి వేషం వేశాడు. జర్మన్ విమానం వల్ల దెబ్బతిన్నాడు. అతని బ్రిటిష్ దళంవారు ఆసుపత్రికి తీసుకువెళ్లారు.

అతను వెళ్లిన మిత్రరాజ్యమండలి శిబిరం వాళ్ళ వెరవుల్ఫ్‌ల వల్ల పేలిపోయింది. అతనికి అదృష్టం లేదు.

'తక్కినదంతా నువ్వే గ్రహిస్తావు బాండ్—ఇంగ్లీషు దుర్మార్గులని ఎలా మోసం చేశానో, ఎలా వారిలో ఒకడి వేషం వేశానో. ఎలా సంవత్సరాల తరబడి నా దేశం బాధలకి ప్రతీకారం తీర్చుకోవాలని ప్రయత్నిస్తున్నానో.'



డ్రాక్స్ తన విచిత్రగాథని ముగించాడు...
'రాకెట్ దగ్గర పని చేసేవారంతా నమ్మకమైన జర్మనులే. అందరినీ నేనే స్వయంగా ఎన్నుకున్నాను!

మీ గూఢచారి మేజర్ టాలన్ అనుమానం పడటం మొదలు పెట్టేసరికి అతనిని చంపటానికి ఎందరో ముందుకి వచ్చారు.'


'అది సరే, నువ్వెలా తప్పించుకుంటావు డ్రాక్స్?'
'సబ్మెరయిన్‌లో పారిపోయి తప్పించుకుంటాను బాండ్. గుట్టల దగ్గిరికి చాటుగా వచ్చే ఒక రష్యన్ జలాంతర్గామి.'



డ్రాక్స్‌కి బాగా కోపం తెప్పించే సమయం వచ్చిం దనుకున్నాను.
'సరే మిస్టర్ బాండ్ నేను అసాధారణ వ్యక్తిని కానంటావా, అవునంటావా?'
నువ్వు పిచ్చివాడి వనుకుంటాను. మొహం నిండా బొచ్చున్న వెర్రివాడివి కూడాను!'

ఈ చిన్నపిల్లల అవమానం పని చేసింది. డ్రాక్స్ నా మీదికి దూకాడు.

నేను తెలివి కోల్పోయాను....
'ఇక నీ సంగతా, మిస్ బ్రాండ్, అతను మేలు కున్న తర్వాత ఇద్దరూ కలిసి చస్తారని చెప్పు!'



నేను కోలుకునేసరికి డ్రాక్స్ వెళ్ళిపోయాడు.

నా చిట్కా పని చేసింది. డ్రాక్స్ తన కోపంలో 'లైటర్' నీ, బ్లోలాంప్‌నీ బల్లమీద వదిలేసి వెళ్ళిపోయాడు. అదే సమయంలో ఆ బ్లోలాంప్ ఆరిపోయింది.
'గలా ఈ కుర్చీలతో బల్ల దగ్గిరికి ఊపుతూ వెళ్ళాలి.'

'ఏం చేద్దామని?'
'డెస్కుకి ఎంత దగ్గిరగా వెళ్ళగలిగితే అంత దగ్గిరగా వెళ్ళు చెప్తాను!'

(ఇంకా ఉంది)

వారఫలం

12-1-68 శుక్రవారం మొదలు 18-1-68 గురువారం వరకు

మేషం: ఇప్పుడు మీరు చేసే ప్రయత్నాలు వ్యర్థమైపోయినట్లు కన్పిస్తాయి గాని వాటి ఫలితన్ని మీరు ముందు ముందు పొందగలరు. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. అలంకార వస్తువులు కొంటారు.

వృషభం: భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ఉద్యోగంలో మిత్రులకు సహకారం చేయగలరు. ప్రయాణాల్లో ప్రయాసకు గురికాగలరు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

మిథునం: వృత్తిలో అనుకోని చికాకులకు గురికాగలరు. సాహసముతో కూడిన వ్యవహారల్లో నష్టం వస్తుంది. సాంఘిక వ్యవహారల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. వ్యాపారంలో వారంమధ్యలో నూతనావకాశాలు లభిస్తాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

కర్కాటకం: ప్రతి వ్యవహారంలోను మీకు యేదో ఒక సందేహం కలుగుతుంటుంది. వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. వారం ప్రారంభంలోనే అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడుతాయి. ఉద్యోగంలో యితరుల మూలంగా శ్రమకు గురికాగలరు. తరువాత అనుకూలత లభిస్తుంది.

స్త్రీలకు— బంధుమిత్రులను కల్సుకొంటారు. విలాసవస్తువులు కొంటారు.

సింహం: కొన్ని వ్యవహారాల్లో మీకంటె పెద్దవారు కూడా మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. సాహసముతోకూడిన వ్యవహారాలు లాభించగలవు. ఉద్యోగంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. వారం ఆఖరులో చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

కన్య: వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరుతాయి. ఉద్యోగంలో మీ పరిస్థితి బాగా ఉంటుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాహిత్యకళా రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ప్రయాణం ద్వారా కార్యసిద్ధి చేయగలరు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధువులకు సహాయం చేస్తారు.

తుల: ఇప్పుడు మీరు జరిపే వ్యవహారాలవల్ల ముందుముందుకూడా ఉపయోగం ఉంటుంది. వ్యాపారంలో ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

స్త్రీలకు— విలాసవస్తువులు కొంటారు. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

వృశ్చికం: వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. వ్యాపారంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

ధనుస్సు: ప్రయత్నించిన పనులకు ఆటంకాలు రావడం అనుకోని వ్యవహారాలు నెరవేరడం వంటి సంఘటనలు జరుగుతాయి. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. వారంమధ్యలో చికాకులు కల్గుతాయి. ఆందోళన కలుగుతుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. అధికవ్యయం జరుగుతుంది.

మకరం: వృత్తిలో పోటీవారితో పోటీ పెరుగుతుంది. రావలసిన డబ్బుమీద ఆధారపడి యితరులకు వాగ్దానాలు చేయడం తగదు. ప్రయాణాలు వాయిదా పడతాయి. ఉద్యోగంలో యితరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. సాంఘిక కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. పోటీవారితో మాటపట్టింపులు తగవు.

కుంభం: వృత్తిలో నూతన మార్గాలద్వారా ఆదాయం పెరుగుతుంది. సాహసముతోకూడిన వ్యవహారాలు లాభించగలవు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్ష సంఖ్యలబలం పెరుగుతుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మీనం: వ్యాపారరీత్యా చేసే ప్రయాణాలు శ్రమమీద ఫలిస్తాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి. పోటీవారితో గౌరవం బాగా ఉంటుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహిత్యకళా రంగాల్లో ఖ్యాతిలభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. అలంకారవస్తువులు కొంటారు.

—మహేష్ ●

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

కె. ఆర్, బరంపురం

ఈనాటి యువతీయువకులు కథల మూలకంగా, ఒకరినొకరు విమర్శించు కొంటున్నారు. ఇది కాల మహిమా? నాగరిక ప్రభావమా?

నాగరికులు కాకుంటే విమర్శించుకోరా? విమర్శించుకోవటం తప్పుకాదు. తప్పులు పట్టడం తప్పు.

డి. వి. ఆర్, అనకాపల్లి

నేనొక అమ్మాయిని ప్రేమించాను. ఆ అమ్మాయి నన్ను ప్రేమిస్తోందో లేదో ఎలా తెలుసుకోవడం?

ధైర్యం చేసుకుని ఎదుటపడి అడిగి చూడు బాబూ.

కె. ఆర్. డి, రేపల్లె

వివాహాలు దైవ నిర్ణయాలంటారు. మీరేమంటారు?

వివాహాలు దైవనిర్ణయాలే. కాని సంసారం వ్యర్థం అయినా సరళం అయినా స్వయంకృతాలు.

బి. ఎల్. ఎన్, కరీంనగరు

స్నేహితుల ప్రోద్బలంవల్ల కన్నవారివే కాదని పెళ్లి చేసుకోవటం తటస్థించింది. కాని నాకీపెళ్లి యిష్టంలేదు.

స్నేహితుల ప్రోద్బలంవల్ల ఏపనైనా చేయవచ్చుగాని పెళ్లి ఎలా చేసుకున్నారో అర్థంకావడం లేదు. ఇలా చేసుకొన్నాక ఇష్టం లేదంటే ఎలా ... పెళ్లా.

కె. ఎస్. పి. యస్, వక్కలంక

మాకో పత్రిక పెట్టాలని ఉంది. ఇంట్లో కూర్చుంటే తోచదు. వీధిలోకి వెడితే పేర్లు పెడతారు. ఏం చెయ్యమంటారు?

ఉట్టినే కూర్చుంటే తోచదు. ఏదో చదవటం ప్రారంభించండి. అదే తోస్తుంది.

జి. కె. పార్వతీపురం

కుటుంబనియంత్రణవల్ల లాభం ఏమిటి?

ఉన్నపిల్లలకి ఉన్నత స్థాయి జీవితం అందివ్వ గల్గడమే కుటుంబ నియంత్రణవల్ల ముఖ్యమైన లాభం. తరువాతది తల్లి ఆరోగ్యం బాగుండడం, ఆతరువాతది దాంపత్య సుఖం.

జి. ఎస్. ఎన్, తిరుపతి

ఎప్పుడూ ప్రపంచసుందరిగా స్త్రీలనే ఎన్నుకుంటారుగాని, ఎప్పుడైనా పురుషుని కూడా ప్రపంచసుందరుని ఎన్నుకో లేదేమండీ.

పోనీ, తొలి ప్రపంచ సుందరుని పోటీ తిరుపతిలో నిర్వహించకూడదా?

పి. ఎస్. ఎల్, కె. సి. వరుప్ప

జరిగిపోయిన సంఘటనలు గుర్తు రాకుండా ఉండాలంటే ఏం చెయ్యాలి?

వాటిపైన మనస్సు పోకుండా ఇతర విషయాలపై లక్ష్యం చేయడమే.

టి. హెచ్, భోపాల్

స్త్రీకి శీలం ముఖ్యం. మరి పురుషునికి?

పురుషునికీ శీలం ముఖ్యమే సోదరీ!

కె. వి. ఆర్, హైదరాబాదు

శ్రీమతి భానుమతిరామకృష్ణపై మీ వ్యక్తిగత అభిప్రాయం ఏమిటి?

ఆమె బహుముఖప్రతిభ.

పి. హెచ్. ఆర్, గుంటూరు

మనుషుల్లా పుట్టి చాలామంది జంతువుల్లాగా బ్రతుకుతారెందుకు?

పరిస్థితుల ప్రభావం వల్ల.

పి. ఎస్, బిట్వేలి

ప్రపంచంలో ఎన్నటికీ తరగనిదేది?

ప్రకృతి సౌందర్యం.

జె. జె, కాకినాడ

సన్నబడడానికి సులభమార్గం ఉందా?

తిండి తగ్గించి వ్యాయామం చేసి చూడండి.

ఎస్. వి. ఆర్, చిత్తరంజను

మీ జవాబులు చూస్తుంటే ఎందుకింతమంది తమ సమయాన్ని, అమూల్యమైన పోస్టేజిని వృధా చేస్తున్నారో అని వాపోతూ ఉంటాను.

అందుకని ఊర్కే వృధా చేస్తారా? తప్పు కదూ.

ఆర్. ఆర్. డి, కొత్తమల్లవరం

కథానికలు, కథలు, నవలలలో నేకాక సినిమాలలో కూడా ఉచ్చారణకి ఎక్కువగా తూర్పుగోదావరి జిల్లానే అనుసరించడం ఉంటుంది. కారణం?

తూ.గో.జిల్లా తక్కువ వాళ్లా?

బి. వి. ఆర్, ముక్కామల

మానవుని జీవితం మూడునాళ్ల ముచ్చటే నని తెలిసీ మానవుడు అసూయాద్వేషాల తోనే జీవిస్తాడెందుకు?

బాగుంటూ ఉండే మూడురోజులూ ముక్కు మూసుకు కూర్చోమంటావేమిటి తమ్ముడూ?

పి. ఎస్. ఆర్, కాకినాడ

ఆ అమ్మాయి నేను కలిసి నాలుగేళ్ల చదువుకున్నాం. నన్ను స్వంత సోదరునిగా భావించేది. కాని తోటివాళ్లు మమ్మల్ని అపార్థం చేసుకున్నారు. ఇలాంటివాళ్లని ఏమనాలి అక్కయ్యగారూ,

నాకిలాంటి 'సోదరప్రేమ' అంటే గిట్టదు తమ్ముడూ, ధైర్యంగా 'నా స్నేహితురాలు' అంటే ఎంత హుందాగా ఉంటుంది, 'నా సోదరిలాంటిది' అంటే ఎంత అసహజంగా ఉంటుంది, ఆలోచించి చూడు.

ఎమ్. ఎమ్, కరీంనగరు

ధనవంతులు ధన సంపద కలిగి కూడా పేదవాడి నెందుకు పీడిస్తారు?

అలా అని ఎవరు చెప్పారు నీకు?

వి. కె. ఆర్, విశాఖపట్నం

మీ పేరు ముందు 'కె' కి అర్థం ఏమిటి?

'కూచి' అని అర్థం.

కె. ఎల్. ఆర్, విశాఖపట్నం

ప్రస్తుతం మీరేం చేస్తున్నారు?

గృహజీవన సాగరమథనం!

కె. ఎస్. ఆర్, రాజమండ్రి

పత్రికకు కథలు పంపేటప్పుడు హామీ పత్రం జతపరచమంటారు. అదెలా వ్రాయాలండీ?

'ఈ కథ నా స్వంతం' అని.

సి. హెచ్. వి ఆర్, గుంటూరు

మనసు పెరిగేకొలది ఈ జీవితం ఏమిటి? ఈ కష్టసుఖాలకి అర్థం ఏమిటి? అనే జిజ్ఞాస కల్గుతూంది.

అదే నిజమైన పెరగడం సోదరా, ఎంతవయసొచ్చినా కొందరి మనస్సులు పెరగవు గమనించలేదో.

నా అనుభవాలు-5 | **రీటా ఫరియా**

ప్రపంచసుందరిగా నా ఆదాయం 13000 పవున్లు!

'నీ అదృష్టం కలిసొస్తే బలే డబ్బు చేస్తావు,' అన్నారు నా స్నేహితులు.

'బలే డబ్బు' అంటే ఎంత?

1964 ప్రపంచ సుందరి ఆన్ సిడ్నీ 80,000 పవున్లు చేసిందిట. (ఒకపవును ప్రస్తుతం సుమారు 18 రూపాయలతో సమానం.) అంతకన్నా ఎక్కువ చేస్తాను నేను అన్నారు. మరికొందరు ఇంకా ఎక్కువ సంపాయిస్తానన్నారు.

అసలు జరిగిందేమిటో చెప్తాను...

అప్పుడెప్పుడో నా బాంకు ఎకవుంటు చూశాను. 5000 పవున్లుంది. ఇందులో 2500 ప. బహుమతి మొత్తం. జూలయి తర్వాత ఒప్పుకున్న కార్యక్రమాలద్వారా సుమారు 4000 ప. రావాలి.

మరి నా ఖర్చులు 4000 ఉంటాయి.

అంటే, కొంచెం ఇటూఅటూగా సుమారు 13000 పవున్లు చేస్తాను నా 'ఏలిక'లో!

ఒక ప్రపంచ సుందరి చేసిన 'బలే డబ్బు'లో ఇది చాలా చిన్న బలే డబ్బు అయి ఉంటుంది.

కొందరు— ఇదేమీ ముష్టి మొత్తం కాదే, అంటారేమో. అయితే నేను దాని కోసం పడ్డ కష్టం గురించి ఆలోచించండి!

ఒక్కొక్కరోజు 18 గంటలు పనిచేశాను— వరసగా కొన్నిరోజులపాటు.

ఒక్కొక్కరోజు ఉదయమే 6 గంటలకి లేచే దాన్ని. 7 గంటలకి కేశాలంకరణం అనేవారు!...

మధ్యాహ్నం ఎవరితోనో భోజనం, ఆ తర్వాత ప్రదర్శన కార్యక్రమాలు...

రాత్రి మళ్లీ ఏదో ప్రోగ్రామ్‌లు...

కలిసిన పెద్దమనుషులందరినీ చూసి చిరునవ్వులు వలకబోయ్యాలి...

మధ్యరాత్రి వచ్చి, సగం చచ్చి, పక్కమీద పడి నిద్రపోవటం...

హటాత్తుగా విమానం ఎక్కమనేవారు, రయిలు టయిమయి పోతోంది సిద్ధం కమ్మనే వారు, గబగబా సూట్‌కేసు సర్దుకుని పరిగెత్తమనేవారు...

ఇక నా దేశంలో నన్ను వెలివేసినంత పని చేశారు.

'అయితే, కానుకల సంగతేమిటి? నీకెన్ని రాలేదు?' అంటారేమో.

నవ్వాలో, ఏడవాలో తెలీటంలేదు నాకు!

ఒక కారు వాడుకోమన్నారు — ఒక మోటారు కంపెనీవారు దానిని నాకు అప్పుగా ఇచ్చారు; ముందు వారి పత్రికలో నా బొమ్మ ప్రకటనకి వాడుకున్నతర్వాత...

అదీ సంగతి!

ఒక మింక్‌కోటు వేసుకుంటూ ఉంటాను, గమనించారో లేదో. అది స్వయాన నేను— నా డబ్బుతో—కొనుక్కున్నది.

నా నగలూ అంతే, నా బట్టలూ అంతే!

'ఆ మింక్‌మీద 1000 పవున్లెందుకు తగలేశావు?' అంటారా. మా దేశంలో అదెవరూ వేసుకోరు. ఒకటి కొందామని బుద్ధిపుట్టింది.



'కలిసిన పెద్దమనుషులందరినీ చూసి చిరునవ్వులు వలకబోయ్యాలి'

నగలూ అనవసరమే—కాని వాటి మోజు చంపుకోవటం కష్టం! నాకు అందమయిన వస్తువులంటే ఇష్టం...

నాకు అన్ని బట్టలెందుకు? (కొందరు మగవాళ్లు అసలే వద్దంటారు, అది వేరే సంగతి) కాని, వంటికి సరయిన వస్త్రం లేకపోతే ఎలా?

ఇదంతా నాకు మిగిలిన ఆస్తి. 'బలే డబ్బుకి చిహ్నం.'

అంటే మరీ సణుగుతున్నాననుకోకండి. ఈమాత్రమయినా మిగిలింది, అదేచాలు!

అదికూడా బరువు. ఎందుకు నీకాశ్రమ, అని దించటానికి ప్రయత్నించినవారు లేక పోలేదు.

ఒక పెద్ద ఇంగ్లీషు లాయరు: ఒక 'చిన్న' ఫీసు పుచ్చుకుని ఏదో సమస్య వస్తే దానిని తీరుస్తానన్నాడు.

ఈ సమస్యకోసం రెండు ఉత్తరాలు రాయవలసివచ్చింది అతను. దీనికోసం నేను అతని ఆఫీసుకి రెండుసార్లు వెళ్లాను. అతని 'చిన్న' ఫీసు 50 పవున్లు!

మరొక ఆర్థిక నిపుణుడు: నా డబ్బు నెలా పెట్టుబడిగా మార్చాలో చెప్తానన్నాడు.

అరగంటసేపు ఏవేవో సూచనలు చేశాడు. వాటిలో ఏ ఒక్కటీ నాకు సరిపోలేదు—నేను ఇంగ్లండులో స్థిరపడిపోతానో లేదో తెలియదాయనకు.

అతని బిల్లు—50 పవున్లు.

కాని—అందరికన్నా నన్ను దోచెయ్యాలని చూసింది నా దేశంవారే! భారతీయులే!

గడుసుగా నా సానుభూతిని కదిల్చేవారు.

ఒక యువ విలేఖరి — ఇండియన్—వచ్చి ఇంటర్వ్యూ చేశాడు. బీహారు క్షామనిధికి నా ఆదాయాన్నంతా దానం చెయ్యమన్నాడు.

'మీ కుటుంబం బీదది కాదు. ఈ డబ్బంతా ఏమి చేసుకుంటారు?' అని అడిగాడు.

ఇది మీ ధర్మం అన్నాడు.

నేను క్షామనిధి సేకరణకి కృషి చేశాను. నేను గడించినదంతా ఇచ్చెయ్యమని మా దేశంలో ఎవరయినా అంటారా? అంటా రనుకోను.

ఒక భారతీయుడు వచ్చి నాతో ఒక ప్రతిపాదన చేశాడు.

తనతోబాటు వ్యాపారం చెయ్యమన్నాడు, స్థిరాస్థి అమ్మకం, కొనడాలలో వాటా తీసుకోమన్నాడు. కొన్ని కట్టడాలన్నీ భారతీయులకి మాత్రం ఇవ్వమన్నాడు.

వాళ్లు అసలే ఇంగ్లండులో సరయిన వసతి దొరక్క కష్టపడుతున్నారన్నాడు. మంచి అద్దెలు వస్తాయి, డబ్బు ప్రవహిస్తుందన్నాడు.

నిజమే కావచ్చు.

కాని, నాకు ఈ సూచన నచ్చలేదు.

రీటా రూపాయ నొకదానిని దక్కించుకొనాలని చూసినవాడు ఈయన ఒక్కడే కాడు!'

వీరందరినీ చూస్తే, ఈ అందాల వ్యాపారంలోకి ఎలా దిగానా అనుకుంటే దాన్ని.

మా నాన్నకి అసలు ఆడపిల్లే అనవసరం. ఇక కాబోయే ప్రపంచ సుందరి సంగతి వేరే చెప్పాలా?

కొడుకుకోసం అల్లల్లాడిపోయాడు. కూతురు పుట్టినప్పుడు విలవిలలాడిపోయాడు. నేను ద్వితీయ పుత్రికని.

దురదృష్టవశాత్తు నా శైశవంలోనే మా అమ్మా, నాన్నలు విడిపోయారు. ఆయనని రెండుసార్లు మాత్రమే కలుసుకున్న జ్ఞాపకం.

మా అమ్మ శ్రేయోభిలాషి ఒకాయన నన్ను పెంచి పెద్దచేశాడు. ఆయనంటేనే నాకు పితృభావం.

నేను పోటీకోసం ఇంగ్లండుకి బయలుదేరపోతూఉండగా మరణించాడు, ఆయన. నాకు ఇదొక పెద్ద అఘాతం అయిపోయింది. కొంచెంలో నా ప్రయాణమే తప్పిపోయేది.

మా ఇంట్లో ఒక శూన్యం ఏర్పడిపోయింది. కాని, 'నేను తిరిగి బొంబాయికి వెడ్తానా? ఆయన లేని లోటుని భరించే అవకాశమే కలుగుతుందా లేదా?' అనుకుంటూఉంటాను అప్పుడప్పుడూ.

(ఇంకా ఉంది)

[illegible]

బట్టతల నయంకాదు - దాచుకోవాలి!

ఆడవారిలో బట్టతలలు చూస్తూ ఉంటాము. మగవారిలో లాగ అంత కనిపించదు. జుత్తు పొడుగుగా ఉండటం దీనికి మరొక కారణం; కేశాలంకరణ ద్వారా బట్ట నెత్తిని కప్పిపుచ్చవచ్చు!

70 ఏళ్లు వచ్చిన వనితల కేశసంపద సన్నపడుతుంది. కాని, ఇది సహజం అనుకుని గమనించరు ఎవరూ—ఇంచుమించు అందరూ. ఇదే క్షీణం వయస్సు ముదరని వారిలో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.

ఒకసారి బట్టతల వస్తే మళ్లీ జుత్తు మొలవదు. దీనికి మందు లేదు, అంతే. అంతేకాక, ఊరికే మందులు వాడితే ఉన్న జుత్తు కాస్తా కూడా రాలిపోవచ్చు.

కృత్రిమ కేశాలంకరణ ద్రవ్యాలవల్లా, కేశాలంకరణ పద్ధతుల వల్లా ఆడవారిలో బట్టతల ఎక్కువ అవుతోందంటారు కొందరు. ఇది నిజంకాదు.

అయితే సన్నగా, పెళుసుగా ఉండే వారి జుట్టుని ఉంగరాలు చుట్టిద్దామని ప్రయత్నిస్తే అది రాలిపోవచ్చు, బట్టతల వచ్చేవేగాన్ని పెంపొందించవచ్చు. అప్పుడు అంత ఘాటు లేని షాంపూలని వాడటం మంచిది. కేశాలంకరణ చేసు



కునేటప్పుడు బట్టతల ప్రదేశాలని దాచుకోవటం మంచిది!

హెచ్. ఎల్. హెర్షెన్‌సోన్
(కాపీరయిటు)



'మాట నేలమీద పడనీయ దమ్మా ఇదేం పిల్లోగాని' అనడం మనం సాధారణంగా వింటూనే ఉంటాం. కాని అదేదో పై వాళ్ళకే వర్తించే దుర్గుణం అన్నట్టు పట్టించుకోము. 'ఆవిడగారి దగ్గర మాట జారడం భయం' అంటూ పక్కింటావిడని గురించి పొరుగింటావిడని గురించి చెప్తుంటాం కూడా. ఓ క్షణం ఆలోచించి చూస్తే మనం ఎంతమాట జారకుండా ఉన్నామన్నా సంగతి అర్థం కాకపోదు!

'ఏం చెయ్యమంటావు? నోరుజారి అనేశాను ఇప్పుడు నాలిక కోసుకోనా?' అంటూ దీర్ఘాలు తీసిందొక స్నేహితురాలు. ఏంలేదు. భర్తతో మాటా మాటా పెరిగి, 'నా కర్మ, నా రాత యింతే అని ఏడుస్తూ కూర్చుంటాను' అందట. అంత సేపు విన్న ఆ మగ మహారాజుకి మాటకి కోపం వచ్చి 'నన్ను అవమానించావు. నీతో నాకు మటుకు కలిసి కాపురంచేయడం కర్మగాను రాతగాను అనిపించడం లేదనుకుంటున్నావా?' అనేసి భుజం మీద కండువా వేసుకుని బయటికి నడిచేశాడట.'

నిజమే. మాట అనేటప్పుడు దాని పర్యవసానం ఎటు దారితీస్తుందో అని ఓ క్షణం ఆలోచించి అంటే అసలు పేచీలూ పంతాలూ పెరగనే పెరగవు. వాగ్వివాదాలు వాగ్వివాదాలుగానే ఉండి వ్యక్తిగత దూషణకి దారితీయవు. కాని ఆ క్షణం ఆలోచించే వెవరన్నదే ప్రశ్న!


'నువ్వెందు కలా అన్నావు తప్పుకాదా? పగలంతా చెమటోడ్చి కష్టమో సుఖమో పడి డబ్బు సంపాదించేది నీకోసం, నీ సంసారంకోసం కాకపోతే ఎందుకు? అలాంటి మనిషితో బ్రతకడం 'నా రాత' 'నా కర్మ' అనడం తప్పుకదా?' అన్నాను స్నేహితురాలితో. 'నిజమే తప్పే. కాని ఆ కోసంలో ఏమంటున్నానో తోచ లేదు. అసలే ప్రాణం విసుగ్గా ఉంది. పొద్దుట లేచింది మొదలు అన్నీ అపసవ్యంగానే జరిగాయి' అంటూ కళ్ళు వత్తుకుంది.

అన్నమాట ఆపేసి కనీసం అన్నందుకు బాధపడ్డట్టు కూడా చెప్పరు ఆడవాళ్ళు. ఆక్కడికేదో మగవాడే సద్దుకుని పట్టు కలహాలన్నట్టు మూగనోముపట్టి ఒక్కో భర్తతోనే మాట్లాడ్డం మానేస్తారు కూడా! పిల్లలనీ, ఇంటో సామానునీ తెగతిట్టుకుంటూ విసుక్కుంటూ తమకు వచ్చిన కోపం వ్యక్తంచేస్తూ ఉంటారు. అంతేగాని 'ఏదో మాట జారాను. ఏమీ అనుకోకండి' అని ఆ బుడి బుడి దుఃఖాలు భర్తగారి భుజంపైనే తీస్తే అన్నీ ఎప్పుడో సర్దుకునేవి అన్న చిన్న విషయాన్ని గుర్తించరు. మన స్త్రీల కిలాంటి సాంసారిక విషయాలలో దూరదృష్టి చాలా తక్కువ అని చెప్తే కోపం రావచ్చుగాని—నిజమే.

మాటకి మాట పెంచి దెబ్బలాట పెంచే కంటే భర్తతో నెమ్మదిగా కష్టం సుఖం చెప్పేవాళ్ళు చాలా తక్కువ. అదే ఉంటే గృహాంతర కలహాలు చాలామటుకు సమసిపోతాయి. భార్యాభర్తల మధ్య ఒక విధమైన అర్థం చేసుకునే నేర్పు పెరుగుతుంది, అది దాంపత్య జీవితానికి తిరుగులేని బాట.

మాటకి మాట తెగులు, నీటికి నాచు తెగులు అన్నారు. మాట అంటే ఏమీ సమాధానం చెప్పకుండా ఉండలేం. కాని నాచులేని కొలనునీరు స్వచ్ఛంగాఉన్నట్లే—ఈమాట అందివ్వని దెబ్బలాట ముందుకు సాగదు.

—కె. రామలక్ష్మి



సైంటిస్టులు

నొప్పిని అతి శీఘ్రంగా తొలగించునట్టి విధానమును

కనుగొన్నారు

క్రొత్త మైక్రోఫైన్డ్ ఆస్ప్రో

ఇప్పుడు, మొదటిసారిగా భారతదేశంలో ప్రవేశపెట్టబడినది

బాధ మా సమస్య : "ఆస్ప్రో" యొక్క పరిశోధన సంస్థలో, బాధ యొక్క సమస్య మీద పని చేస్తున్న సైంటిస్టులు ఇప్పుడు, క్రొత్త మైక్రోఫైన్డ్ ఆస్ప్రోను కనుగొన్నారు — ఇది బాధను అతి శీఘ్రంగా పోగొట్టే సాధనము.

మైక్రోఫైన్డ్ అంటే ఏమిటి? మైక్రోఫైన్డ్ అంటే, ఆస్ప్రోలోని నొప్పిని పోగొట్టే పదార్థము ముప్పది రెట్లు సన్నగా క్రొత్త ప్రత్యేకమైన పద్ధతిలో చెయ్యబడినది. ప్రతి మాత్రలోను ఇప్పుడు ఇంచుమించు 15 కోట్లు అతి సూక్ష్మమైన అణువులు వుంటాయి. అందువలన, రెండింతల కన్నా ఎక్కువగా నొప్పిని పోగొట్టే శక్తి అతి శీఘ్రంగా పని చేసి, మూడు రెట్లు శీఘ్రంగా నొప్పిని తొలగించును.


అతి శీఘ్రంగా పని చేస్తుంది-చాలా సేపు వుంటుంది : క్రొత్త మైక్రోఫైన్డ్ ఆస్ప్రోలోని చురుకైన, పదార్థము సునాయాసంగా, అతి త్వరగా ఇమిడి శరీరమందు 5 నుండి 7 గంటల దాకా వుంటుంది. ఇందువల్లనే, మైక్రోఫైన్డ్ ఆస్ప్రో అతి శీఘ్రంగా నొప్పిని తొలగిస్తుంది, మరియు చాలా సేపు వుంటుంది.

తీసుకోవడం చాలా సులభము : క్రొత్త మైక్రోఫైన్డ్ ఆస్ప్రోను మీకు ఇష్టమైనట్లు తీసుకోవచ్చును. అలాగే కాని, నీళ్లలో కలిపి కాని, ఒక గ్లాసుడు నీళ్లలో కాని, లేక వేడి పానీయముతో కాని తీసుకోవచ్చును.


వీటికోసం క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'ను వాడండి : నొప్పి, తల నొప్పి, ఒళ్లు నొప్పి, పంటి పోటు, కీళ్ల నొప్పి, జ్వరములో కూడిన జలుబు, ఫ్లూ, కీళ్ల నొప్పులతో కూడిన జ్వరము, గొంతుగనొప్పి.

మోతాదు : పెద్దవారికి : రెండు బిళ్లలు, అవసరమైతే మళ్లీ వేసుకోండి. పిల్లలకు : ఒక బిళ్ల, లేక డాక్టర్ సలహా ప్రకారము వేసుకోవలెను.

క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' ఈ విధంగా పనిచేస్తుంది





బిళ్లలోని అణువు ఎంత పెద్దదిగా వుంటే అంత నెమ్మదిగాను అది ఇముడుతుంది — అందువల్ల మీరు, నొప్పి తగ్గడానికి చాలా సేపు ఆగాలి.



ఇది మైక్రోఫైన్డ్ చెయ్యబడుట వలన, క్రొత్త మైక్రోఫైన్డ్ ఆస్ప్రో. బిళ్లలోను ఇంచుమించు 15 కోట్లు అతి సూక్ష్మమైన అణువులు వుంటాయి. అందువలన, అది అతి త్వరగా ఇమిడి, అతి శీఘ్రంగా నివారణ నిచ్చును.

క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో', నొప్పిని, నివారించుటకు, ఇప్పుడు మీకు లభించే వాటిలో అతి ఆధునికమైన సాధనము.





క్రొత్త

మైక్రోఫైన్డ్

ఆస్ప్రో

అతి శీఘ్రంగా నొప్పిని తొలగించును

నికోలస్ (N) ఉత్పత్తి

A.G.6.67 TE

పురిటిగదిలో భర్త ఎందుకు?

భర్తలని పురిటిగదిలోనికి రానివ్వరు చాలామంది ఆస్పత్రి అధికారులు—కాని, రానివ్వాలి, అంటాడు కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ప్రసూతి వైద్యుడు డాక్టర్ కార్ల్ గోట్ష్.

'ఎప్పుడో తప్ప, భర్తకి పురిటి గదిలోకి వచ్చే హక్కు ఉంది. అతనేమీ బయటివాడు కాడు.' అంటాడు డా. గోట్ష్.

అమెరికాలో ప్రసూతి వైద్యుడు పురుషుడే అయి ఉంటాడు కాబట్టి ప్రసవ సమయంలో స్త్రీ డక్టరుని భర్తతో పోల్చుకొనడం జరుగుతుందని గోట్ష్ అభిప్రాయం.

అసలు దానిని గురించి ఆయన ఆలోచించటానికి కారణం ఉంది. తన మొదటి బిడ్డ పుట్టినప్పుడు గోట్ష్ పురిటిగది లోపే ఉన్నాడు.

'తండ్రి ఎలా ప్రవర్తించాలో అలా ప్రవర్తిస్తున్నానని హఠాత్తుగా గ్రహించేశాను!' అన్నాడు ఆయన. 'బయట వెయిటింగ్ రూమ్‌లో కూర్చోనడంకన్నా ఇదే ఉత్తమం అని గ్రహించాను!'

తను చూసుకునే కేసులలో భర్తలని పురిటిగది గదిలోనికి—ప్రసవ సమయంలో—రానిస్తాడు డా. గోట్ష్.

ఇటువంటి సమయంలో భార్యా భర్తల మధ్య అనుబంధం మరింత గాఢం అవటం గమనించాడు ఆయన. సాధారణంగా బిడ్డని కన్న స్త్రీలు 'నా బిడ్డ' అంటూ ఉంటారుట. భర్త కూడా ప్రసవ సమయంలో పక్కనే ఉంటే 'మా బిడ్డ' అంటూ ఉంటారుట అలాగే భర్తలు కూడా 'మా ఆవిడ కన్నది' అనే బదులు అనాలోచితంగా 'మాకు బిడ్డ పుట్టింది' అంటారుట.

ఈ సందర్భంలో అయిదు నియమాలు పాటించాలి, అని గోట్ష్ చెప్తాడు.

1. ప్రసవించ పోతున్న వనిత మెలకువగా ఉండాలి.

2. సుఖప్రసవం అయ్యే ఏర్పాట్లన్నీ చెయ్యాలి. కనపోయే ఆవిడలో అటువంటి ఆశ కలిగించాలి.


3. భార్యా భర్త లిద్దరూ భర్త ప్రసూతి గృహంలో ఉండటానికి పరస్పరం మాట్లాడుకుని అంగీకరించాలి.

4 పురిటిగదిలో ఉండే మనుష్యుల సంఖ్య ఎంత తక్కువ ఉంటే అంత మంచిది.

5. ఎప్పుడు వెళ్లమంటే అప్పుడు పురిటిగదిని వదిలి వెళ్లటానికి భర్త అంగీకరించాలి, ముందు మాట ఇవ్వాలి.

ఈ విషయమయి హడావుడి పనికి రాదు, అంటాడు డాక్టర్ గోట్ష్. భర్తలు పురిటిగదిలో ఉండటం విశేషం కాదు, అని ఆయన అభిప్రాయం.

—హాక్. డి. స్టువార్ట్ (ఇన్‌ఫా)



వంటలు:

చీజ్ పఫ్స్

కావలసిన సరకులు:

మైదాపిండి
వంట సోడా
ఒక గుడ్డు
పాలు
వెన్న
ఉప్పు

మైదాపిండిలో చిటికెడు వంట సోడా, తగినంత ఉప్పువేసి, గుడ్డు కొట్టిపోసి, తగినన్ని పాలు, కొంచెం వెన్నవేసి బాగా ముద్దగా కలియబెట్టాలి. ఈ పిండి చిన్న చిన్న ఉండలుగా చేసి వనస్పతిలో కాని నూనెలో కాని వేయించుకోవాలి. ఇలా ఉట్టివి తినవచ్చు. కావాలంటే పాకంలో వేసుకోవచ్చు. ఎలాగైనా రుచిగా ఉంటాయి.

—మంత్రవాది వాసంతి

భావే కని పెట్టిన రహస్యం!

ఇది నాలుగు దశాబ్దాల కిందిమాట. కీ. శే. వి. ఎల్. భవే మహానుభావి సాధువులని కలుసుకుని వారి రహస్య మత గ్రంథాలు రాసిఉన్న లిపి ఏదో తెలుసుకోవాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నాడు. ఈ సంగతి ఆయన స్నేహితులకి తెలిసిపోయింది. ఆయన ప్రయత్నాలు వ్యర్థ ప్రయత్నాలవుతా యన్నారు వారంతా. ఎందుచేత నంటే, 'మహానుభావీ' తెగవారి ఈ రహస్యం ఏడువందల సంవత్సరాలుగా గాఢ రహస్యంగా ఉండిపోయింది. సర్ ఆర్. జి. భండర్కర్, లోకమాన్య తిలక్‌వంటి వారు సయితం ఈ ప్రయత్నం చేసి విఫలులయ్యారు! ఇక భవే సంగతేమిటి...


కాని, 1925 లో శ్రీ భవే రాసిన 'మహారాష్ట్ర సారస్వత్' అనే గ్రంథం మూడవకూర్పు వెలువడింది. అందులో ఆయన మహానుభావీ సాధువుల లిపి రహస్యాన్ని బయటపెట్టాడు.

భావే ధానా దగ్గర ఉప్పువ్యాపారం చేస్తున్న ఒక వ్యాపారి. వానాకాలంలో ఉప్పువ్యాపారం మందంగా ఉన్నప్పుడు చారిత్రక పరిశోధనలు చేస్తూ ఉండేవాడు. ఈ పరిశోధనల ఫలితమే మహారాష్ట్ర సారస్వత్ ఇది మొదటిసారిగా 1899 లో వెలువడింది. 1925 కూర్పులో ఒక పెద్ద రహస్యం బయటపెట్టగలిగాడు రచయిత. ఇది ఏడు శతాబ్దాలుగా దాగిఉన్న రహస్యం!

మహానుభావీ తెగని చక్రధర్ అనే అతను స్థాపించాడు. ఇతను రామ్‌దేవ్ అనే చిన్న ఆస్థానాధిపతి అల్లుడు. రామ్‌దేవ్ ఎల్లిచ్‌పూర్ రాజు. చక్రధర్ భార్యపేరు ఉమాదేవి ... వివాహం అయిన అచిరకాలంలోనే ఉమాదేవి మరణించింది. దీనితో చక్రధర్‌కి ప్రపంచం అంటే విరక్తి కలిగింది. పెద్ద తీర్థ యాత్ర మీద వెళ్ళాడు. చివరికి పైఠాన్‌లో సన్యాసాశ్రమం స్వీకరించాడు. త్వరలోనే అతనికి ఒక పెద్ద శిష్యబృందం లభించింది. చక్రధర్ మాత్రం శిష్యులవద్ద ఏదీ పుచ్చుకునేవాడు కాడు. భిక్షాటన తోనే జీవితం గడిపేవాడు. తన ఉపన్యాసాలలో తను కనుగొన్న సత్యాలనిగురించి చెప్పేవాడుకాని ఇతర సిద్ధాంతాలని మాత్రం అపహాస్యం చేసేవాడుకాడు. శిష్యులతో కూడా ఇదే చెప్పేవాడు, ఇతరుల నమ్మకాలని ఎన్నడూ తీసివెయ్య రాదని, వారి మనస్సులని గాయపరచరాదని.

చక్రధర్ భారతదేశం అంతా- దక్షిణ భాగం మినహాయించి-పర్యటించాడు. ఈ పర్యటనలలో హిమాలయాన్ని చేరుకున్నాడు. అతనితో అతని ప్రధాన శిష్యుడు నాగార్జునుడుమాత్రం వెళ్ళాడు. ఒకరోజు, హఠాత్తుగా, చక్రధరుడు తన శిష్యుడిని వదిలి తనే ఒంటరిగా ఎక్కడికో వెళ్ళిపోయాడు. మళ్ళీ ఎవరికీ కనిపించలేదు.

మహానుభావే మతం ముఖ్య సిద్ధాంత రీతి—కుల విభేదాలు పనికిరావు, అస్పృశ్యత అసలే పనికిరాదు, మాంసాహారం వదులుకోవాలి (ఒక చీమనికూడా విధవని చెయ్యకండి, అనేవాడు చక్రధరుడు), శిష్యులందరూ సన్యాసం పుచ్చుకుని భిక్షాటనవల్లనే జీవించాలి, వనితలలో వితంతువులే ఈ మతంలో చేరవచ్చు (వారివైధవ్యమే సన్యాసం.)



చక్రధరుని మతంవారు దశావతార సిద్ధాంతాలని నమ్మరు కాని శ్రీకృష్ణు డొక్కడే పూర్ణావతారమని వారి నమ్మకం. అందుకని, శ్రీకృష్ణుడిని మాత్రమే పూజిస్తారు. పూర్వ జన్మలు, కర్మ, ఫలం మొదలయినవి నిజం అంటారు. స్వర్గ, నరక, కర్మభూమి, మోక్షం-వీటికి సంబంధించిన కర్మఫలాలు ఉంటాయని అంటారు.

చక్రధరుడి బోధనలన్నీ మరాఠీ పదాలలో ఉంటాయి ఇది శిష్య పరంపరతో బాటు వస్తూ ఉంటుంది. వీటన్నిటినీ కేశవరాజ సూరి అనే శిష్యుడొకడు సంకలనంచేసి పుస్తక రూపంలో తయారు చేశాడు. దీనిని 'సిద్ధాంత సూత్రపాఠం' అంటారు ఇది ఆదిగ్రంథం దీని ఆధారంగా ఎన్నో ఇతరగ్రంథాలు వచ్చాయి.

చక్రధరుడి జీవిత కాలంలో వీటిని గురించి రహస్యమేమీ ఉండేదికాదు కాని కొంతకాలం తర్వాత అతని శిష్యులు మహానుభావీ మత సిద్ధాంతాల పవిత్రతని కాపాడటానికని వాటిని రహస్యంగా ఉంచటం ప్రారంభించారు. ఇందుకోసం వాటిని రహస్యలిపిలో రాయటం ప్రారంభించారు. క్రమంగా కొన్నిరకాల లిపులు వాడుకలోకి వచ్చాయి వీటిరహస్యం బయటివారికి తెలిసేవారుకారు

నేడు చక్రధరుడి ప్రవచనాలు అందరికీ అందుబాటులో ఉన్నాయి, భావేపరిశోధనల పుణ్యమాఅంటూ!

ఇంతకాలం చక్రధర మత గ్రంథాలు రహస్యంగా ఉండిపోవటంచేత ఒక ఫలితాన్ని గమనించవచ్చు. అందులో మార్పులు, ప్రక్షిప్తాలు తక్కువ.

—ఎస్.

వసు

మల్లన్న మంత్రి దేవరహస్యం

కౌటిల్య



ఒకసారి మల్లన్నమంత్రి రాజకీయ వ్యవహారాల నిమిత్తం చక్రవర్తి వద్దకు వెళ్ళాడు. చక్రవర్తి మల్లన్న మంత్రి గౌరవార్థం ఒక విందు ఏర్పాటు చేశాడు. ఆ విందుకు చక్రవర్తి కొలువులో ఉన్న మంత్రులు సైన్యాధిపతులు మొదలైన వారందరూ వచ్చారు. చక్రవర్తి మల్లన్న మంత్రిని అంతగా గౌరవించడం వారిలో కొంత మందికి నచ్చలేదు. అందుచేత యెలాగైనా మల్లన్న మంత్రిని అవమానించాలని వారు అనుకొన్నారు.

మల్లన్న మంత్రి సామాన్యంగానే ఉంటాడు కాని చెప్పతగిన అందగాడు కాడు. చక్రవర్తి కొలువులో, అందంగా ఉండేవారు చాలా మంది ఉన్నారు. అందుచేత చక్రవర్తి మంత్రుల్లో ఒకరు లేచి యిలాగ అన్నారు. 'మల్లన్న మంత్రిగారు యే పరీక్షలోనైనా నెగ్గగలరు కాని సౌందర్యపు పోటీల్లో మాత్రం వెనుకనే ఉంటారు.'

తనను అవమానించడానికే అప్రస్తుతమైన ప్రసంగాన్ని వారు చేస్తున్నట్లుగా మల్లన్న మంత్రి గ్రహించేడు. వెంటనే అతను లేచి యిలాగ సమాధానం యిచ్చాడు. 'అవును. నేనుసౌందర్యపుపోటీల్లో నెగ్గలేను. అందుకు ఒకదేవ రహస్యంఉంది.'


'ఏమిటా దేవరహస్యం?' అని చక్రవర్తితో సహా అందరూ ఒకేసారి అడగ్గా మల్లన్న మంత్రి చెప్పడం ప్రారంభించాడు.

'బ్రహ్మదేవుడు జీవుల నన్నింటినీ సృష్టిస్తాడు. తాను సృష్టించిన జీవులను భూలోకానికి పంపే ముందు బ్రహ్మదేవుడు ప్రతి జీవికి కొంత డబ్బు యిచ్చి స్వర్గలోకంలో ఉండే బజారుకు పంపిస్తాడు. అక్కడ చాలా వస్తువులు దొరుకుతాయి కాని వాటిలో ముఖ్యమైనవి అందం, బలం, తెలివి. అక్కడకు వెళ్ళిన జీవులు తమ దగ్గర ఉన్న డబ్బుతో తమకు కావలసినవి కొనుక్కొంటారు.

అందరిలాగే నేను కూడా బ్రహ్మదేవుడు యిచ్చిన డబ్బు తీసికొని అక్కడకు వెళ్లాను. నేను అక్కడకు వెళ్ళి, సరాసరిగా తెలివిని అమ్మే కొట్లో ప్రవేశించాను. ఏ తెలివి మంచిది? ఏ తెలివి నాకు అవసరం? అనే పరీక్షల తోనే అక్కడ కాలం గడచి పోయింది. నేను యెంచుకొన్న తెలివిని కొనుక్కోవడంతో నా దగ్గర ఉన్న డబ్బు కూడా అయిపోయింది. కాబట్టి నేను అందం, బలం వగైరాలను కొనుక్కోవడానికి అవకాశం లేకపోయింది.

నాతో పాటు అక్కడకు వెళ్లిన వారందరూ అందం, బలం మొదలైనవి కొనుక్కొన్నారు, అందుచేత యిక్కడ వారికి అవి లభించాయి. నేను మాత్రం కేవలం తెలివితోనే యిక్కడ జన్మించవలసి వచ్చింది. ఇదే నేను అందంగా లేక పోవడానికి కారణమైన దేవరహస్యం.'

ఈ సమాధానాన్ని వినగానే మల్లన్న మంత్రిని అవమానించడానికి ప్రయత్నించిన వారందరూ తెల్ల ముఖం వేశారు. మల్లన్న మంత్రి తగిన సమాధానాన్ని యిచ్చాడని చక్రవర్తి మెచ్చుకొన్నాడు.



ఎన్నో రకాలు ఎన్నుకోవడానికి
రేడియోలు మరియు ట్రాన్సిస్టర్లు
రు 125 లు మొదలుకొని వున్నాయి
మోడెల్ టిబి 0816
మోడెల్ టిబి 0581
మోడెల్ టిబి 0579
మోడెల్ టిబి 0509
మోడెల్ టిఎ/టియు 0777
మోడెల్ టిఎ 0926
మోడెల్ టిఎ/టియు 0202
మోడెల్ టిఎ/టియు 0776
మోడెల్ టిఎ/టియు 0824
మోడెల్ టిఎ 0366
వాటిని మీ స్నేహితుడైన మర్ఫి డీలరు వద్ద యీరోజే చూడండి.
murphy మర్ఫి మీ గృహానికి ఆనందాన్నిస్తుంది!
NAS 1474
Murphy sets the standard

జీవనరాగం

ఉన్నవ విజయలక్ష్మి

జరిగిన కథ

ఇద్దరు అన్నయ్యలకి, ఇద్దరు అక్కయ్యలకి ముద్దుల తమ్ముడు నిరంజనం. అందరిలోకీ చిన్నగావున్నవాడు అతను. అతనికి భార్య పోవడంతో అత్తగారు సీతమ్మగారిదే యజమాయిషీ. వసంత నిరంజనం కూతురు పెద్ద కొడుకు మధు. పట్టభద్రురాలయిన అమ్మాయి సుధతో అతనికి పెళ్ళవుతుంది. సీతమ్మగారి జ్వరం ఆమె ప్రాణాన్ని తీసుకుంది. వంటపనికి కాంతమ్మని పెట్టుకుంటారు నిరంజనం. నిరంజనం గురించిన ఒక కొత్త కథని సుధకి చెబుతుంది కాంతమ్మ. మామగారి గురించిన అబద్ధ ప్రచారానికి ప్రతిఫలంగా కాంతమ్మని పనిలో నుండి తొలగిస్తుంది సుధ. సవంగా సుధ పెత్తనం సాగుతుంది. ఒకరోజు సుధవాళ్ళ మామయ్య వస్తాడు

11

ఇల్లంతా చూశాక అతను సుధ వెంట వంటింట్లోకి కూడా వెళ్ళబోతుంటే, ప్రక్కనేవున్న మధు, పేపరు ఒత్తిగించి చూసిన నిరంజనం ఇద్దరూ ఒక్కసారే ఉలిక్కిపడినట్లయారు. మధు ఏదో అనబోతూంటే,

'ఈ గదిలో మామయ్యగారు పూజ అది చేసుకుంటారు. జోళ్ళతో రాకు.' అంది సుధ అవమానభారంతో క్రుంగిపోతున్నదానిలా

'ఐసీ, చాలా చాదస్తం ఉందే మీకు—దైవభక్తి వుండర్లేదే కాదనను. కాని అట్టహాసంగా జోళ్ళు అవి విప్పేసి పొత్తపంచె చుట్టబెట్టుకుని పద్మాసనం వేసుకుని ఓ గంటసేపు కూర్చుని దేవుణ్ణి పూజించాలంటేనే హాస్యంగా వుంటుంది—దేవుడు ఎక్కడలేడు చెప్పండి—మనం ఎక్కడవున్నా ఎలాంటి స్థితిలో వున్నా సరే ఓ నమస్కారం పడేస్తే అందుకుంటాడు' అన్నాడు మామయ్య.

'విన్నారా. అతను చెప్పినదాంట్లో ఎంత నిజం వుంది' అన్నట్లు చూసింది సుధ.

ఆ సంభాషణని పెంచి మామయ్యకీ అతనికంటె ఎక్కువగా సుధకి కష్టం కలిగించటం ఇష్టంలేక,

'ఆయన స్నానం చేస్తారేమో—చలిగా వుంది మరి, కాళ్ళూ చేతులూ కడుక్కుని బట్టలు మార్చుకుంటారా.' అంటూ ప్రసంగపు ధోరణిని మార్చాడు మధు.

'ఏ కాలం అయినాసరే రోజూ రెండు సార్లు స్నానం చెయ్యటం నా కలవాటు. సుధకి తెలుసు.' తనకున్న మంచి అలవాట్లలో అది ఒకటి అన్నట్లు చెప్పాడు మామయ్య.

స్నానానికి బాత్‌రూమ్‌లో అడుగు పెట్టిన అతను బిందెలో నీళ్ళు ప్రక్కనే ఎత్తు పీటమీద ఉన్న చెంబు చూసి తెల్లబోయి వెనక్కి తిరిగి,

'ఇదేమిటే మీ వూళ్ళో కుళాయిలు లేవూ?' అన్నాడు నూతి పళ్ళెంమీద కూర్చుని బియ్యం కడుగుతున్న సుధతో.

'ప్రస్తుతం లేవు. రేపొద్దున్న నువ్వు నిద్ర లేచేసరికి మొహం కడుక్కోడానికి సిద్ధంగా వాష్ బేసిన్ పెట్టిస్తాలే.' అంది సుధ ఇంత మొహం చేసుకుని కడుగు క్రిందికి వంచుతూ.

'నీటికి మాకు చాలా ఇబ్బందిగానే వుండేదండి—పదేళ్ళ క్రిందటే స్కీము శాంక్షనయిపోయింది, ఇదుగో కుళాయిలు వచ్చేస్తున్నాయి అన్నారు. కాని ఎందుచేతో మా వూరిపెద్దలు ఆ విషయమై శ్రద్ధ పట్టకపోవటంతో అవి రోజు రోజుకి వెనక్కి వెళ్తున్నాయి—అది యిక్కడి ప్రజలందరి దురదృష్టమూ అనాలి.' పెరటి చీడీలమీద నిలబడిన మధు భార్య వ్యంగాన్ని పట్టించుకోకుండ, పరిస్థితిని విశదపరచాడు.

'మరి మీకు త్రాగేనీరు ఎక్కడ్నించి వస్తుంది?' మామయ్య కుతూహలంగా అడిగడు.

కడిగిన బియ్యం వంటింటి గుమ్మంలో పడేసి చేతులు చెంగుకి తుడుచుకుంటూ సుధే సమాధానం చెప్పింది.

'ఉన్నాయిలే మా వూరికి రెండు చెరువులు. 'ఇక్కడ ఎవరూ స్నానం చెయ్యరాదు, బట్టలు ఉతకరాదు.' అని నా తలకాయంతేసి అక్షరాలతో వ్రాసిన బోర్డు ఒకటి ఆ చెరువుగట్టున ఉంటుంది. కాని రాత్రిళ్ళు మాత్రం ముష్టివాళ్ళు అందులో స్నానం చేస్తూనే వుంటారు. పగలుకూడ పశువుల్ని కడిగేస్తూంటారు—మా వెంకమ్మగారు మాత్రం చీకటితో లేచి మడిగట్టుకుని బిండె తీసుకుని బయలుదేరుతుంది. ఆవిడ తడి చీరనీళ్ళు సగం మళ్ళీ చెరువులోకే పోతూంటాయి. ఆ చుట్టుపక్కల కాపలావాడు కనిపించకపోతే మధ్య మధ్య ఓ మునుగు మునుగుతూనే వుంటుంది. తెలిసిందా, ఆవిడ అలా ఇంటింటికి చేరవేసిన నీళ్ళు మా వూరివాళ్ళ గంగాజలం అంత పవిత్రంగా...'

అయోమయంగా నిలబడిపోయిన మామయ్య, 'మైగాడ్—ఇందాక నేను త్రాగినవి...' తేలు కుట్టినట్లు కెవ్వుమన్నాడు.

'అదృష్టవశాత్తు మాకాబాధ లేదండి. మా నూతిలో నీళ్ళు బాగనే వుంటాయి. అంత మరీ తియ్యగా లేకపోయినా అవే వాడుకుంటాం.' అన్నాడు మధు.

స్నానం చేసి బట్టలు వేసుకుని మధు వెంట ఓసారి షికారుగా వూరంతా తిరిగి వచ్చాడు మామయ్య.

రాత్రి భోజనాలవేళ కూడా పాంటు

బొటాటు విప్పక పోవటం చూసి ఆతనికి పీటమీద కూర్చుని భోజనం చేసే అలవాటు లేదేమోనని హాల్లోనే టేబిలు కుర్చీలు వేయించి అందరికి టేబిల్ మీల్సుకి ఏర్పాటు చేయించాడు నిరంజనం.

'సిటీ కాకపోయినా, ఈ వూరు కాస్త పెద్దదే అనుకున్నాను. ఆబ్బే, శుద్ధ పల్లెటూరిలాగుంది.' సంభాషణ మొదలు పెట్టాడు మామయ్య.

'ఓ కాలేజీ, మూడు హైస్కూళ్ళు ఏడు సినిమాహాళ్ళూ వచ్చేశాయి. చూస్తూండగానే వూరు మీద వూరు వచ్చి పడిపోయింది.' అని సీతమ్మగారు అస్తమానూ అంటూండే మాటలు గుర్తు వచ్చి మధు చిన్నగా నవ్వుకున్నాడు.


'ఇక్కడ నువ్వు ఎలా వుండగలుగుతున్నావో. నాకు చాల ఆశ్చర్యంగావుంది—ఇందాక, షవర్‌బాత్ లేక, అలా ముంచి పోసుకోటం అలవాటులేక చెంబు నాలుగు సార్లు తలకి తగిలింది. సబ్బుతో మొహం రుద్దుకుని కళ్ళుమూసుకుని నీళ్ళు ముంచుకోబోతే ఆ బిందె ఎక్కడుందో కనిపించదు...'


వస్తున్న నవ్వు ఆపుకుంటూ మొహాలు చూసుకున్నారు నిరంజనం మధు. సుధకి నవ్వురాలేదు. కాని, రాకరాక తనయింటికి వచ్చిన మామయ్యకి కనీస సౌకర్యాలు కలిగించలేకపోయినందుకు సిగ్గుపడుతూ తను అలాంటిచోట ఉండవలసివచ్చినందుకు అవమానంతో మొహం ముడుచుకుని మాట్లాడకుండా వడ్డన సాగించింది.

'అన్నింటికంటె చిత్రం ఏమిటంటే నువ్వు చాలా బాగా ఎడ్జెస్టు అయిపోయావు. చిన్నతనంనుంచీ అక్కడ ఎలా గడిచిందో...'

వడ్డన పూర్తికావడంతో 'కలుపుకోండి' అంటూ నిరంజనం మధు కాస్త అన్నం ముందుకి తీసుకున్నాడు.

మామయ్య ఒకసారి తన చేతివంకా మరోసారి చేతిగిన్నె పట్టుకుని నిలబడిన మేనగోడలివంకా చూశాడు. తన బాధ పాటు గ్రహించుకున్నట్లు చటుక్కున లోపలికి వెళ్ళి రెండు స్పూన్లు తెచ్చి ఇచ్చింది సుధ—మామయ్య ఇక్కడి చదువయి పోగానే అమెరికా వెళ్ళి అక్కడే





జీవనరాగం

ప్రాక్టీసు చేసే డాక్టర్లెటు సంపాదించాడు. అప్పుడు అక్కడ వుండగా అయిన ఈ అలవాటు స్వదేశం వచ్చినా తప్పిపోలేదు అతనికి. ట్లో అంత పాశ్చాత్య పద్ధతే—బంధువులింటికి వెళ్లినా తన అలవాట్లు మార్చుకోడు అతను. సాయంకాలం ఉప్మాతో అందరికీ స్నాక్సు ఇచ్చింది కనక అతని ఇబ్బంది బయట పడలేదు.

మామూలుగా చేసిన వంటకాలతో పాటు ఓవెన్లో ఉడకపెట్టిన బంగాళా దుంపలు కాలీఫ్లవర్ కూడ పెట్టింది.

'ఈ వూళ్లో ఈ కూరలు కూడ దొరుకుతాయన్నమాట'

'అదే దొరకటం. అంత బాగుండ వనుకో.'— మధు బజారంతా గాలించి తెచ్చిన కూరలు అనకి నచ్చలేదన్నట్లు తేల్చేసింది.

'అయితే నీకు వంట చెయ్యటం కూడ వచ్చేసిందే!' అందులో మెచ్చటం కంటె సానుభూతే ఎక్కువగా వున్నట్లని పించింది వనే వాళ్లకి.

'ఏం చెయ్యను మరి, గత్యంతరం లేదు. ఎంత డబ్బు పారేసినా వంట మనుష్యులు దొరకరీ వూళ్లో — ఊరంతా గాలించి ఓ ముక్కూ మొహం తెలియని మనిషిని పట్టుకొచ్చాడోసారి మా గుమస్తా. ఆవిడ మూడుమాసాలుండి, నాచేత మూడు చెరువుల నీరు త్రాగించింది. దాంతో వంటమనిషి అంటేనే హడలు పుట్టింది—ఓపికుంటే వండుకోవాలి లేకపోతే కళ్లు మూసుకుని పడుకోవాలి.'

'ప్చ్.' మేనగోడలి దుస్థితికి సాను భూతి చూపించాడు మామయ్య.

ఎంత స్వంత మామయ్య అయినా తన ముందుగా, ముఖ్యంగా తండ్రి ఎదురుగా సుధ అలా తన కష్ట సుఖాలని ఏకరవు పెట్టటం, సుఖాలేమున్నాయి కాని తను చాలా చాలా అవస్థ పడుతున్నట్లు చెప్పటం మధు సహించలేకపోయాడు. తండ్రిమొహం చిన్నబోవటం కూడ అతను గమనించాడు. ఇంక ఆ సంభాషణని అలా సాగనివ్వటం ఇష్టంలేక,

'మీరా జాబ్‌లోనే కంటిన్యూ అవు తారా?' అన్నాడు టాపిక్ మారుస్తూ.

'లదే తేల్చుకోలేకపోతున్నాను—కావలిస్తే జీతం మరో నాలుగొందలు పెంచుతాం, మీరు మాత్రం మమ్మల్ని వదలటానికి వీలులేదు, అని వాళ్లు బతిమాలుకుం టున్నారు నేను రిటర్నయానని తెలిసి మరో టెలిఫోన్ లేబరేటరీ డైరెక్టరే స్వయంగా వచ్చి కలిశాడు, 'మూడు వేలు జీతం కాకుండా, ఫ్రీ క్వార్టర్సు విత్ ఆ మోడరన్ ఎమెనిటీస్, కన్వేయన్సు, సర్వెంట్సు ఒకటేమిటి దే ఆర్ విల్లింగ్ టు గివ్ ఎవిరీ థింగ్ ఐ వాంట్—నేనే ఇంకా ఏదీ డిసైడ్ చెయ్యలేదు.' చెంచాతో అప్పడం తినటం సాధ్యంకాక ఎడంచేత్తో కొరుక్కుంటూ ఓ క్షణం ఆగాడు.

'అక్కడ ప్రాస్పెక్ట్సు బాగుంటాయని వింటే వెళ్లనే బాగుంటుంది.' ఊరికే కూర్చోలేక అన్నాడు మధు.

అప్పడం పూర్తిచేసి ఆ చేత్తోనే కంచం ఓసారి అటూ ఇటూ సర్దుకుని, కొద్ది క్షణాలు ఆలోచిస్తున్నవాడిలా మౌనంగా వున్న మామయ్య మళ్లీ మొదలు పెట్టాడు.

'నిజం చెప్పాలంటే నా కసలు ఇండియా లోనే వుండాలని లేదు — నాకున్న క్వాలి ఫికేషన్సుకి, నా వర్కింగ్ కెపాసిటీకి తగిన జాబ్ లేదిక్కడసలు. ఇదే ఏ అమెరికాలోనో అయితే నాలాంటి జీని యస్‌కి బ్రహ్మరథం పడతారు — మన వాళ్లకి ఎంతసేపు ప్రతి దాట్లోనూ రాజకీయాలు మురా తత్వాలుతప్ప మెరిట్ రికగ్నిషన్ అన్నది లేనే లేదసలు.'

'మీరు చెప్పింది నూటికి నూరుపాళ్లు నిజమే. అలాగని ఎంతమంది దేశంవిడిచి వెళ్లిపోగలరు—అయినా మీలాంటి సైంటి స్టులంత విదేశాలలో సెటిల్ అయిపోతే మన దేశంలోవున్న లేబరేటరీస్ అన్నీ ఏమయిపోతాయి — కనీసం దేశంకోసం అయినా మీరు మీ భవిష్యత్తు కొంచెం త్యాగం చెయ్యాలిమరి.'

'నాన్సెన్సు — అలాంటి త్యాగాలన్నీ వా వల్లకావు—మనదేశం మనప్రజలు అంటూ ఇక్కడే వేళ్లాడేవాళ్లు బోలెడంతమంది వున్నారు. వాళ్లు చేయగలిగింది చేస్తూనే వున్నారు — నాకు దేశంతమా

నిగనిగలాడే, అందమైన జుట్టు



టాటావారి సువాసన గల కేస్టర్ హేర్ ఆయిల్


జుట్టును, రోజంతా చెదరకుండా వుంచును

దువ్వుకొన్న తమ జుట్టును చెదరకుండా వుంచుకుంటూరు
కాబట్టి, వ్యక్తులు అందముగా, ఆకర్షణీయముగా కనబడ
తారు. మీరు కూడా టాటావారి సువాసన గల కేస్టర్ హేర్
ఆయిల్ వాడండి. దీనిలోని విశేష గుణముల వలన మీ
జుట్టు ఆరోగ్యంగా వుండడమే గాక దానికి ప్రత్యేకత గల
అందం వస్తుంది కగియు రోజంతా నిగనిగలాడుతూ
వుంటుంది.

టాటావారి కేస్టర్ హేర్ ఆయిల్...

• నిగనిగలాడే, చెదరని, ఆరోగ్యమైన జుట్టు కొరకు

క్రొత్త,
ఆకర్షణీయమైన
సీసా 3 సైజులలో
లభిస్తోంది



జీవనరాగం

ప్రజలతో నూ సంబంధం లేదు అంటే నేరో అవుట్‌లుక్ నా కసలు లేదు. ఏ దేశమయినా సరే, ఏ ప్రభుత్వమయినా సరే, నా కొవలసింది నా కృషికి తగిన ప్రోత్సాహం. నా టెలెంట్సుకి తగిన అవకాశాలు, అంతే నాలాంటివాడు ఇక్కడ ఇమడలేడు—ఇవాళ కాకపోతే మరో సంవత్సరం తరువాతయినా సరే ఏ ఫారిన్ కంట్రీలోనయినా సెటిల్ అయిపోవాలనే. అయినా నాలాంటివాళ్లు మనదేశంలో కోకొల్లలుగా వున్నారు. అందులో ఎంత మంది వైజ్ఞానికులకి మన ప్రభుత్వం మనదేశం ఉపాధి కల్పించగలదు అనేది కూడా ఒక ప్రశ్నే' తన అభిప్రాయం తెలియజేసి, మీ ఉద్దేశ్యం ఏమిటిఅన్నట్లు నిరంజనం భుజంకుదిపి, 'ఏమంటారు?' అన్నాడు.

'ఆ ఎంగిలి, అంటు నా నెత్తినిండా కూడ పులిమేయి. ఆనక ఏకంగా తల మీంచి స్నానంచేస్తాను.' అని లోలోపలే చిరాకుపడి పైకిమాత్రం నవ్వుతూ.

'మీ విశ్లేయం చాలా బాగుంది.' అన్నాడు. మామయ్య చాలా సంతోషించినట్లే కనిపించాడు. అలా కబుర్లలో భోజనాలు ముగించారు ఆ తరువాత రాత్రి పదకొండు గంటలందాకా తన విదేశ యాత్రా విశేషాలు వింతలూ చెప్తూనే కూర్చున్నాడు మామయ్య నిరంజనానికి, మధుకికూడ కళ్లమీదికి నిద్ర కూరుకు వస్తున్నా మర్యాదకోసం వినక తప్పలేదు.

'చివరికి వాళ్ల అవస్థ గ్రహించినట్లు 'ఐయామ్ వెరీ సారీ, మిమ్మల్ని చాలా సేపు కూర్చోపెట్టేసినట్లున్నాను - అర్ధరాత్రిదాకా ఏదో చదువుకోడం నా అలవాటు. అందుకే నిద్రరాదు— సరే మధూ, రేపంతా వుంటావుగా, నీ కొవలసినన్ని కబుర్లు చెప్తాలే' అని, తనకోసం ప్రత్యేకించిన గదిలోకి వెళ్లిపోయాడు, అందరికీ 'గుడ్‌నైట్' చెప్పి.

* * *

మామయ్య వెళ్లిపోవటంతో ఇల్లంతా చిన్నబోయినట్లే వుంది—గాలివాన వెలిసినట్లుంది అనుకున్నాడు నిరంజనం.

రాత్రి భోజనాలు అయ్యాయి. ఏరం జనం మధు ఖబుర్లు చెప్పుకుంటూ హాల్లో కూర్చున్నారు. కాస్సేపటి తరువాత మధు లేచి గదిలోకి వెళ్ళిపోయాడు.

తలగడమీదికి వాలి కూర్చుని ఓ.చేత్తో దుప్పటి కొసలు మెలిపెడుతూ మధు రాక కోసమే ఎదురుచూస్తూ కూర్చుంది సుధ. అతను లోపలికివచ్చి కుర్చీలో కూర్చుని పుస్తకం తెరవబోతూంటే,

'నేనోమాట చెప్తాను. వింటారా.' అంది గారంగా.

'ఏమిటో.' పుస్తకంమూసి వెళ్ళి మంచంమీద కూర్చున్నాడు.

'ఈ డెమ్‌స్ట్రేటర్ ఉద్యోగం మానేసి. హాయిగా మీరుకూడ ఏ లేబరేటరీలో నయినా చేరకూడదా.' ఆసక్తిగా భర్త కళ్ళల్లోకి చూసింది.

మధు మొహంలో చిరునవ్వు మాయం అయిపోయింది. 'ఏం ఇప్పుడు దీనికేమయింది.' మధు చిట్లిస్తూ అడిగాడు. మామయ్య గొప్పలన్నీ ఈవిడ తలకెక్కి నట్లున్నా యనిపించిందతనికి. 'రాజుని చూసిన కళ్లతో' అన్న సామెతకూడ గుర్తు వచ్చింది.

'ఏమవడం ఏమిటి ? ఎన్నాళ్ళు చేసినా ఎదుగూ బొదుగూ లేని ఉద్యోగం —' విసుగ్గావుంది సుధ గొంతు. ఆ విసుగు తల ఉద్యోగంపట్లనో లేక ఆమె అలా అడిగినందుకో తేల్చుకోలేక పోయాడు మధు, పొడిగా.

'ఊహూ.' అనేసి వూరుకున్నాడు.

'ఊహూ కాదు. చెప్పండి. మామయ్య ఇన్ఫ్లుయెన్సుతో ఏమంచి లేబరేటరీలో నయినా కెమిస్టుగా జాబ్ దొరుకుతుంది. అందులో ఎంతయినా పైకి వెళ్ళొచ్చు. ఫారెన్ ఛాన్స్ కూడ ఇప్పించగలడు మామయ్య- వీలయితే రీసెర్చిచేసి డాక్టరేటు తెచ్చుకోవచ్చు- ఎన్నో అవకాశాలు, ఎంతో బ్రైట్ ఫ్యూచరు —' ఆ భవిష్యత్తుని స్వప్నాలలో ఎదురుగా చూస్తున్నట్లే ఉత్సాహంగా చెప్పుకుపోతోంది సుధ.

లోలోపలే నిట్టూర్చి నకారంగా తల పంకించాడు మధు.

(ఇంకా ఉంది)



ఎయిర్-ఇండియా

సహకారులు: బి.ఒ.ఎ.సి. మరియు క్వాంటాస్

(AI. 4320)

అభియోగాలలో వింతలు

రూ. 35,000 ల కోసం దావాకు దిగిన వితంతువు

మోటారు కారు ప్రమాదంలో శ్రీ నీల్ కింగ్ అవిటివాడయినాడు. ఆ తరువాత కనీసం 30 సంవత్సరాలు శ్రీ కింగ్ బ్రతుకుతాడని వైద్య నిపుణులు సాక్ష్యమిచ్చారు. పరిహారంగా రూ 35,000 లు శ్రీ కింగ్ కు చెల్లించాలని హైకోర్టు తీర్పు చెప్పింది. ఆటు తరువాత నెల రోజులకు కింగ్ మరణించాడు.

భర్త నుంచి తనకు వచ్చిన రూ 35,000 ల మొత్తంలో ఒక పెన్నీ అయినా తగ్గకుండా ఉండే నిమిత్తం అతని భార్య మార్గరెట్ (న్యాయ స్థానంలో) యిప్పుడు తంటాలు పడుతున్నది.

కింగ్ వయస్సు 25 సంవత్సరాలు. బానర్ ఫీల్డ్ జవుళి మిల్లులో పని చేస్తూండే వాడు. రూ 35,000 లు పరిహారంగా అతనికి యివ్వాలని న్యూ కాజిల్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ వీన్ కిందటి మే లో తీర్పు చెప్పారు.

కింగ్ రగ్బీ ఆటగాడు. కాని 1963 డిసెంబరు 13 న మోటారు కారు ప్రమాదం పర్యవసానంగా అవిటివాడయిపోయినాడు. అప్పటినుంచీ చక్రాల కుర్చీతోనే తిరుగాడవలసి వచ్చింది.

జూన్ లో అతనికి శస్త్ర చికిత్స చేశారు. అతనికి వివాహమై అప్పటికి 11 నెలలు. ఆస్పత్రిలో మరణించాడు ఈ అభియోగంలో ప్రతివాది అయిన స్పేర్స్ తాలూకు భీమా వాణిజ్య సంస్థ నుంచి రూ 35,000 లకు ఒక చెక్కు కింగ్ కు వచ్చింది. కానీ అంత వరకూ కింగ్ ఆ డబ్బును తీసుకోనలేదు.

జూలైలో శ్రీ స్పేర్స్ అప్పీలు చేశాడు. రూ 35,000 లలో రూ 3,000 లు తప్ప మిగతా మొత్తాన్ని ఖర్చు చేయరాదని అప్పీళ్ల న్యాయ స్థానం ఆదేశించింది.


మొదటి తీర్పు రూ 35,000 లకు ఈ క్రింది విధంగా నిర్ణయించారు: "శేష జీవితమంతా చక్రాల కుర్చీలో గడపవలసిన అసౌకర్యాన్ని ఎదుర్కొనవలసి వచ్చినందుకు రూ 20,000లు, 30 సంవత్సరాల వేతనాన్ని నష్టపడవలసి వచ్చినందుకు రూ 12,000 లు; ఖర్చుల నిమిత్తం రూ 3,000"

శ్రీ స్పేర్స్ వయస్సు 21 సంవత్సరాలు. ప్రమాదం జరిగిన రోజున ఒక వాన్ లో కింగ్ ప్రయాణం చేస్తున్నాడు. శ్రీ స్పేర్స్ నడుపుతున్న మోటారు కారు పోయి ఆ వాన్ కు గుద్దుకున్నది. మెడ నరం తెగిపోయింది. వెన్నుపూస దెబ్బ తిన్నది. కింగ్ భార్యకు కూడ ఈ ప్రమాదంలో దెబ్బలు తగిలినవి గాని అవి అంత పెద్ద దెబ్బలు కావు ఈ ప్రమాదం కారణంగా వారి పెండ్లి మూడు సంవత్సరాలు వాయిదా పడింది.


కిందటి నవంబరులో పెండ్లి జరిగినప్పుడు కింగ్ చక్రాల కుర్చీలో వివాహ వేదిక వద్దకు వెళ్లవలసి వచ్చినది.

అంత ఎక్కువ మొత్తం పరిహారంగా యివ్వాలనడం సమంజసం కాదని శ్రీ స్పేర్స్ ఇప్పుడు అప్పీలు చేశారు.

— వి. ఎస్ అవధాని



మాహనుమంతరావ్



సశేషం

'దాస్... చూడు... ఆకాశంలో ఆ నీలి రంగు మేఘాలు చూడు. ఎంత అందంగా వున్నాయి. మానవులకి ఎన్ని ఆశలు కల్పిస్తున్నాయి చూడు దాస్... చూడు నీలా నల్లగా మారిపోతున్నాయో... అవి కురియని మేఘాలురా... కురియని మేఘాలు... అలాగే కొందరి జీవితాలు—' సిగరెట్ వెలిగించాడు దాసు.

నీలిరంగు కవరు అమర్చిన కేన్ కుర్చీలో యిబ్బందిగా కదిలాడు సత్యమూర్తి.

'కొంతమంది జీవితాలు ఎటువంటి ఆశలు, ఆశయాలు లేకుండానే సశేషంగానే వెళ్ళిపోతాయి; ఆ కోవకు చెందిన వాళ్ళమే మనం—' దాసు మొహంలో రంగులు మారాయి'

నీలిరంగు కార్పెట్ వైంక చూస్తూ మౌనంగా వింటున్నాడు సత్యమూర్తి.

'నువ్వు జీవితం గురించి ఎప్పుడు ఆలోచించకు. దానిదారిన దాన్ని పోనియ్' నిర్లక్ష్యంగా సిగరెట్ ఆష్ ట్రేలో వదిలేశాడు.

నీలిరంగు కిటికి కర్టెన్స్ గాలికి రెపరెపలాడినాయి.

నీలిరంగు చీరె కట్టుకున్న ఒక ముసలి స్త్రీ వచ్చి రెండు బ్రాంది సీసాలు, రెండు సోడాలు, గ్లాసులు టేబిల్ మీద అమర్చి వెళ్ళిపోయింది. సత్యమూర్తి భయంతో లేచి నుంచున్నాడు:

'భయపడకు భయ్... భయపడితే బాధలు పారిపోవు... కొంతమంది బాధలతో పుడతారు. బాధలతోనే పెరుగుతారు. బాధతోనే చని పోతారు. నువ్వు నేను అంతే—ఈ తాత్కాలిక బాధకి మనం లొంగిపోకూడదు' టేక్ యిట్ ఈజీ—, అతని ధోరణికి అడ్డువస్తూ అన్నాడు సత్యమూర్తి 'అది కాదురా.'

'ఏది కాదు' సూటిగా సత్యమూర్తి కళ్ళల్లోకి చూశాడు దాసు. సత్యమూర్తి తల వొంచాడు. అతని బుజం తడుతూ 'మిస్టర్ సత్యమూర్తి మై డియర్... బాధల్ని మనం జీవితాంతం భరించవలసినదే ...ఈ బాధలు ఇప్పటిలో తీరేవికావు. తల్లికి మందులు... భార్యకి నగలు, చీరెలు, పెళ్ళి కావలసిన చెల్లెళ్ళు, చదువుకోవలసిన

తమ్ముళ్ళు ... అధిక ధరలతో చాలీచాలని జీతంతో కుటుంబభారం ... ఇవేగా నీ సమస్యలు...హూ కేర్స్. డియర్ ఎరౌడిపి... వాట్ ఈజ్ లైఫ్... నీ జీవితం ఏమిటి? గమ్యం ఏది? డిపార్టుమెంట్ పరీక్షలు... ప్రమోషన్స్ ... ఎత్తులు పై ఎత్తులు: సప్రెమెటెడ్ నోట్సులు ... అప్లికేషన్స్... టర్న్ ది పేజి టెన్ ది వర్క్...డెగొ రొటీన్‌వర్క్ ... ఛా...ఛా... మార్పులేని యాంత్రిక జీవితం... ఈ జీవితంకోసమా ఇంత శ్రమ పడుతున్నావు...పిచ్చివాడా...' అంటూ టేబిల్‌దగ్గరికి వెళ్ళాడు.

'నా మనసేమి బాగుండలేదు ... నేను వెళ్తాను'

'నో...నో.. నువ్వు వెళ్ళడానికి వీలులేదు. నాకెందుకో భయంగా వుంది. నవ్వీ తాత్కాలిక ఆర్థిక, మానసిక బాధల్ని నెమరువేసుకుంటూ చనిపోయే ప్రమాదం వుంది. నో...నో...వెళ్ళడానికి వీలులేదు కనుక...ఒక పెగ్ తీసుకో...అన్నీ మర్చిపోతావు...క్రొత్త బలం వస్తుంది. క్రొత్త జీవితంలో ప్రవేశిస్తావు' అంటూ దాసు రెండు గ్లాసులు నింపాడు.

'వొద్దు...వొద్దు...' అంటూ పిడికిలి బిగించి గది గుమ్మందగ్గర ఆగిపోయాడు, అతని జేబులోని ఉత్తరం గుండెల్లో గుచ్చుకుంది. 'నేను ఏడుగంటలకల్లా మీయింటికి వొస్తాను. నువ్వు తప్పక యింటిదగ్గరే వుండాలి ...ఎక్కడికి పారిపోయినా పట్టుకుంటాను ... నీతో చాలా మాట్లాడాలి. వుంటావుకదూ — 'నీ శ్యామల.' అతని కాళ్ళు ముందుకు సాగలేదు: 'త్వరగా రండి...మీ అమ్మగారికి మందుతో లచ్చిగాడికి పాల డబ్బా కూడా పట్టుకురండి'

సువర్చల కంఠం అతనికి సన్నగా వినబడింది.

సత్యమూర్తికి శరీరమంతా చెమటలు పట్టాయి.

'బ్రదర్ సత్యమూర్తి...ఒకే ఒక పెగ్గు వేసుకో జీవితంలో. కొన్ని నిమిషాలైనా సుఖంగా గడుపు. రోజూ పడేబాధలకి హుషారుగా నిషాగా కొద్ది సెకనులు నాతో వుండు: కమాన్' అంటూ బలవంతంగా సత్యమూర్తి చేతిలో గ్లాసు వుంచాడు దాసు. వణికే చేతులతో అందుకున్నాడు సత్యమూర్తి.

'ఫర్ ది గుడ్ హెల్త్ ఆఫ్ మిస్టర్ సత్యమూర్తి' అంటూ గ్లాసుకి గ్లాసు తగిలించి సిప్ చేశాడు దాసు:

భయపడుతూనే ఒకే ఒక గుక్క వేశాడు సత్యమూర్తి. గొంతు మండిపోయింది కాని అదేమిటోగాని శరీరం అంతా తేలికైనట్టయింది. ఏదో తెలీని విచిత్రానుభవం కలిగింది.

'కమాన్, పకోడీలు తీసుకో' అన్నాడు దాసు.

రెండు పకోడీలు తిని గ్లాసులో బ్రాంది అంతా త్రాగేశాడు సత్యమూర్తి.

'ఎక్కడున్నావ్ గురూ. ఎక్కడున్నావ్' అన్నాడు దాసు.

* * *

'ఎక్కడున్నాడో పిచ్చినాగన్న ... మందు తెస్తానని ఆరుగంటలకి బయటికి వెళ్ళాడు. ఎక్కడున్నాడో' అని మూగవేదనను అనుభవిస్తూ జానకమ్మగారు బలహీనంగా మంచం మీద కదిలారు. ఆమెకు శారీరిక బాధ కన్నా మానసికబాధ అధికమయింది. అందుకే మందులు వంట పట్టడంలేదు. గత జీవితాన్ని గురించి సింహావలోకనం చేసుకుంటూ ఏ వొక్క మధుర సంఘటన ఆమె జీవితంలో గోచరించక మథనపడుతున్నది. ఆమె, మౌనంగా గొణుక్కుంది, 'హే భగవాన్ ప్రతి మానవుడి జీవితంలో కనీసం ఒక మధురానుభవం ప్రసాదించు. లేకపోతే... ఆ జీవి మరణించలేడు...మరణించలేడు.'

ఆమె కళ్ళు మూతలు పడటంలేదు; ఆమె కుటుంబం అంతా కళ్ళముందు మెదిలింది.

పెద్ద కొడుకు ఢిల్లీలో సెంట్రల్ గవర్నమెంట్‌లో యు. డి. సి గా వెలుగుతున్నాడు. ఆర్థికంగా కుటుంబాన్ని ఆదుకోక, ఆస్తిలో వాటాకోసం తరుచు ఉత్తరాలు రాస్తూవుంటాడు. అడిగినంత కానుకలు, కట్నాలు యివ్వలేదని అల్లుని కోపానికి ఆహుతి అవుతున్నది అమాయిక అయిన పెద్ద కూతురు. రెండో కూతురు సుమతి; ఎదురింటి రామిరెడ్డితో పరారైపోయింది. ఇంతవరకు పత్తాలేదు. రెండో కొడుకు సత్యమూర్తి ముగ్గురు పిల్లల తండ్రి, చాలీచాలని జీతంతో కుటుంబాన్ని నడుపుకున్నాడు. పెరిగిన యిద్దరు కూతుళ్లు పెంచవలసిన యిద్దరు కొడుకులు: ఎనిమిది మంది పిల్లల తండ్రి ఆ యింటాయనే నాలుగు పదులు నిండకుండనే గుండె జబ్బుతో నిష్క్రమించాడు. మంచివారికి మరణమే సాక్షి' అంటూ ఆయన కిచ్చిన అప్పుల్ని రెండోకొడుకు కట్నంతో పర్దుకున్నారు పెద్ద మనష్యులు.

జానకమ్మగారు భవిష్యత్ గురించి ఆలోచిస్తున్నది. పెద్దవాళ్లైన నలుగురి గురించి ఆందోళన పడి లాభంలేదని తెలుసుకుంది. చిన్నవాళ్లు నలుగుర్ని గురించే ఆవిడ ఆవేదన. వాళ్ల భవిష్యత్ గురించి ఊహించలేకపోతున్నది. ఆమె మనసు పరిపరివిధాల పోతున్నది: ఆమె గాజుకళ్లు కనపడని భవితవ్యాన్ని వెతకుతున్నాయి. ఆమె ఆలా కళ్ళు తెరచుకుని చూస్తూనేవుంది.

* * *

మూతలు పడుతున్న కళ్లను బలవంతంగా తెరుస్తూ ఆమెవొంక చూస్తున్నాడు సత్యమూర్తి; తెలుపు, నలుపు, కలిపిన రంగులో ఆమె మొహం నీలిరంగు దీపపుకాంతిలో విచిత్రంగా మెరిసిపోతున్నది. ఆమె కళ్లల్లో కాంతిలేదు, కాంక్ష వుంది. ఆమె చేతిలో గాజుగ్లాసు వుంది. గ్లాసునిండా ఎర్రని ద్రావకం...ఎర్రని చీరలో ఆమె నల్లని శరీరం, మార్చిమార్చి చూస్తున్నాడు. అవయవాలు పొందికగా లేవు. అలంకరణ ఆడంబరంగా వుంది:

'తీసుకోండి' అంటూ పెదవులకి గ్లాసు అందించింది:

సత్యమూర్తి ఆమెలో ఉన్న ఆకర్షణ గురించి ఆలోచిస్తూ ఆమె కళ్లల్లోకి చూశాడు. హఠాత్తుగా నరాలు జివ్వుమన్నాయి. ఆమె సత్యమూర్తి ముంగురులు సవరించింది:

'ఏమిటలా చూస్తారు.'

సువర్చల మాటలు గుర్తుకొచ్చినాయి సత్యమూర్తికి.

'మా స్నేహితురాలితో అప్పుడు ఏమన్నానో తెలుసా? మావారు కన్నెత్తి చూస్తే చాలు వాళ్ళు చాలా అదృష్టవంతులు.'

'నా మీద ఎంత పిచ్చినమ్మకం' అనుకుంటూ నిట్టూర్చాడు సత్యమూర్తి.

* * *

'అదృష్టవంతులు...వాళ్లంతా అదృష్టవంతులు' అనుకుంటూ రిక్షాలో పోతున్న దంపతుల వొంక ఈర్ష్యగా చూసింది

సువర్చల. టైం ఏడుగంటలు అవుతోంది; ఆయన యింకా రాలేదేమిటి? ఎక్కడికి వెళ్ళారో ... డాక్టరు మందులు కావాలి అన్నారు. డబ్బులు కావాలి...సంపాదించాలి అంటూ వెళ్ళిపోయారు. అప్పు ఎవరు యిస్తారు? అందులో ఈ రోజు అధిక ధరలకి నిరసనగా అఖిల రాజకీయపక్షాల బలంతోపట్టణంలోహర్తాళ్. అన్నీ బంద్... స్వంతం అనుకున్న యిల్లు తనఖాబ్యాంక్‌లో వుంది. తెలిసినవాళ్ళ అందరిదగ్గర అప్పులు చేశారు. మెడమీద తలవున్న ఎవరు కూడా ఈ నూటఇరవై బేసిక్ ఉద్యోగికి వడ్డీమీద అప్పు యివ్వరు...తాకట్టు పెట్టడానికి వస్తువులు లేవు...ఏం చూసుకుని ఆయనకి డబ్బు యిస్తారు? నాన్న మాత్రం ఏం చూసుకుని తనకి సంబంధం అంటగట్టాడు. ఇంకొంచం ఎక్కువ కట్నం యిస్తే మంచి సంబంధం కాకపోయిందా? ఆ అసిస్టెంట్ ఇంజనీర్ సంబంధం ఆరువేలతో ప్రారంభమయింది.అయిదువేలకి దిగవచ్చును అన్నారు, పెద్ద మనుష్యులు; నాన్న నాలుగువేలదగ్గర ఆగిపోయారు. అయిదువేలతో కోమలి భర్తగా మారిపోయాడు అసిస్టెంట్ ఇంజనీర్.

ఇప్పుడు వాళ్ళిద్దరు చిలకాగోరువొంకల్లా ఉన్నారు. తాను ముగ్గురు పిల్లలతో ఇరవై సంవత్సరాల వయసుకే అరవై సంవత్సరాల ముత్తైదులా తయారయింది!కారణం ఆయన! ఎప్పుడూ ఆలోచిస్తూ నిరాశగా నిట్టూరుస్తూ వుంటారు. మధ్యలో ఈ శ్యామల పాత్ర ఒకటి తన జీవితంలో! శ్యామల ఆయన కలిసి పెరిగారని; చదువుకున్నారని తెలుసు. ప్రేమించుకున్నారనికూడా తెలుసుకుంది. ఈ ప్రస్తావన రెండు మూడుసార్లు తెస్తే 'అన్ని ప్రేమలు పెండ్లివరకు వెళ్ళవు' అన్నారు నిర్లిప్తంగా. ఆ జవాబుకి అర్థం తనకి బోధపడలేదు.

'ఈ రోజు ఏడుగంటలకి వొస్తున్నాను మీ యింటికి' అని ఉత్తరం రాసింది శ్యామల. దానీ అన్నీ అడగాలనుకొని తీర్మానించుకుంది. తన భర్తమీద ఇంకొకరి అధికారాలు; ప్రేమలు పనిచేయకూడదు. తనని ప్రేమించాలి, లాలించాలి.

పిచ్చి సువర్చల ఇంకా ఆలోచిస్తూవుంది. కారు హెడ్‌లైట్స్ ఆమెపై పడ్డాయి. గబగబా గదిలోకి వొచ్చింది:

'వచ్చినట్టున్నాడు వెధవ పీనుగ' అని

సశేషం

మనసులో కసితీరా తిట్టుకుంది: ఆ రోజు సంఘటన మెరపులా ఆమె కళ్ళల్లో మెరసింది: ఆ రోజు శ్యామలమీద చాలా జలసీ ఫీల్ అయింది. ఆ రోజు రాత్రి ఎవరు ఎన్ని చెప్పినా వినకుండా కోపంగా మళ్లె పందిరినీడలో అన్నం తినకుండా పడుకుంది. సత్యమూర్తి కాసేపు బ్రతిమాలి తానూ పస్తుపడుకున్నాడు. పదిగంటలు యింకా కాలేదు.

'ప్స్.. ప్స్' అని శబ్దం వినబడింది. తరుచు ఆ శబ్దం తాను వింటూనేవుంది. ప్రక్కింటి ఆఫీసర్‌గారు తరుచు అంటూ వుంటారు.

రెండుమూడుసార్లు కళ్ళెత్తి చూసి తల దించేసింది. ఆ రోజు బాదంచెట్టునీడలో నించున్నారు. తాను లేచినించుంది.

'ఏమండీ'

'ఎవరు—' అంది బిగ్గరగా.

'నెమ్మదిగా మాట్లాడండి. మీతో చాలా మాట్లాడాలి...ఇలా కొంచం చీకటిలోకి వొస్తారా?' అన్నాడు ప్రాధేయపూర్వకంగా.

పెళ్ళాన్ని పుట్టింటికి పంపిన పెద్దమనిషి పరాయిస్త్రీతో మాట్లాడే మాటలు ఊహించుకున్న తాను అక్కడే ఉన్నకర్రతో ఒకేఒక దెబ్బకొట్టి గబగబా లోపలికి వొచ్చి సత్యమూర్తిని కౌగలించుకుంది. 'ఆకలి వేస్తోందా ... పిచ్చిపిల్లా...పద... భోజనం చేద్దాం.' 'నన్ను విడిచి మీరు వెళ్ళవద్దు. నన్ను అన్యాయం చేయకండి.' అంటూ లతలా అతనిని పెనవేసుకుపోయింది. ఇంకేం చేస్తుంది పాపం!

* * *

తన నడుంపై వున్న సత్యమూర్తి చేతిని తొలగించి. నెమ్మదిగా జేబులు తడిమి రెండు వందలు తీసుకుంది పిల్ల!

'పిల్లా నన్ను అన్యాయం చేయకు' లేచి నించున్నాడు దాసు.

'తీసుకో' అంటూ కొన్ని కాగితాలు యిస్తూ 'ఈ దొరగారు ఎప్పుడు మేలుకుంటారో—గొడవ చేయకుండా వెళ్తాడు కదా' అందామె అనుమానాస్పదంగా.

'నాలుగుపడవలా ... ఎంత కష్టపడ్డాను. చిలకను గూటికి చేర్చడానికి'

'పడవలు కాకపోతే ప్రాజక్టు కాగితాలు వస్తాయా? ఇంతకి ఎక్కడ పట్టావ్?'

'వీడు నా ఫ్రెండ్...పాపం చాలా ఆర్థిక ఇబ్బందుల్లోవున్నాడు కష్టాలు మర్చిపోడానికి మందు చెప్పన్నాడు. నేను చెప్పను. మందు యిస్తాను, అంటూ తీసుకువొచ్చాను.'

'ముందు చాలాభయపడ్డాడు.'

'ఎందుకు భయం' అందామె చిలిపిగా.

* * *

'ఎందుకురా అలా భయపడుతావ్ ... లోపలికి రారా' అంది సుమతి. తప్పుచేసిన విద్యార్థిలా లోపలికి వొచ్చాడు సత్యమూర్తి. తలుపులు వేసింది. యిద్దరి మధ్యన రెండు నిమిషాలు నిశ్శబ్దం రాజ్యమేలింది. చివరికి సుమతి అంది 'నే నిక్కడ వున్నాని ఎలా తెలిసింది.' నొక్కి నొక్కి ప్రశ్నించింది. 'శ్యామల ఉత్తరం రాసింది' అని ఆమె మొహంలో భావాలు చూడడానికి తల ఎత్తాడు. సుమతి కిటికీలోంచి బయటకు చూస్తు ప్రశ్నించింది.

'ఇన్నాళ్ళకు అక్కయ్య గుర్తుకు వచ్చిందన్నమాట.'

'నీ ఆచూకికోసం ప్రయత్నిస్తూనే వున్నాం. కాని అక్కయ్యా—'

'అవన్ని ఇప్పుడు ఎందుకు? ఇంట్లో అంత క్షేమం కదా—'

'క్షామం—క్షేమం' మాటలు తడబడినాయి.

'నాన్నగారు చనిపోయినప్పుడు తెలిసింది. వొద్దామనుకున్నాను. కాని రాలేకపోయాను. నా కెందుకో మనసు అంగీకరించలేదు.

మీ రందరు యిప్పుడు మంచి మనష్యులు. మర్యాదస్తులు. మీ మధ్యకి నేను వచ్చి—' ఆమె మాట్లాడలేదు. ఆమె కళ్ళల్లో నీళ్ళు మాత్రం ఉన్నాయి.

'అక్కయ్యా ... అయిపోయిందేదో అయిపోయింది. ఇంటికిరా ... అక్కయ్యా...' ఆర్ద్రమయింది అతని కంఠం.

'ఎందుకు—ఎందుకు— నాకంతా తెలుసు. నువ్వు యిప్పుడు యిక్కడకి ఎందుకు వొచ్చావో తెలుసు. 'నేను అన్ని తెలుసుకుంటూనేవున్నాను'

'అక్కయ్యా—'

'అమ్మ ఇప్పుడు చావుబ్రతుకుల మధ్య వుంది. మందులకి డబ్బులేదు. అప్పులు లభించే అవకాశాలులేవు. అందుకని అక్కయ్య దగ్గరకు వొచ్చావు. ఇల్లు విడిచి అయిదు


క్రొత్త అమూల్ సమర్పణ

అమూల్‌స్ప్రే

ప్రోటీనులు అధికంగాగల శిశువాహారం

ఇతర క్షీరాహారమెందులోను శరీర నిర్మాణక ప్రోటీనులు ఇంతకు మించి లేవు






సులభంగా జీర్ణమవుతుంది

అమూల్ స్ప్రే తయారు చేయబడిన స్ప్రే. డ్రయింగ్ పద్ధతి ద్వారా ప్రతి యొక్క పాలచుక్క అతి సూక్ష్మపుటణువుగా (తల్లిపాలవలెనే) మారు తుంది. ఇందువల్ల, అమూల్ స్ప్రే తేలికగా జీర్ణమవుతుంది. బిడ్డ కూడా దాని మధురమైన రుచిని యిష్టపడి...మొదటి నుండే దాని పుచ్చుకొంటాడు.

పెరుగుదలకు ప్రోటీనులు

మొదటి రెండేళ్ళలో, బిడ్డ తన బరువును నాలుగురెట్లు అధికం చేసుకొంటూ త్వరత్వరగా పెరగాలి ఈ పెరుగుదలలో ఎక్కువ భాగం ప్రోటీనులవల్లనే వస్తుంది. మీ బిడ్డ పుష్టిగా, బలంగా పెరుగుటకు కావలసినశరీర నిర్మాణక ప్రోటీనులన్ని అమూల్ స్ప్రేలో ఉన్నాయి.






విటమినులు, తదితర మంచి పదార్థముల చేరిక

అమూల్ స్ప్రేలో మీ బిడ్డకు కావలసిన విటమినులన్ని ఉన్నాయి, పిండి పదార్థాలు, క్రొవ్వు పదార్థాలు ఇంకా భాస్వరము, ఇనుమువంటి ముఖ్య పోషక పదార్థాలు ఇందులో ఆదర్శప్రాయంగా సంతులితముగా నింపబడి యున్నాయి నైయసిన్, సోడియం బయోడైడ్, ఫోలిక్ ఏసిడ్ మొదలైన; వాని వాని సహజస్థితిలోనే ఉన్నాయి.

ఆధునిక స్ప్రే-డ్రయింగ్ పద్ధతి

అమూల్ స్ప్రే ఐరోపా, అమెరికాలలో ఉపయోగించే స్ప్రే-డ్రయింగ్ పద్ధతి ననుసరించి చేయబడుతుంది. ఈ మెఱుగు పద్ధతి వలన తక్కువ శీతోష్ణపరిమాణంలో పాలు పొడిగా మారుతుంది. అందుచేత, ప్రోటీను యొక్క నాణ్యత, సమృద్ధి ఎక్కువ భద్రపఱచబడి యుంటుంది.





అమూల్ స్ప్రే మీకు
500 గ్రాముల డబ్బాలో
(1 పౌను మీద 46 గ్రాములు
ఎక్కువ) దొరుకుతుంది.

సులభంగా కరుగుతుంది

ముందు పేస్టుగా చేసుకోనక్కరలేదు. అమూల్ స్ప్రే సరియైన కొలతలో తీసుకొని కావలసినన్ని వేడినీళ్ళలో చేర్చి బాగా కలపండి. పాలపొడి వెంటనే కలిసిపోతుంది. పాలపీకకు అడ్డుకోదు.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
వోల్టాస్ లిమిటెడ్, తయారీ: కైరా డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్, ఆనంద్

సంవత్సరాలైతే...అక్కయ్య ఏమయింది? అని కూడా ఆలోచించని నువ్వు ... ఇప్పుడు అక్కయ్యదగ్గరకి వొచ్చావు. నీకు డబ్బు కావాలి...అవునా?'

'అక్కయ్యా'

'సత్యం...ఎందుకురా ప్రతి చిన్న విషయానికి కళ్లల్లో నీళ్లు నింపుకుంటావు. వొద్దురా...నువ్వు కన్నీళ్లు పెడితే చూడలేను. ఏదో కోపం కొద్ది అన్నాను. తీసుకోరా...తీసుకోరా...'అంటూ గబగబా పెట్టెలోంచి రెండువందలరూపాయలు యిచ్చింది.

'అక్కయ్యా—'

'ఒరేయ్ సత్యం...త్వరగా వెళ్లరా...అమ్మ ఆరోగ్యం జాగ్రత్త.'

'అక్కయ్యా! యింతడబ్బు...మరినీకు....'

'నాకేం ఫరవాలేదురా ... నాకేం ఫరవా లేదురా...'

ఆమె అలా బయటకి అందిగాని, ...తమ్ముడితో ఎలా చెప్పాలనుకుంది.'ఒరేయ్ అప్పుడు ఏమయిందో తెలుసా? మామూలు సినిమాల్లోను, కథల్లోను జరిగినట్లు రామిరెడ్డి నన్ను మద్రాసులో ఒంటరిగా విడిచి వెళ్లిపోయాడు. కొంతమంది తుంటరి వెధవలు నన్ను తినడానికి ప్రయత్నించారు. కాని భగవంతునిదయవల్ల 'మదర్' చేత రక్షించబడ్డాను. అంతా యాదృచ్ఛికం! ట్రైనింగ్ ప్యాస్ అయ్యాను. రంగనాథంగారి పుణ్యమానీ వారి రికమండేషన్‌వల్ల ఈ పంచాయితి సమితిలో ఉద్యోగం వచ్చింది. వచ్చిన తాత్కాలిక ఉద్యోగం ప్రతి నిమిషం ఎప్పుడు ఊడుతుందో తెలీకుండావుంది. ప్రస్తుతం నన్ను తొలగించారు. మళ్లీ చేర్చుకుంటారుట...ఒరేయ్ సత్యం నాకేం ఫరవాలేదు. ప్రతినెల నేనుకూడా కొంత డబ్బు పంపిస్తాను. అమ్మకి మాత్రం చెప్పకురా...బాధ పడుతుంది. నన్నిలాగే అజ్ఞాతంగా వుండిపోనీ! ఒరేయ్ మీరు నన్ను మర్చిపోవచ్చును ... మీకు అయిన వాళ్లు కావలసినవాళ్లు చాలా మంది వున్నారు. నా కెవరు వున్నారు. సదా మిమ్మల్ని గురించే ఆలోచిస్తోవుంటాను.

అక్కయ్య మాట్లాడకుండా మౌనంగా వుండటం గమనించి 'నేను వెళ్తాను అక్కయ్యా— వెళ్లగానే ఉత్తరం రాస్తాను.'

'సరే...ఒక విషయం గుర్తుంచుకో. నా విషయం అమ్మదగ్గర ప్రస్తావించకు.'

సశేషం

సుమతి తలుపులు తెరిచింది.

* * *

మూసిఉన్న తలుపుల వొంక మగతగా చూశాడు సత్యమూర్తి. ఇప్పుడిప్పుడే అతనికి మత్తు దిగిపోతున్నది. 'నే నిప్పుడు ఎక్కడ వున్నాను. యిక్కడికి ఎలా వొచ్చాను.' అంటూ ప్రశ్నించుకున్నాడు సత్యమూర్తి. అవును. తాను రెండువందలు అక్కయ్య దగ్గర తీసుకొని బస్ ఎక్కాడు. తరువాత ఊళ్లోకి వొచ్చాడు, అన్ని షాపులు బంద్. ఉన్న రెండుమూడు షాపులలో తనకికావలసిన మందులు దొరకలేదు. అంతలో చిన్ననాటి స్నేహితుడు దాస్ కనబడ్డాడు.

'హల్లో సత్యమూర్తి. ఇక్కడున్నావేమిటి?'

'మా అమ్మకి మందుకావాలి—'

'మీ అమ్మకి సరే ... ముందు నువ్వు మందు పుచ్చుకోవాలి. ఏమిటలా ఉన్నావు... పాతికసంవత్సరాలు కూడా నిండలేదు... నాలుగుపదులు నిండినట్లున్నాయ్.'

'ఏం చెప్పను దోస్త్ ... మా అమ్మకి మందులు...ఉద్యోగంలో ప్రమోషన్ లేదు యింతవరకు.' అతని మాటలకు అడ్డు వస్తూ అన్నాడు దాసు 'ఇవి మామూలుగా ప్రతి కుటుంబంలో వుండేబాధలే ... వీటి కోసం బెంగపెట్టుకొని వెధవ మొహం వేసుకొని తిరగనక్కరలేదు.'

'అది కాదురా...నా బాధలు నీకు తెలీవు. ఒకొక్కప్పుడు చనిపోవాలనిపిస్తుంది. కాని ఆత్మహత్య చేసుకోలేకపోతున్నాను ... చావు రావటంలేదు. జీవచ్ఛవంగా జీవితాన్ని గడప లేకపోతున్నాను.'

'నీ బాధ నాకు అర్థం అయింది. నువ్వు మందు పుచ్చుకోవాలి. డబ్బు ఏ మాత్రం వుంది'

'రెండువందలు' సత్యమూర్తి మాటలు పూర్తికాలేదు. టాక్సీని పిలిచాడు దాసు.

* * *

'దాసూ' అని బిగ్గరగా అరవబోయాడు. కాని నోరు పెగలలేదు. కళ్లు మండిపోతున్నాయి. కాళ్లు తేలిపోతున్నాయి. అపరిమితమైన ఆకలి వేస్తున్నది. అప్రయత్నంగా పెదవులు తడుముకున్నాడు. దూరంగా పోలీస్ విజిల్ వినబడింది. యింటిపరిస్థితి గుర్తుకి వచ్చింది. దూరంగా కుక్కఏడ్పు వినబడింది సత్యమూర్తి ఒక్కసారిగా పరిగెత్తిపరిగెత్తి ఆగిపోయాడు. వొస్తున్న రైలు కూడా ఆగిపోయింది. రైల్లో జనం వెంబడిస్తున్నారు. సత్యమూర్తి పరిగెడుతున్నాడు.

'పట్టుకోండి...పట్టుకోండి. ఆత్మహత్యకి ప్రయత్నిస్తున్నాడు. జనం అందరికి దూరంగా బావిదగ్గరకి వొచ్చాడు. బావిలో దూకాలనుకున్నాడు. దూకినా చనిపోకపోతే.. ఎవరైనా రక్షిస్తే...అమ్మ బాబోయ్.. బావిలో పడలేక పట్నంలోకి వొచ్చాడు.

'ఎండ్రిన్ కావాలండి—'

'ఎందుకండి—' సీడ్ స్టోర్సు గుమాస్తా ప్రశ్న.

'ఎందుకేమిటి చావడానికి—'

'ఇది చనిపోయే మొక్కల్ని బ్రతికిస్తుంది. బ్రతికున్న మనుష్యుల్ని చంపదు.' కళ్లు పైకెత్తి చూశాడు గుమాస్తా.

అందరికి కనుచూపు అందనంత దూరం పోయి ఆగాడు సత్యమూర్తి. తాను చనిపోలేదు. జీవించలేదు. కారణం తాను అసమర్థుడు, అసమర్థుడు— తన అసమర్థతే తన జీవితాన్ని మార్చివేసింది ఆ రోజు శ్యామల నోరు తెరచి అడిగితే నిరాకరించాడు. స్త్రీ, పురుష స్నేహానికి ఈ సంఘం వేస్తున్న ముద్ర చూస్తున్నాడు. తానింటికి ఏ మొహం పెట్టుకుని వెళ్తాడు. మూడుసంవత్సరాలయింది శ్యామల్ని చూసి. ఎలావుందో. అయినా తనెందుకు చూడాలి. ఏం సంబంధం! శ్యామల—శ్యామల— అతని ఆలోచనలు వెనక్కి వెళ్లాయి.

* * *

సత్యమూర్తి, శ్యామల ఇరుగుపొరుగు యింటి పిల్లలు. శ్యామల నాన్న గుమాస్తాగా ప్రవేశించి గజిటెడ్ ఆఫీసర్‌గా రిటైర్డు అయి బాగా సంపాదించాడు. సత్యమూర్తి తండ్రి సెకండరీగ్రేడు టీచర్‌గా ప్రవేశించి బి. యి. డి గా మారి హెడ్‌మాష్టరు కాకుండానే మూడువేలు అప్పుచేసి ఆరువేల యిల్లును కుటుంబానికి వదిలి కన్నుమూశాడు.

శ్యామల తండ్రి రంగనాథంగారు కులం తక్కువ పిల్లను పెండ్లి చేసుకున్నారనే నిందతో దాయాదులు ఎవరూ ఆయనదగ్గర చేరలేదు. డబ్బు వచ్చిన తరువాత, నలుగురైదుగురు దాయాదులు దగ్గరకి వొచ్చినా త్రిప్పికొట్టాడు రంగనాథంగారు.

సత్యమూర్తి, శ్యామల కలిసి పెరిగారు. చిన్నతనంలో తల్లిని కోల్పోయిన శ్యామల్ని చాలా ఆదరంగా చూస్తూవుండేది జానకమ్మగారు. ఎక్కువ కాలం జానకమ్మగారు యింట్లోనే కాలం గడిపేది శ్యామల. రంగనాథంగారు అంతగా కూతురు విషయం పట్టించుకునేవారు కాదు. సత్యమూర్తి, శ్యామల కలిసి తిరిగేవారు, ఆడేవారు. సత్యమూర్తికి ఒకే నేస్తం శ్యామల. శ్యామలకి కొంచం నలతగా వుంటే బాధపడేవాడు సత్యమూర్తి. చదువులో సత్యమూర్తికన్నా రెండు క్లాసులు చిన్న అయినా మనసులో రెండు క్లాసులు మిన్న. హైస్కూల్లో చదువుతున్న రోజులలో ఒకరోజు సన్నగా వెన్నెల సన్నజాజి పందిరక్రింద కురుస్తున్నది. 'నీకు లేత ఆకు రంగుపూల పరికిణి బాగుంది.' అన్నాడు సత్యమూర్తి. 'నేను ఎలాగు వున్నాను?' అంది గర్వంగా శ్యామల. 'దేవతలా వున్నావు' అన్నాడు. 'అయితే భక్తుడు నన్ను ఆరాధించడేమిటి?' అంది నవ్వుతూ. 'కోరిన వరాలు యిస్తారా మరి దేవిగారు.'

'భక్తుడి అదృష్టం' యిద్దరు కలిసి నవ్వుకునేవారు. తరువాత వారి యిద్దరి మధ్యన అనేక రకాల సంభాషణలు జరిగేవిగాని ప్రేమ, పెండ్లి విషయాలు గురించి ప్రస్తావన వచ్చేదికాదు. బి. ఏ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు సత్యమూర్తి. అప్పుడు పి. యు. సి చదివేది శ్యామల. ఆ రోజులలో ఒకసారి వాళ్లిద్దరి మధ్య పెండ్లి సంభాషణ రావడానికి అవకాశం ఏర్పడింది. ఆ రోజున సత్యమూర్తి పెద్దక్కయ్య పెండ్లి. ఎవరో శ్యామల్ని అడుగుతున్నారు. 'నువ్వు ఎవరిని పెండ్లి చేసుకుంటావ్' అని. శ్యామల మేడమీదికి పరిగెత్తింది. సత్యమూర్తి ఆమెను వెంబడించి ప్రశ్నను రెట్టించాడు. 'నిన్ను' అంది కళ్లు మూసుకొని. 'వొద్దు శ్యామలా వద్దు నువ్వు అలా అనవద్దు ... నీవు చాలా తెలివైనదానవు...అందమైనదానివి...నీకు మంచి భవిష్యత్ వుంది. నావంటి అభాగ్యునితో—' సత్యమూర్తి నోటిని మూస్తూ అంది శ్యామల.

'ఏమిటా మాటలు ... నాకు కోపం వస్తుంది.'

'నిజం శ్యామలా...నువ్వు నన్ను శాసించు. దేవతలా పూజిస్తాను. స్నేహితురాలిగా మిగిలిపో. నన్ను మాత్రం పెళ్లి చేసుకోవద్దు.'

* * *

అతని ఆలోచనకు భంగం కలిగిస్తూ కారు వచ్చి సడెన్ బ్రేక్‌తో ఆగింది. ఉలిక్కిపడ్డాడు. ఫుట్‌పాత్ ఎక్కాడు.

'సత్యం' మృదుమధురంగా వినబడింది.

కారు వంక చూశాడు. 'సత్యమూర్తి' అంటూ తిరిగి పిలిచింది. సత్యమూర్తి తప్పించుకోలేకపోయాడు. రోడ్డుమీద రభస అవడం యిష్టంలేదు, కారు డోర్ దగ్గరికి వొచ్చాడు.

'సత్యమూర్తి...సత్యమూర్తి...ఏమండి... సత్యమూర్తి...వీరు రామచంద్రరావుగారు... ఇంజనీర్, సౌత్ ఇండియాలో —ఖిలాయ్ నీకు తెలుసుగా...ఏమండి...ఈయన సువర్చలా... సత్యమూర్తి.' ఆమెకు మాటలు పెగలటం లేదు. రామచంద్రరావు శ్యామల బుజం తడుతూ 'మీరీ రోజు చాలా బలహీనంగా వున్నారు. ఎక్కువగా మాట్లాడకండి. సత్యమూర్తిగారు...లోపలికి రండి' అన్నాడు తన మామూలు ధోరణిలో.

'ఆయన రాలేరులెండి...మందులు కోసం తిరుగుతున్నారు...నిన్న సాయంకాలంనుండి... ఇప్పుడు 7-30 నిమిషాలయింది...వెళ్లు సత్యమూర్తి వెళ్ళు... రామచంద్రరావుగారికి పరిచయం చేయాలని పిలిచాను ... మీ అమ్మకి ఆరోగ్యం బాగుండలేదు...అన్నట్లు మరిచాను...సువర్చలకీ పుస్తకం యివ్వు... అడిగింది.'


మాటలు తుంచి తుంచి ఉపయోగించింది సత్యమూర్తి దగ్గరనుండి ఎటువంటి సమాధానం ఆశించకుండానే 'డ్రైవర్ కారు పోనియ్...ఇప్పటికి అలిసిపోయాను...' అంది శ్యామల, కారు కదిలింది. యాంత్రికంగా నెమ్మదిగా కదిలాడు. శ్యామల వాలకం ధోరణి చూస్తూవుంటే ఏదో కీడు శంకిస్తున్నాడు. పత్రిక విప్పాడు. లోపల అన్ని పదిరూపాయలనోట్లు. అనాలోచితంగా చదివాడు 'సృష్టిలో తియ్యనిది!—' 'శ్యామలా.. శ్యామలా...ఎందుకిలా వచ్చావు.. ఎందుకిలా వెళ్లిపోయావు...' అతని ఆలోచనలు మారాయి. దూరంగా బిచ్చగత్తె అరుస్తున్నది. 'తల్లిదండ్రిలేని పిల్లలండి.. కనికరించండి' గాఢంగా నిట్టూర్చి ముందుకు సాగాడు. రెప్పపాటులో కారుప్రమాదం తప్పిపోయింది. 'హే భగవాన్ రక్షించు.. నన్ను చంపకు...నా మీద ఆధారపడివున్న వాళ్లను నిరాశ్రయులను చేయకు—' నెమ్మదిగా రోడ్డు క్రాస్‌చేశాడు. అతను నడుస్తున్నాడు. కాని అతని మనసులో శ్యామల మెదలుతోంది. శ్యామల ఒకవేళ తనింటికి వెళ్లిందేమో...అక్కడ ఏమైనా...

* * *

శ్యామల వరండాలోకి వచ్చి అడిగింది.

'సత్యమూర్తిగారు ఉన్నారాండి—'

గుమ్మం దగ్గర నించున్న సువర్చల మాట్లాడలేదు.



'సత్యమూర్తి లేడాండీ—'

'లేరు—'

'సత్యం తమ్ముళ్ళు చెల్లెళ్ళు...అమ్మా...అక్కయ్యలు—అన్నయ్య—'

శ్యామల మాటలకి అడ్డువస్తూ చురుగ్గా అంది సువర్చల.

'అందరు నిద్రపోతున్నారు. వాళ్లను యిప్పుడు నిద్ర లేపడం అంత ఆరోగ్యకరమైన విషయంకాదు. మీ పేరు శ్యామలా —'

'అయితే మీ పేరు సువర్చల—అంతేనా—' అంటూ నవ్వింది.

'ఇంతకి సత్యమూర్తి ఎక్కడకు వెళ్లారో చెప్పారుకాదు-'

'మీ యింటికి వొచ్చిఉంటారని ఊహించాను-'

'నేను అలాగే బస్‌లో ఊహించాను. యింటికి వచ్చి మా నాన్నను అడిగాను సత్యమూర్తి వొచ్చాడా అని—ఆయన రాలేదని చెప్పాడు. నాకు భలే ఆశ్చర్యం వేసింది. సత్యమూర్తిని చూసి మూడు సంవత్సరాలు అయిందా?' అంటూ విచిత్రంగా కళ్లు త్రిప్పింది.

'చూడండి శ్యామలాదేవిగారు సత్యమూర్తి యిప్పుడు ముగ్గురు బిడ్డల తండ్రి... ఇప్పుడు సౌందర్య ఆరాధన! దేవతా—' ఆమె మాటలకి అడ్డువస్తూ చురుగ్గా అంది శ్యామల. 'ఏమిటి మీ ఉద్దేశ్యం—'

'దయ వుంచి బిగ్గరగా మాట్లాడకండి. మావారు మీరు స్నేహితులు కావచ్చును. ప్రేమించుకోవచ్చును. ప్రస్తుతం ఆయనకో భార్య వుంది. ముగ్గురు పిల్లలు వున్నారు. పెద్ద సంసారభారం వుంది. ఒక అవివాహిత స్నేహితురాలివల్ల సత్యమూర్తిగారి కుటుంబం వినాశనం అయిందనే నింద-'

'మీరు మాట్లాడే ధోరణి అర్థంకావడం లేదు.'

'నేను అంతా చెప్తాను వినండి...మా వారు మిమ్మల్ని వివాహంచేసుకోలేకపోయారు. బి ఏ. మూడో సంవత్సరం చదువుతున్నప్పుడు వాళ్ల నాన్నగారు పోయారు. అప్పుడు మీరు వొచ్చారనుకుంటాను. తరువాత అప్పులవాళ్ల బాధ పడలేక నన్ను పెండ్లి చేసుకున్నారు. కాని ఎప్పుడూ ఏదో పోగొట్టుకున్నవాళ్లల్లా ఆలోచిస్తూ వుం వుంటారు-' సువర్చల సజలనయనాలతో

సశేషం

ఒక్కక్షణం ఆగి అంది.

'మీకు మావారికి ఉత్తరాలు సాగుతున్నాయి. అందరికి తెలిసిందే. దాంట్లో కుటుంబ విషయాలు మినహాయించి ఏవి వుండటంలేదు. స్త్రీ కుండే సహజమైన అసూయతో చెబుతున్నాను వినండి. ప్రతీ చిన్న విషయానికి మీ సలహా అడగడం నాకు యిష్టంలేదు — పైగా. మీరూ; మావారు యుక్తవయసులో వున్నారు—ఎప్పుడైనా—' తలవంచేసింది సువర్చల.

ఆ తీవ్రశరాఘాతాన్ని తట్టుకోలేక పోయింది శ్యామల.

మౌనంగా మునిపంటితో పెదవుల్ని కొరుక్కుంది.

'ఏమి అనుకోకండి...మానవుడు ప్రకృతికి బానిస...క్షమించండి నా దొక ప్రార్థన. దయచేసి మీరు త్వరలో వివాహం చేసుకోండి...దానివల్ల ఆయనకి కొంచం మన శాంతి కలుగుతుంది. తాను వివాహం చేసుకోకపోవడంవల్ల శ్యామల వివాహంపట్ల విముఖతను వ్యక్తపరుస్తోంది, అని అనుకుంటున్నారు—'

'సువర్చలాదేవిగారు మీ మనసులో బాధ అంతా చెప్పేశారు. కాని సత్యమూర్తి అలా కాదు.. తన మనసులోని బాధను ఎవరికీ త్వరగా చెప్పడు. అది ఏ కొద్ది మందికో చెప్తాడు...సరే...మీకో శుభవార్త. నేను పెండ్లి చేసుకోబోయేవరుడు రేపు ఉదయం వొస్తారు. యిద్దరం కలిసి వస్తాము...అమ్మగారికి ఎలా వుంది—'

'డాక్టర్ ఇంజక్షన్ యిచ్చింది...ఇప్పుడే పడుకున్నారు—'

'మీరు మాత్రం అవివాహితగా సత్యమూర్తికి కనబడకండి—' అంది సువర్చల.

'నేను కనబడను...కనబడను...' అంటూ వెళ్లిపోయింది శ్యామల.

* * *

మేడమీద పిట్ట గోడదగ్గర నించున్న శ్యామల దగ్గరికి వెళ్లి బుజంమీద చేయివేసి రంగనాథంగారు అన్నారు.

'రామచంద్రరావు వెళ్లిపోయాడు—'

'నాకు తెలుసునాన్నా—' అందామె నిర్లిప్తంగా.

'పోరెన్ వెళ్లి వచ్చాడు...చదువు సంస్కారం వుంది అనుకున్నాను! ప్రొద్దున్న స్టేషన్‌లో ఏమైనా జరిగిందా అమ్మా-'

'లేదు నాన్నా...ఆయన్ని డ్రైవరో చూపించాడు. నేను నమస్కారం పెట్టి... 'మా నాన్నగారు పూజలో వున్నారు—రిసీవ్ చేసుకోడానికి రాలేకపోయారు.' అన్నాను. 'ఫరవాలేదు లెండి' అన్నారు. తరువాత కాలేజి కబుర్లు ... అవీ చెప్పుకున్నాము. అంతలో సత్యమూర్తి కనబడ్డాడు. పిలవ కూడదు అనుకున్నాను...నిన్న సాయంకాలం యింటిదగ్గరనుండి బయలుదేరాడట:— 'సంగతి ఏమిటో తెలుసుకోవాలను కున్నాను. తెలుసుకోలేకపోయాను.'

'తరువాత నాకు తెలుసమ్మా...ముందు నన్ను ఏమిఅడిగాడో తెలుసా సత్యమూర్తికి మీ అమ్మాయికి గల సంబంధం ఏమిటి? ఎంతకాలంనుండి మీ అమ్మాయి సత్యమూర్తికి డబ్బు యిస్తున్నది...'అని ఏవేవో అడిగాడు...అప్పుడు నాకు వొళ్ళుమండి. ఆయన మాటలకి అడ్డు వస్తూ అంది 'ఇవన్నీ ఇప్పుడెందుకు నాన్నా...జానకమ్మగారికి ఎలా వుందో—డాక్టర్ కృష్ణవేణికి ఫోన్ చేశాను...వాళ్లింటికి వెళ్లి ట్రీట్‌మెంట్‌చేసి ఫోన్ చేయమన్నాను'

'పిచ్చితల్లీ...' అంటూ ఆమె తలనిమిరారు రంగనాథంగారు. అంతలో ఫోన్ మ్రోగింది.

రిసీవర్ అందుకుంది శ్యామల. ఆమె మొహం వెలవెలపోయింది.

'నాన్నా...నాన్నా...' అందామె బిగ్గరగా.

'షి వజ్ డెడ్... రాత్రే ఆమె ప్రాణం పోయిందట.'

'పోదాం పదమ్మా...' అన్నారు రంగనాథంగారు.

'నేను రాను. నువ్వు వెళ్ళు నాన్నా.'

'ఆదేమిటమ్మా'

'అవును నాన్నా...నాకు ఢిల్లీలో ఉద్యోగం వచ్చింది వెళ్లాలి.'

'తండ్రిదగ్గర ఎందుకమ్మా అబద్ధాలు. నువ్విప్పుడు రాక తప్పదు సత్యమూర్తి నువ్వు లేకపోతే—'

'నాన్నా—' అందామె బిగ్గరగా అనాలోచితంగా. ●


Jayadev
ఏరేయ్-చెంచయ్యా ఇంకో టేపు పట్రా - రెండూ ముడేసి కొలిస్తే గాని సరిపోయేట్టు లేదు !!
ఆ గుడ్డ నాకైతే రెండు స్లాకులొస్తాయి! నీకు ఒక జాకెట్టైనా వచ్చేది! నేంకుట్టిచ్చుకోనామరి!
చిట్టీ- యీ ధియేటరుకే పోదాం — ఇక్కడైతే సీట్లు పెద్దవి!
రిక్షా వస్తావా?
మీకైతే రాను!
పై అంతస్తు కూడా అద్దెకివ్వడానికే — కాని మీకు మాత్రం కింద పోర్షనే యిస్తాం
ఇదిగో కంట్రాక్టరూ, ఫౌండేషన్ గట్టిదేనా, గృహప్రవేశం చెయ్యొచ్చా!?
Jayadev

పశ్చాత్తాపమ్

అబ్బూరి విశ్వేశ్వరరావు



మాలతి క్లాసురూంలోంచి బైటికి వచ్చింది. సుమారు నాలుగున్నర అయి వుంటుందేమో. సన్నగా తుంపరపడుతూనే వున్నది. బాగా ముసురు పట్టి వుంది. గ్రౌండు అంతా బురదమయం. జాగ్రత్తగా అడుగులు వేస్తూ స్టూడెంట్సు అంతా గేటు దగ్గరకి చేరుకుంటున్నారు. పొద్దున్నమంచి క్లాసులో కూర్చుని విసిగిపోయిన ముఖాలకి ఉత్సాహాన్ని కోటా కొట్టి కబుర్లు చెప్పుకుంటూ బయటకు వెళుతున్నారు. గుమ్మం దగ్గర కార్లు, రిక్షాలు ఎదురు చూస్తున్నాయి.

మాలతి గేటుదగ్గరకు వచ్చి చూసింది. వాడుక రిక్షావాడు రంగయ్య ఆవేళ బండి తీసుకురాలేదు. విసుగ్గా వున్న మాలతికి రిక్షా కనిపించక పోయేసరికి కోపం వచ్చింది. పొద్దున్నేకదా వెధవకి నెల వాడుక డబ్బు ఇచ్చింది. ఇప్పుడు నడిచి వెళ్లాలంటే వర్షం. పోనీ కాసేపు ఆగుదామంటే ఇక తరువాత రిక్షాలు అసలు దొరకవు.

తన వాలకం కనిపెట్టినట్టున్నాడు. నెమ్మదిగా దగ్గరకి చేరాడొక రిక్షావాడు. 'ఏమమ్మా! రిక్షా కట్టమంటారా! ఈ వేళ రంగయ్యరాడు లెండి.'

'రంగయ్యకు ఏమయింది?'

'వాడా! వాడికి ఏవరాతుంది? తాగి తందనాలు తొక్కుతుంటే పోలీసులు పట్టి కెళ్లి పోయారు.'

రంగయ్య కొంచెం వయసు మీరిన వాడే. చూడ్డానికి తాగేవాడిలాగా కని పించడే!

'ఎక్కండమ్మా! ఆలశ్యం అయి పోతుంది.'

ఆలోచించింది మాలతి. ఇంకాసేపు ఆగితే ఇంకా ఎక్కువ డబ్బు అడుగుతారు. రిక్షాలు దొరకవు కూడాను. 'సరే పద', రిక్షా ఎక్కింది మాలతి.

* * *

రిక్షా పోతోంది మువ్వలు శబ్దం చేసుకుంటూ. నీళ్లలోంచి రిక్షాపోతోంటే విచిత్రమైన శబ్దం వస్తోంది. మాలతి మనస్సు చెదిరింది. ఎందుకో 'తాగుడు' అనే సరికి తన మనస్సు అలాగే నీరసమయి పోతోంది. రంగయ్య తాగుతాడని ఈ రిక్షావాడు ఇదివరకే చెప్పాడు. వాడు రెండు రూపాయలు తక్కువకి వాడుకగా రిక్షా తెస్తానంటే వాడినే పెట్టు కున్నారు. ఆ రోజు వీడు చెప్పాడు రంగయ్య తాగుతాడని, సరిగ్గా రిక్షా వేళకి తేడనీ...పొద్దున్నేగా డబ్బు ఇచ్చింది. వెళ్లి తాగినట్లున్నాడు. వాడికి వచ్చే నాలుగురాళ్లలో మూడు రాళ్లు తాగితే, వాడికీ, వాడి పిల్లలకీ తినడనికి ఏం మిగులుతుంది?

రంగయ్యకి పెద్ద సంసారం, కథల్లో లాగా రోగిష్టి భార్య ఉన్నట్లు తనతో ఒకసారి కష్టాలు వెళ్లబోసుకున్నాడు.

కొడుకులు చదువులేక తిరుగుతూ వుంటారట. తను సంపాదించి తీసుకెళితేనే ఆ రోజు ఇంట్లో బియ్యం ఉడకడం. కొడుకులు ఎదిగినా వానికి కొంగారు. ఇన్ని కష్టాల్లోవున్నవాడికి తాగుడుకూడానా! అయినా ఎవరో అన్నట్లు, కష్టాలు ఎక్కువవున్నవాళ్ళు, డబ్బు ఎక్కువ వున్నావాళ్లేగా తాగేది! నిజానికి అంతే, బాగా డబ్బున్నవాడు, అసలు డబ్బులేక కష్టాలుపడేవాళ్లు మాత్రమే తాగేది! ఎక్కడో, ఒకటీ అరా తప్పు. అయితే ఒకడు కల్లుతాగితే ఇంకోడు బ్రాందీ తాగుతాడు. పోనీ రంగయ్యతాగి ఇంట్లో పడుండకూడదూ, అల్లరి, రోడ్డుమీద గోల, పోలీసులు, కేసు, జైలు ... అసహ్యం వేసింది మాలతికి. తాగేవాళ్లని చూస్తే చాలా ఏహ్యభావం కలుగుతుంది తనకి. రంగయ్య అంటే పూర్వం వున్న జాలి ఇప్పుడులేదు. ఇదివరకు వాడు ఒక బీద రిక్షావాడు. ఇప్పుడు వాడు ఒక తాగుబోతు.

సంధ్యకీ తనకీ ఎప్పుడూ ఈ విషయం మీదనే పోట్లాట వస్తుంది. 'తాగితే పెద్ద తప్పేమిటి! ఆ లెక్కకొస్తే అసలు హైదరాబాద్‌లో ప్రొహిబిషన్ లేదు తెలుసా!' పైగా అంటుంది! 'వెస్టర్న్ కంట్రీస్‌లో ఆడవాళ్లుకూడ తాగుతారు. నీవు మొగవాళ్ళు తాగితేనే ఇంత గోలచేస్తున్నావ్...'

తనకి ఒళ్ళుమండి వెంటనే అంది, 'నీవూవెళ్లి ఒకముంత పుచ్చుకొనిరా...'

అదిమాత్రం నవ్వుతూనే అన్నా ఆ మాటలు తను మర్చిపోలేదు. 'ఇంత కబుర్లు చెబుతున్నావ్! చూడవే! నీ మొగుడు ఎలాటివాడు వస్తాడో. ఇరవై నాలుగు గంటలు డోసుపీడే వుండకపోతే చూడు. అయినా తాగనిమొగాడు ఎవడే అసలు. కొంచెం హెచ్చుతగ్గులు తప్ప...'

'పిడిశావులే కబుర్లు, ఎవడైనా తాగుతాడని అనుమానం కలిగినా వాడిని అసలు చూడడనికే రానివ్వను...'

అది అంటుంది: 'మ్యారేజెస్ ఆర్ మేడిన్ హెవెన్. అంటే వివాహాలు స్వర్గంలోనే అయిపోతాయిట. తాగేవాడు తాగేవాడులాగా కనపడతాడా? లేకపోతే ఏమండీ! నాను తాగుడు అలవాటువుంది. మీరూ అలవాటు చేసుకోగలిగితేనే చేసుకోండి అంటాడా! అంతచెప్తున్నావ్! పెళ్లి అయ్యాక నీ వాడుడికి సారాయము మొదలగు మత్తుపదార్థములు అలవడితే...'

తనకి ఒళ్లుమండింది. 'సంతోషించాం నీ పదజాలానికి. నాసంగతి ఏమైనా నేను భరిస్తానుగానీ, నీకొక విన్నపమిహా... ఒక చక్కని బార్ ప్రొప్రయిటర్ని పెళ్లి చేసుకోవే! ఇద్దరూ తిండీతిప్పలూ మానేసి హాయిగా తాగుతూవుండొచ్చు.'

ఆలోచనా పరిధినుంచి అకస్మాత్తుగా బయటకువచ్చింది మాలతి. రిక్షా మెయిన్ రోడ్‌మీదనుంచి పోతోంది. సెంటర్‌కి కుడి పక్కగా జనం చేరివున్నారు. ఏదో అందరూ మాట్లాడుకుంటున్నారు. పోలీసు వాళ్లు ఇద్దరు ఒకడ్ని లాక్కెళుతున్నారు. వాడు మొండికేస్తున్నాడు. 'ఆ! ఏంలేదు. ఎవడో తాగినట్లున్నాడు. అదీగోల' దారినపోయే ఆయన ఇంకో ఆసామీతో అన్నమాటలు మాలతి చెవిలోకి చొచ్చుకుపోయాయి.

మాలతికి ఒళ్లు గగుర్పొడిచింది. ఏమిటో ఇవాళ లేచినప్పటివేళ. ఎక్కడ చూసినా తాగుడు. ప్రస్తుతం రోజులని కాలోలు. కుడిపక్క 'ఇచ్చట పర్మిట్లపై బ్రాందీ అమ్మబడును.' అని బోర్డు కనిపించింది మాలతికి. కొన్నిరోజులుపోతే తప్పకుండా దొంగతనాలకీ, హత్య చేయడానికి లైసెన్సు ఇస్తారు. అన్నట్టు, నాగరికత పరవాష్ఠ చేరుకున్నట్లు లేకపోతే ప్రొహిబిటెడ్ ఏరియాస్‌లో పర్మిట్లు, కల్లుముంతలు. తను ప్రైమ్ మినిస్టర్ అయితే బాగుండును. తాగిన వాళ్లకి కాపిటల్ పనిష్మెంట్. అంతే కాదు మొత్తం ఇండియాలో అన్ని డిక్షనరీస్‌నుంచి బ్రాందీ, విస్కీలాటి మాటలు తీసేయించాలి.

ఇల్లుదగ్గర పడింది. సరిగ్గా గేటు ముందర ఆపాడు రిక్షావాడు. డబ్బులిచ్చి లోపలికి వెళ్లబోయింది. ఇంతలోకే వాడే అన్నాడు. 'అమ్మా! రేపటినుంచి నన్ను రిక్షా తెమ్మంటారా!' ఇక తనకి ఆ తాగుబోతు వెధవ రిక్షా ఎందుకు. 'తీసుకురా! సరిగ్గా తొమ్మిదిన్నరకి వచ్చేయాలి!' 'సరేనండమ్మా' హుషారుగా వెళ్లిపోయాడు. వాడు. మనస్సును ఆలోచననించి మార్చింది మాలతి.

* * *

బయట ఇంకా సన్నగా చినుకులు పడుతున్నాయి. కప్పలు విచిత్రంగా అరుస్తున్నాయి. చల్లటిగాలి వీస్తోంది కిటికీలోంచి. బాదంచెట్టుమీద పక్షి రెక్కలాడిస్తోంది మధ్య మధ్యన. టేబిల్ లాంప్‌చుట్టూ రెండో మూడో దీపం పురుగులు తిరుగుతున్నాయి. మనస్సు ప్రశాంతంగావుంది మాలతికి. సాయంత్రపు ఆలోచనల్నించి దూరంగాపోయింది మనస్సు. చేతిలో వున్న ఇంగ్లీషునవల 'ది గుడ్ ఎర్త్' ఆవతలపెట్టి ఆవలించింది. హాల్లో ఇంకా లైట్ వెలుగుతోంది. హాల్లోకి వెళ్లింది మాలతి.

అన్నయ్య కుర్చీలో కూచుని ఏదో రాసుకుంటున్నాడు. నిశ్శబ్దంగా వుంది. అన్నయ్య తలెత్తి చూశాడు. 'ఇంకా నిద్రపోలేదా'-'లేదు! టైమ్ ఎంత యింది!' 'పదిన్నర అయివుంటుంది.' మళ్లీ రాసుకోడంలో నిమగ్నమైపోయాడు. ఐదునిమిషాలు కుర్చీలో కూర్చుంది మాలతి. ఎదురుగా టేబిల్ మీద లైఫ్ మాగజైను కనిపించింది. చక్కటి ఫొటోలు. 'ఎంత బాగుంది ఈ పెద్దపులి!' అనుకుంది మాలతి నెమ్మదిగా పేజీలు తిప్పుతూ. ఎడమ పక్క పెద్ద ఎడ్వర్టయిజుమెంట్. 'బ్లాక్ విస్కీ' ఆ బొమ్మలో ముగ్గురు ఆడవాళ్లు, ఒక యువకుడు మూడు గ్లాసుల్లో పోసుకుని తాగుతున్నారు ఒక పడవ మీద కూర్చుని. వాళ్ల ముఖాలలో ఆనందం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. దీని విషయం తను సాయంత్రం అల్లా తల పగలకొట్టుకుంది. మళ్లీ మొదలు.

ప్లాటినమ్

ఎందుకింత భయం తనకి. ఒళ్ళు గగుర్పొడిచింది. ఒక తాగినవాడు తన చిన్నతనంలో వీధి చివర్న వుంటున్న తమ మేష్టారును ఏం చేస్తున్నాడో తెలియక కత్తి పెట్టి పొడిచేశాడు. తన కాబోయే మొగుడు...ఆ వర్షం, ఆ చలిగాలీ, ఇప్పుడు విసుగని పిస్తున్నాయి మాలతికి.

'ఏమిటి అది! అంత దీక్షగా చూస్తున్నావ్!' అన్నయ్య ప్రశ్నతో తలెత్తి చూసింది మాలతి. తొంగి చూశాడు.

'ఓహ్! ఇదా! బొమ్మ చూస్తే ఏముంది. దాని రుచి చూడాలి. అప్పుడు తెలుస్తుంది. ఇలాంటప్పుడు రెండు పెగ్గులుంటే...ఓహ్!...' కోరు చప్పరించుకున్నాడు. 'ఛీ! ఛీ'

'ఛీ?! ఇప్పుడలానే అంటావ్ లే! ఒకసారి రుచిచూస్తే ... మళ్లీ వదిలి పెడతావేమిటి నువ్వు!'

మతిపోయింది మాలతికి. రుచి చూడటట తను కూడా! వాడి మీద తనకి ఎంత హై ఒపీనియన్ ఉండేది! అయితే వాడూ తాగుతాడన్నమాట. సంధ్య చెప్పింది నిజమేనేమో! అయితే అన్నయ్యకి రంగయ్యకి తేడా ఏమిటి! సంధ్య అయితే తప్పకుండా అంటుంది 'ఒకడు నాటు సారా, ఒకడు స్కాచ్ విస్కీ' అని.

టేబిల్ లైట్ ఆర్పి, నైట్ లైట్ వేసి వచ్చి పక్కమీద పడుకుంది మాలతి. నిద్రపట్టటం లేదు. కళ్లుమూసుకుంటే రంగయ్య, అతనిభార్య పిల్లలూ, పోలీసులు, స్కాచ్ విస్కీ ఎడ్వర్టైజుమెంట్ గుర్తుకొస్తున్నాయి. భోరున ఏడవాలనిపించింది మాలతికి.


తనకి చిన్నప్పట్నించి తాగడంటే భయం. తమ వీధిచివర మేష్టారుని ఒక తాగుబోతు ఉత్తి పుణ్యానికి చంపేశాడు. తమ పక్కింట్లో ఒక ఫారెస్టు రేంజర్ వుండేవాడు. ఆయనను అంత ఎంతో పెద్దమనిషి అనేవారు. ఆఫీసునుంచి ఇంటికి రాగానే ఆయన పెద్దపులి అయేవాడు. ముందర రాగానే ఇంట్లో అందరితో బాగానే వుండేవాడు. బీరువాలోంచి సీసా తీసి తాగేవాడు. అంతే...యముడే మనిషి. భార్యని గొడ్డుని బాదినట్టు బాదేవాడు. డబ్బు లివ్వమని వేధించేవాడు. రాను రాను ఇంట్లో అసలు డబ్బులు ఇచ్చేవాడు కాదు. ఇంట్లో తినడానికి వుండేదికాదు. పిల్లల్నీ బాదేవాడు. ఈ బాధలు పడలేక ఆ మహా ఇల్లాలు తాడూ—దూలం వెతుక్కుంది. పిల్లలు వీధిన పడిపోయారు. తరువాత అతని వుద్యోగం పోయింది. ఎటుపోయాడో తెలియదు.

తనను చూడడానికి ఎల్లుండి ఎవరో వస్తున్నారు. అతను ఎం.బి.బి.యస్. పేరు చంద్రశేఖర్. చంద్రుడనిపిస్తున్నా మచ్చ వుంటుందిగాని అతనికి లేదట. సరే అది ఎక్స్టర్నల్ మరి గుణగణాలు. ఫేస్ ఈస్ ది ఇండెక్స్ ఆఫ్ మాన్ అనేది కొంచెం తప్పే. పూర్తిగా ఎవడి గుణగణాలు అంచనావేయడం సాధ్యం కానిపని. ముఖ్యంగా ఎందుకంటే ఆ రేంజరు. ఎంతో సాధువుగా వుండేవాడు చూడటానికి. ఎవరైనా ఆయన తాగుతాడని చెబితే నవ్వుతారు తప్పకుండా! కానీ అందరూ చెప్పడం ఆ చంద్రశేఖరుడు అతనికి సిగరెట్టు కూడా కాల్చేవాడిలా లేడని. అలా అయితే అతనికి తప్పకుండా తాగేవాళ్లంటే తనలాగా అసహ్యం అయివుంటుంది. తన తెలివితేటలు వుపయోగించి ఆయనకు వాటిమీద మనస్సు పోకుండా జాగ్రత్తగా చూడాలి. కలత మనస్సుతోనే నిద్రపోయింది మాలతి.

* * *

ఆరోజు మాలతి కాలేజీకి వెళ్లలేదు. పొద్దున్నే సంధ్యకూడా వచ్చింది. తలంటి పోసుకుంది మాలతి. సింపుల్గా అలంకరించుకుంది సంధ్య ఏవో ఛలోక్తులు విసురుతూనేవుంది. తను అవన్నీ పట్టించుకోవటం లేదు. చూడడానికి ఇంకో గంటలో వస్తారని ఫోన్ చేశారు. ఇంట్లో అంతా హడావుడిగా వున్నారు.

పదకొండు గంటలకి వచ్చారు వాళ్ళు. అతనూ, తల్లీ, తండ్రీ వచ్చారు. మాలతి హాల్లోకి వెళ్లింది నెమ్మదిగా. అతనితోటి అన్నయ్య ఏదో మాట్లాడుతున్నాడు. ఇద్దరూ నవ్వుకుంటున్నారు. మాలతి తలెత్తి చూసింది. బుద్ధిమంతుడిలాగానే వున్నాడు. నిజంగానే


జలుబులు, ఫ్లూలా ?
2 అనాసిన్
చప్పున తగ్గిస్తుంది
జలుబులు మీకు చాలా కష్టం కలిగించవచ్చు. ముక్కు నుండి ఒకటే నీరు కారుతుంటుంది. తుమ్ముల మీద తుమ్ములు వస్తాయి. మీ శరీరమంతా నొప్పితో సలుగుతుంటుంది. మీరు దేనిమీద ధ్యాసం నిలుపలేకపోవచ్చు. వెంటనే 2 అనాసిన్ తీసుకోండి. ఎంత వేగంగా, 4 విధాలుగ అవి పని చేస్తాయో చూడండి.
1. అనాసిన్ జలుబులు, ఫ్లూలవల్ల కలుగు కష్టము నివారిస్తుంది—చప్పున
2. అనాసిన్ అలసటను తీసివేస్తుంది—చప్పున
3. అనాసిన్ ఉదాసీనతను పారద్రోలుతుంది—చప్పున
4. అనాసిన్ నరాల బిగువును సడలిస్తుంది—చప్పున
ఇందుకు కారణం, డాక్టరిచ్చిన ప్రిస్క్రిప్షనువలె అనాసిన్‌లో ఔషధాలు కలిసి ఉన్నాయి. భారతదేశంలో ఇతర బాధోపశమనకారులకన్నా అనాసిన్‌నే ప్రజలు ఎక్కువ వాడుతున్నారంటే అందుకు ఆశ్చర్యపడవలసింది యేమీలేదు.
ఈసారి జలుబు చేసిన వెంటనే అనాసిన్ తీసుకోండి. అనాసిన్ తలనొప్పి, పంటినొప్పి ఒళ్లునొప్పుల నుండి కూడా నివారణనిస్తుంది. అనాసిన్ దగ్గర ఉంచుకోండి.
అనాసిన్ కావాలని పట్టుపట్టండి.
అనాసిన్
చాలా మంచిది ఎందుకంటే
అది 4 విధాలుగ పనిచేస్తుంది
ANACIN
ANACIN
GEOFFREY MANNERS & CO. LTD.

రచయితలకు మనవి

మా కార్యాలయం చేరే ప్రతిరచనతోనూ దానిరచయిత గాని, రచయిత్రిగాని అది తమ స్వంతరచనేననీ, దేనికీ అనుకరణ కాదనీ హామీ వ్రాసి పంపాలి. ఇటువంటి హామీలేని రచనలను ప్రచురణకి స్వీకరించలేము.

సంపాదకుడు
ఆంధ్రసచిత్రవారపత్రిక

ప్లాటినమ్

చంద్రుడికి వున్న మచ్చ గూడా లేదు. ఏవో ప్రశ్నలు వేశాడు. యాంత్రికంగా జవాబు చెప్పింది మాలతి. అడుగులో అడుగువేసుకుంటూ లోపలికి వెళ్లిపోయింది.

ఆ రోజల్లా అతని గురించే ఆలోచించింది మాలతి. అందంగానే వున్నాడు. మంచి ఉద్యోగంలో వున్నాడు. బొచ్చు కుక్క వుందో లేదో గానీ బ్యూక్ కారు మాత్రం వుందట. మొహం చూస్తుంటే చాలా అమాయకుడిలా వున్నాడు. తను అనుమానించిన దురలవాట్లు ఏమీ అతనికి లేవు. తను ఎందుకు దృఢంగా అనుకుంటుందో కాని, అది మాత్రం నిజం.

* * *

అందమైన కలలాగా జరిగిపోయింది మాలతి పెళ్లి. అనుకున్నన్ని రోజులు పట్టలేదు. మాలతి, అతను బయలుదేరారు. కారులో కూర్చున్నారు ఇద్దరూ. కొబ్బరికాయ కొట్టాక కారు బయలుదేరింది.

సిమెంటురోడ్డు మీద బాణంలా దూసుకుపోతోంది కారు. పచ్చటి పైరు మీద నుంచి గాలి వీస్తోంది. మబ్బు మబ్బుగా వుంది వాతావరణం. మాలతి ఆనందంతో మునకలు వేస్తోంది.

ఏదో శబ్దం అయితే ఇటు తిరిగి చూసింది మాలతి. అతను అగ్గిపుల్ల గీస్తున్నాడు. మాలతి కొద్దిగా ఆశ్చర్యపడింది. 'ఇతే తననుకున్నట్లు పర్‌ఫెక్టు కాదన్నమాట. సిగరెట్లు కాలుస్తాడు. ఇంతటితో అయితే చాలు అనుకుంది' తనకి సిగరెట్ పొగ గిట్టదు. మాలతి పొడిగా అడిగింది 'మీరు సిగరెట్లు కాలుస్తారా!'

'హహ్హాహ్హా' అని నవ్వాడతను. సినిమాలో కీచకుడి నవ్వులా వుంది ఆ నవ్వు.' 'మీరు హత్యలు చేస్తారా అని అడిగినట్లు అడుగుతావేం! ఇంకా నయం—మీరు మంచినీళ్లు తాగుతారా అని అడగక పోయావు?'

అతని మాటల్లోని వెటకారానికి బిత్తరపోయింది తను. ఏమన్నదనీ తను?

'ఏం! ఎందుకలా అడిగావ్!'

'నాకు సిగరెట్ పొగ పడదు'

'అలవాటు చేసుకో. నన్ను చేసుకున్నందుకు' అదేదో జోక్‌లా నవ్వాడు అతను. 'ఒకటి వెలిగిస్తావేమిటే! అయినా ఈ కాలంలో సిగరెట్‌పొగ పడకపోవడమేమిటి! సిగరెట్టు తాగనివాడు, అప్పుడప్పుడు డోస్ లేనివాడూ వుంటాడా ఎక్కడన్నా!' డోస్ అని విన్న మాలతికి నోటివెంట మాట రాలేదు.

'అయితే అయ్యగారు మందువారన్న మాట!' మాలతి గుండె మెదడు పని చెయ్యడం మానేశాయనే చెప్పచ్చు.

* * *

కాలండర్‌లో రెండు కాయితాలు మారాయి. బరువైన కాలచక్రం తన బరువంతా మాలతిమీదే మోపింది. ఒక హద్దువరకు మానవుడు ఒకటి జరగకూడదనుకుంటాడు. ఆ హద్దు సమీపిస్తే, ఆహద్దు దాటకుండావుంటే బాగుండుననుకుంటాడు. మాలతి విషయంలో ఇదే జరిగింది.

ఇప్పుడు అతను ఇంట్లో ముందరగదిలో పేకాడుతున్నాడు. ఆఫీసుకి ఎప్పుడూ వెళ్లినట్లు కనిపించడు. బ్యూక్‌కారు ఏమయిందో! వాళ్లు 'కాలాతీత వ్యక్తులు.' కాలానికి వాళ్లకి సంబంధం లేదు. వాళ్లకి గడియారాలతో పనిలేదు. తాగాలనిపిస్తే తాగడం, తినాలనిపిస్తే తినడం, కళ్లుమూతలుపడితే నిద్రపోడం.

వెనుకగదిలో నీరసంగా పడుకునివుంది మాలతి. ముందుగదిలోంచి పకపకలు వినిపిస్తున్నాయి. కేకలు, సోడ శబ్దాలు, పేక కలిపిన శబ్దం—ఆమె గుండెను ముక్కలు చేస్తున్నాయి. ఏదైతే జరుగకూడదనుకుందో,—'ఆఖరికి కలలోగూడా,'— అదే జరిగింది. కళ్లుమూసుకుంది మాలతి.

'ఏమిటా మొద్దునిద్ర! ఒంటిగంటన్నా కాకుండా' అతను ఎప్పుడు లోపలికి వచ్చాడో మరి. ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది.

'ఏమిటో పడుకుంటే నిద్రవచ్చేసింది!' భోజనానికి పదండి. వంటింట్లోకి దారితీసింది మాలతి.

'ఆ! ఇప్పుడెకొకటే తక్కువ. ఉసురోమంటూ పెట్టకపోతే ఏంలే! ఈపూట

తినినంతమాత్రాన నేనేం చచ్చిపోను. చచ్చినా ఈ పతివ్రత అన్నంపెట్టక మాడ్చి చంపిందని ఎవరూ అనరు.'

కేకలు వేశాడు అతను.

దుఃఖం వచ్చింది మాలతికి. ఇవాళ డోస్ ఎక్కువ పడింది. 'అయినా ఆపేక, ఆ తాగుడూ ఎందుకండీ' రుద్ధకంఠంతో ప్రశ్నించింది.

'తాగుడా! అదేమిటేవ్! గవర్నమెంటు వాళ్ళే నన్ను పట్టుకోరు. నా గొప్పని గుర్తించి నాకు పర్మిట్ ఇచ్చారే! మధ్య నీ వెవరివి? అయినా అర్ధరాత్రి ఏమిటే శోకాలు! నేనేదో నిన్ను కొట్టి చంపుతున్నట్టు...'

'అయినా అదొకటే తక్కువ. నానా లంచే కొట్టండి...' విసురుగా అంది మాలతి.

'నేను తాగితే నీకేం మధ్య ?' భర్త తాగితే భార్యకేమిటాదా! ఏమిటితని మాటలు! 'ఈసారి నా విషయంలో కలుగ చేసుకొన్నావంటే......' చేతిలో పేపరు వెయిట్ పైకి ఎత్తాడు.

* * *

ఉలిక్కిపడి లేచింది మాలతి. తను తన మంచంమీద...'కల' ఎంత భయంకరమైన కల...రాత్రి అలా ఆలోచించడం వల్లనే అలా వచ్చింది.

స్నానంచేసి భోజనంచేసి కాలేజీకి బయలుదేరింది మాలతి. కొత్త రిక్షా వాడు వేళకిముందే రిక్షా తీసుకొచ్చాడు.

ఇంకా లెక్చరర్ రాలేదు. స్టూడెంట్సంతా కబుర్లు చెప్పుకుంటున్నారు. సంధ్య పక్కన వెనకబెంచీలో కూర్చుంది మాలతి. సంధ్యకి తన కలంతా చెప్పింది. అంతా విని నవ్వింది సంధ్య. 'ఇంత భయం దేనికే! ఇలాగే భయపడుతూవుండు. అయినా తెల్లవారుజామునవచ్చిన కలలు...' చెవులు మూసుకుంది మాలతి. కలలోనే భరించలేకపోయింది. నిజంగా అలాటి వాడువస్తే...రానీ! తనకేం ! బియస్సీ ప్యాసవుతోంది. డిగ్రీవుంటుంది. డైవోర్సు ఇచ్చేసి హాయిగా బతుకుతుంది. లెక్చరర్ రావడంతో ఆలోచన నిలిచిపోయింది.

* *

మూడు వేసవులు గడిచిపోయాయి. బాగా వడగాలి వీస్తోంది ఆరోజు. మధ్యాహ్నం మూడయివుంటుందేమో ! ఆవూళ్ళో అది ఒక కొత్తకాలనీ. ఇళ్ళన్నీ కొత్తగా కట్టారు. అన్నీ చక్కటి డాబాలే. ఇంకా కొన్ని కడుతున్నారు. ఆ ఇళ్ళల్లో అన్నింటిలోకీ హుందాగా వుంది ఒక పచ్చ మేడ. ముందుకి ఎయిర్ కండిషనర్ కనిపిస్తోంది. ఇంటిముందు పూలమొక్కలున్నాయి. పెద్ద తలుపులగేట్లు రెండు వున్నాయి. పోర్టికోలో ఒక చిన్నకారు వుంది. ఆ ఇంటిముందే రిక్షా దిగింది సంధ్య.

గేటు దగ్గర నేమ్‌ప్లేట్ మీద బంగారు రంగు అక్షరాలతో డాక్టర్ చంద్రశేఖర్ అని వుంది. లోపల కిటికీ లోంచి చూసింది మాలతి సంధ్యని. 'హల్లో సంధ్యా! ఏమే! ఇంత వెన్నెట్లో వచ్చావ్! ఇంటికీ ఫోన్ చేస్తే కారు పంపించే దాన్నిగా! అసలే ఒకకారు ఊరికినే పడుంది.'

'లోపలికి రానీయవే! కాసిని మంచి నీళ్ళివ్వు.'

'మంచినీళ్ళేం ఖర్మ! డ్రింకే ఇస్తాలే' గబగబా లోపలికి వెళ్ళి రెండు నిమిషాల్లో వచ్చింది మాలతి.

డ్రింక్ తాగి గ్లాసు బల్లమీద పెట్టింది సంధ్య. 'చల్లగాలేదు కదూ! ఫ్రిజిడైర్‌లో బాగా చల్లబడటంలేదు. అయినా మా వారు ఇంకో ఫ్రిజిడైర్‌కి ఆర్డర్ ఇచ్చారు.'

మాలతిలో మార్పు వచ్చింది. ఇదివరకటిలా ముద్దరాలు కాదు. వసపోసిన పిట్టలాగా వాగుతోంది. ఎంతసేపూ వాళ్ళాయన సంగతులు. ఆయన ఏఏదేశాలు చూశారో, ఏ ఏ ఫర్నిచర్ ఎంతకు కొన్నారో, ఇంకా ఎన్నింటికి 'ఆర్డర్' ఇచ్చారో, ఏఏ బహుమతులు వచ్చాయో. ఊరికే చెప్పుకుపోతోంది. ఖరీదైన చీర కట్టుకుంది.

చిన్ననాటి కబుర్లు చాలా చెప్పుకున్నారు ఇద్దరూనూ. బైట వున్నవారు తన వాడకానికట వాళ్ళాయన నెలకి మూడువేలు సంపాదిస్తాడట. అది కాక తాతలనాటి ఆస్తి వుందిట' మూడు వేలూ వాళ్ళకి ఏవో సరిపోతాయిట. మాలతేనా ఇలా మాట్లాడుతోంది అనుకుంది సంధ్య.

'ఓసి! మతిలేనిదాన్ని! ఇల్లు చూపించనేలేదు! రా. లోపలికి వెళదాం' ఇద్దరూ లోపలికి వెళ్ళారు. వాళ్ళ ఆయన విజిటర్స్‌ని కూర్చోపెట్టే రూం చూపించింది. గోడలకి ఏవో కేలండర్లు వేలాడుతున్నాయి. మంచి సీనరీలు కూడ తగిలించి వున్నాయి. పైన సీలింగ్ ఫేన్, మూల ఒక స్టాండ్‌లైటు వున్నాయి. రూమ్‌లో కార్పెట్ పరిచి వుంది.

ఇల్లంతా చక్కని ఫర్నిచర్, గాలీ వెలుతురూ వచ్చే గదులు. గోడలకి చక్కని సీనరీ ఫొటోలు. ఆ ఇల్లు నిజంగా నచ్చింది సంధ్యకి.

వంటింట్లోకి నడిచారు ఇద్దరూ. గ్యాస్ స్టౌవుంది. ఒకమూల ఫ్రిజిడైర్. ఎత్తుగా బల్లమీద స్టీల్‌సామాను. అంతా చాలా మోడర్న్ కుకింగ్.

'అదృష్టవంతురాలివే! బంగారంలాటి మొగుడు, స్వర్గంలాటి ఇల్లూనూ.'

మాలతి నవ్వింది. 'బంగారం ఏమిటే నీమొహం, ప్లాటినమ్ అయితేనూ. అయినా నీకు ఏదో తక్కువయినట్టు...'

గదిలోకి వచ్చారు ఇద్దరూను. వాళ్ళాయనకు వచ్చిన కప్పులు, ప్రెజెంటేషన్సు చూపిస్తోంది మాలతి. క్లబ్బులో తీసిన ఫొటోలు. పరధ్యానంగా మాలతి చెప్తున్నది వింటూ గోడమీద ఫొటోలు చూస్తోంది సంధ్య. యాదాలాపంగా బీరువా తెరిచింది సంధ్య.

నోటమాట రాలేదు సంధ్యకి. 'ఏమిటే అలా చూస్తావ్! అది అంతా ఫారెన్ సరుకు. ఇండియన్ బాటిల్ ఒక్కటి కూడాలేదు. ఎంత ఘాటనుకున్నావ్ ! మనం వాసన చూస్తేనే పడిపోతాం. అంత స్ట్రాంగ్. అయినాసరే! ఆయన సీసాలు సీసాలు పట్టించినా పిసరుకూడా మత్తు రాదు తెలుసా' గుండ్రంగా కళ్ళు తిప్పుతూ మాలతి అంటోంది. ఆమె కళ్ళుచూస్తే చాలు తెలుస్తుంది ఆమె ఎంతగర్వపడుతుందో! బహుశా బ్రహ్మ దేవుడు ఆ మాటలువింటే తన సృష్టి మానుకుంటాడేమో!

సంధ్య తెప్పరిల్లి అంది. 'ప్లాటినమ్ మొగుడు కదుటే మరి.'


దక్షిణాది నగరాలలో అమెరికన్ సంగీత, నృత్య, గాన కచేరీలు

అమెరికన్ ప్రదర్శక కళలను గురించి అనుకోగానే, ఆ దేశంలో ఉన్న గొప్పసింఫని ఆర్కెస్ట్రాలు, బాలెన్‌షయిన్‌బాలే నృత్య బృందం, బ్రాడ్వే నాటకాలు వంటివి చప్పున స్ఫురణకు వస్తాయి.


అవన్నీ గొప్పవే కావచ్చు కాని, వాటిని అచ్చగా అమెరికన్ దేశవాళీ ప్రదర్శక కళలు అనటానికి వీల్లేదు. అమెరికా గడ్డమీద మొట్టమొదట కొన్ని పెద్ద కుటుంబాలవారూ, కొన్ని చిన్నచిన్న కుటుంబాలవారూ కలిసివచ్చి స్థిరనివాసాలు ఏర్పరచుకొన్నారు ఈ రకమైన వాతావరణంనుంచి తొలి అమెరికన్ ప్రదర్శక కళలు ఉద్భవించాయి. ఆ కొత్త ప్రదేశంలో తమను, తమ కుటుంబీకులను, పండుగ పబ్బాలతో ఇరుగు పొరుగువారిని ఉల్లాసపరచుకొనటానికి ఆడుకొంటూ పాడుకొంటూ ఉండేవారు. తమ పూర్వదేశాలలో సాంప్రదాయక సంగీత పండితులైనవారు ఆ సంప్రదాయాలను పదిలపరచుకొనటానికి ప్రయత్నిస్తూ వచ్చారు. అయితే చాలవరకు అందరూ తమతమ పూర్వదేశాల జానపద సంగీత, నృత్యాలను మననం చేసుకొంటుండేవారు. రానురాను తమ పూర్వ సంగీతబాణీలు తప్ప పదాలు చాలవరకు మరచిపోయారు. కొత్త పరిస్థితులకు, కొత్త ప్రదేశానికి సరిపోయిన కొత్త కొత్త పదాలను సృష్టించుకొంటూ వచ్చారు. అట్లానే తమతమ పూర్వదేశాల నృత్యరీతులలో క్లిష్టమైనవాటిని మరచిపోయారు. ఆ మేరకు కొత్తకొత్త నృత్యరీతులను సృష్టించుకొన్నారు. ఈ కొత్త నృత్యరీతులు సులువైనవి. పెద్ద రంగస్థలం అవసరంలేదు ఇవి ఎక్కడబడితే అక్కడ నటించవీలైన జానపద నృత్యాలు.

అమెరికన్ సంగీత నృత్యాలలో రెండు రకా లున్నాయి. పాత సంప్రదాయాలను స్ఫురణకు తెచ్చేరీతి సంగీత నృత్యాలు. వీటిని జానపద లేక సాంప్రదాయక సంగీత కళలనవచ్చు కాగా ఆ పాత పునాదులమీద నిర్మించిన కొత్త బాణీలు, భంగిమలు రెండవ రకం. కొత్త దేశంలో కొత్త జీవిత పరిస్థితులు ఈ నూతన రీతులలో ప్రతిబింబిస్తుంటాయి. విశాలదేశంలో ఉన్న జనుల సంఖ్య తక్కువ అయినందున ఆ పరిస్థితులలో వృద్ధిచెందిన సంగీత, నృత్య బాణీలలో ఏదో నిగ్జనత్వం ధ్వనిస్తున్నట్లుంటుంది. తరువాత తరువాత ఈ తొలి కాలపు ఏకాంతభావం తొలగిపోయి నప్పటికీ, సంగీతాది లలిత కళలలో ఆ తొలి రోజుల ప్రభావం తొలగిపోలేదు. మానవుడు ఇందరి మధ్య ఉండికూడా ఏకాకితనం అనుభవిస్తుంటాడన్న భావం ఈ సంగీత కళలలో అంతర్గత మయింది. వాత్, పిట్మన్ కవితలో ఈ రెండు భావాలు ప్రస్ఫుటంగా కనుపిస్తాయి.


ప్రస్తుతం మన దేశంలో; మనప్రాంతంలో కచేరీలు జరుపవచ్చిన మూడు సంగీత, నృత్య,



ఫిలడెల్ఫియా వాద్య బృందం. వెదా రెనాల్డ్స్ వయొలిన్, ఛార్లెస్ బ్రెన్నాన్డ్ - సెల్లో, అలన్ ఇగ్లిట్జిన్ - వయొలా, ఇర్విన్ ఈసెన్‌బెర్గ్ - వయొలిన్.



'బీర్స్ ఫామిలి ట్రియో' అనే అమెరికన్ జానపద గాయక బృందం. బాబ్ బీర్స్, ఆయన సతి ఈవ్లిన్, కూతురు మార్తా. వీరు ఫిబ్రవరి 3 న మద్రాసులో పాడతారు.



మురే లూయీ నృత్య బృందంవారి నాట్య ప్రదర్శనలో ఒక దృశ్యం. హైదరాబాదు రవీంద్రభారతిలో ఫిబ్రవరి 18 వ తేదీన వీరు నృత్యప్రదర్శనలిస్తారు.

గాన బృందాలు అమెరికన్ సంగీత కళలలో ఈ మూడు రంగాలలో విశిష్టస్థానం సంపాదించుకొన్నట్టివి.

బీర్స్ ఫామిలీ ట్రియో

ఈ బృందంలో తండ్రి, తల్లి, బిడ్డ — ఈ ముగ్గురే గాయకులు. ముగ్గురూ మధుర గాయకులే. అమెరికా తొలిరోజుల నాటి సంప్రదాయాలను వీరి సంగీతం పుణికి పుచ్చుకున్నదా అన్నట్టుంటుంది. ఇంటిలో అమెరికన్ ఇల్లాలు, పొలంలో అమెరికన్ రైతు, చలికాలపు కొలిమిచుట్టూ చేరిన కుటుంబం వంటి అమెరికన్ గ్రామీణజీవిత సరణి వీరి సంగీతంలో పదపదాన ధ్వనిస్తుంటుంది. ఆ తొలిరోజుల్లో ఆవాసం ఏర్పరచుకొనను అడవులు నరకుతూ ప్రజలు పాడుకున్న పదాలు, కాలువలు త్రవ్వే కార్మికులు పాడుకొన్న లల్లాయి పాటలు వంటివి బీర్స్ కుటుంబ బృందంవారు శ్రావ్యంగా పాడతారు. బాబ్ బీర్స్, ఆయన సతి ఈవ్లిన్ బీర్స్, కూతురు మార్తా—లకు ఇది వంశపారంపర్యంగా సంక్రమించిన కళ. వారి వంశంలో ఆరుతరాలుగా వారికిది వృత్తి. అతి పురాతనమైన సాల్టరీవాద్యం బాబ్ వాయిస్తాడు. బైబిల్‌లో ఈ వాద్యపు ప్రసక్తి ఉన్నది. ఈ బృందంవారు మద్రాసులో ఫిబ్రవరి 3వ తేదీన కచేరీ చేస్తారు.

ఫిలడెల్ఫియా వైలిన్ బృందం

ఈ బృందంలో నల్గురు చేయి తిరిగిన సంగీత విద్వాంసులున్నారు. వీరిలో ముగ్గురు వైలనిస్టులు, ఒకరు 'సెల్లిస్టు'. వైలిన్ వాదకులలో ప్రథమ వ్యక్తి కుమారి వేదా రేనాల్డ్స్ ఈమె 11వ ఏటనే సంగీత విద్యలో రాణకు వచ్చిన ప్రతిభా శాలిని. 1964, 1965 సంవత్సరాలలో ఈ బృందంవారు ఐరోపాదేశాలలో కచేరీలు జరిపి అక్కడివారి విశేష ప్రశంసలు చూరగొన్నారు. వీరు మనదేశంలో పర్యటన కోసమని నాల్గు కొత్త కార్యక్రమాలను ప్రత్యేకంగా రూపొందించుకొన్నారు.

మురేలూయీ డాన్సు కంపెనీ

ఈ నృత్య బృందంలో ఎనిమిది మంది నర్తకీ నర్తకులున్నారు. ఈ బృందం నాయకుడు మురే లూయీకి నర్తకుడుగా, నర్తకాచార్యుడుగా, స్వరకర్తగా అమెరికాలో గొప్ప పేరు ప్రతిష్ఠలున్నాయి. ఆయనకు అన్ని అమెరికన్ నృత్యరీతులూ బాగా తెలుసు. అయినా, తన బృందం కోసం ఈయన కొన్ని ప్రత్యేక నృత్య రీతులను సృష్టించారు.

ఈ మూడు బృందాలు ఒకే కాలంలో రావటంతో మనదేశంలో అమెరికన్ సంగీతోత్సవాలు జరుగుతున్నట్టుగా ఉంటుంది. జనవరి, ఫిబ్రవరి నెలలో ఎనిమిది వారాల పాటు వీరు దేశం అన్ని ప్రాంతాలలో కచేరీలు జరుపుతారు. దక్షిణాదిన హైదరాబాదు, గుంటూరు, మద్రాసు, బెంగుళూరు, తిరువనంతపురం ఎర్నాకుళం, కోట్టయం, నగరాలలో జనవరి 11 నుంచి ఫిబ్రవరి 15 వరకు వీరి కచేరీలు ఉంటాయి.

-ఫొటోలు, వ్యాసం: యు.ఎస్.ఐ.ఎస్.

తొలివిచ్చిన తెలిమబ్బులు

కుమారి కృష్ణవేణి



సాయంత్రం అయిదుగంట లయింది...

వరండాలో పేముకుర్చీలో కూర్చుని స్వెట్టరు అల్లుతూన్న కృష్ణవేణి 'పోస్ట్' అన్నకేక వినబడి త్రుళ్ళిపడి లేచింది.

వీధిలోనికి వచ్చి పోస్ట్‌మాన్ యిచ్చిన కవరు తీసికొని ఎడ్రస్ చూసింది ... ఆ కవరుమీద తన ఎడ్రసేవుంది ... వ్రాత కూడా పరిచయ మయినట్లుగానేవుంది... కవరు రెండోవైపు త్రిప్పి, ఫ్రం అడ్రస్ కోసం చూసేసరికి ఊరూ పేరూ లేకుండా అక్కడ అడ్డంగా ఒక గీతమాత్రం గీసి వుంది...

'సరే! చూద్దాం' అనుకుంటూ తిరిగి కుర్చీ దగ్గరకువచ్చి అల్లుతూన్న స్వెట్టరూ, సూదులూ ప్రక్కనే క్రింద పెట్టి, కవరుచించి చూసింది...ఉత్తరం లోని మొదటి సంబోధనే ఆశ్చర్యం కలిగించింది...

'డియర్ వేణూ' అని వుంది... ఉత్తరం ఎవరువ్రాశారో ఈ సారి కృష్ణవేణికి అవగతమయి పోయింది ... తిరిగి చదవడం ప్రారంభించింది ... 'డియర్ వేణూ,

చాలా రోజుల నుండి నీకు ఉత్తరం వ్రాద్దామనుకుంటున్నాను గానీ వ్రాయలేక పోయిన నా అశ్రద్ధకు క్షంతవ్యుణ్ణి.'

నేనిప్పుడు భిలాయ్‌లో వుంటున్నాను... ఉద్యోగం మంచిదయినా అయినవాళ్లందరినీ విడిచిపెట్టి యింత దూరంలో ఉండటం బాధగానే వుంది......అయినా తప్పదుగదా! డ్యూటీలో ఉన్నంతసేపూ తప్ప మిగతా వేళల్లో ఒంటరిగా ఆలోచిస్తూ కూర్చుంటే గత స్మృతులు కదిలి లీలా మాత్రంగా మనస్సు, బాధా, సంతోషమూ కాని విచిత్రమయిన అనుభూతిని పొందుతున్నది...ముఖ్యంగా నీవు జ్ఞాపకం వచ్చినప్పుడల్లా మధురమయిన ఊహలతో నా మనసు నిండిపోతుంది. వచ్చి చూద్దామంటే శలవు దొరకడం లేదు... నిన్ను చూచి ఎన్నాళ్లో గాక పోయినా ఎన్నో యుగాలు దొర్లిపోయినట్లుంది వేణూ...

వేణూ! నీకో శుభవార్త తెలియ

కేద్దామని ఉత్తరం ప్రారంభించి ఇంత ఉపోద్ఘాతం వ్రాశాను... ఇన్నాళ్ళ కిన్నాళ్ళకు నాకు శెలవు మంజూరయింది... నాలుగైదు రోజుల్లో బయలుదేరి వద్దామనుకుంటున్నాను...రాగానే నేను చెప్పదలచుకున్న శుభవార్త ప్రత్యక్షంగా తెలియజేస్తాను...నేను వచ్చేలోగా ఆ శుభవార్త ఏమయి వుంటుందా అని ఆలోచిస్తూ ఉండు...

ఉంటాను మరి
నీ
శ్రీధర్.

ఉత్తరం చదవడం పూర్తి చేసిన [illegible] గుండెలు వేగంగా కొట్టుకోవడం ప్రారంభించాయి...అర్థం గాని ఆవేశంతో ఒక విధమైన భయంతో ఆమె మనస్సంతా అల్లకల్లోల మయింది...

'ఏమిటిది ? ఏం జరగబోతూంది ? రావు...శ్రీధర్ రావు...తన బావ... ఇప్పుడు రావడమా? అందునా తనను చూడ్డానికి? అతను వస్తే ఎలాగ ? తన భర్తకి ఏమని చెప్పడం ?

రావుకి తన పెళ్ళి గురించి అసలు తెలియనే తెలియదు...అనివార్య పరిస్థితులలో అనుకోకుండా తన వివాహం జరిగిపోయింది. అతి స్వల్ప వ్యవధిలో ముహూర్తం నిశ్చయింప బడటం వలన బంధువులందరికీ సమయానికి వర్తమానాలు కూడా పంపడం జరగలేదు ... ఆ కారణం వల్లనే ఎక్కడో భిలాయ్‌లో వుంటున్న శ్రీధర్‌రావుకి తెలియపర్చడం జరగలేదు. అదీగాక పోయినా యింకా చెప్పవలసివస్తే తర్వాతనయినా రావుకు తెలియపర్చక పోవడానికి కావలసినంత కారణం వుంది...

శుభవార్త చెప్పడానికి పనిగట్టుకు వస్తున్నట్టు ఉత్తరం వ్రాశాడు...కొంప దీసి తనమీద ఆశతో కాదుగదా!

కృష్ణవేణి ముఖం నిండా స్వేద బిందువులు ఆవరించాయి. పైట చెంగుతో ఒత్తుకుంది. ఈ ఆలోచన బలీయమైన కొద్దీ ఆమె హృదయచలనం ఆగిపోతున్నట్లు అనిపించింది.

అవును! ఆ ఆశతోనే! ఆ ఆశతోనే వస్తున్నాడు ... లేకపోతే తన కెందుకు ఉత్తరం వ్రాస్తాడు?

నాలుగుసంవత్సరాల క్రితం తండ్రిగారు రావుతో వివాహ ప్రసక్తిని తెస్తే అతడు తనకు యిష్టమేగానీ యిప్పుడిప్పుడే చేసుకోనని, ఆలోచించి తర్వాత చెప్తానని ఉద్యోగాన్వేషణలో వెళ్ళిపోయినవాడు ఎక్కడున్నాడో ఏం చేస్తున్నాడో కూడా ఇప్పటిదాకా ఉత్తరం వచ్చేవరకు ఎవరికీ తెలియదు...ఇప్పుడు భిలాయ్‌లో ఉంటున్నట్టు వ్రాశాడు ... ఇంజనీరుగా మరి!... ఆగిపోయిన యంత్రాన్ని బాగుచేసినట్టు మరిచిపోయిన మనస్సును తిరిగి మరమ్మతు చేసుకున్నాడు కాబోలు...

చిరకాలంగా అతనిని గురించి వివరాలు తెలియకపోవడంతో తన తండ్రి అతనికి తన నిచ్చి పెళ్ళి చేయాలన్న ఆశ దూరం చేసుకున్నాడు...అప్పటికే యిద్దరి కూతుళ్లకు పెళ్ళిళ్ళు చేసి. వాళ్ళ కాపురాలు సరిదిద్దలేని తండ్రి, శ్రీధర్ ఆశ దూరం కావడంతో వేరే ప్రయత్నాన్ని గురించి తొందర పడదల్చుకోలేదు.

విజ్ఞానంకోసం, కాలక్షేపంకోసం చదువుకున్న చదువు, కాలాన్ని వృధా చేయకుండా, పెళ్ళి అయేవరకూ గోళ్ళు గిల్లుకుంటూ కూర్చోకుండా ఉద్యోగాన్వేషణకు దోహదమిచ్చి, తండ్రికి తోడు కాస్త ఉపాధికికూడా మార్గమయింది...

ఒక ఆదివారం తన సహోద్యోగిని రాధతో కలిసి మెజస్టిక్ థియేటర్‌లో మ్యాట్నీ షోకి వెళ్ళింది...ఇంటర్వెల్‌లో తన చిన్ననాటి స్నేహితురాలు లత, వాళ్ళన్నయ్య కనుపించారు ... చాలా రోజులకు కలుసుకోవడంతో పిక్చర్ పూర్తయ్యేవరకూ మాట్లాడుకుంటూనే ఉండిపోయారు. లత నాన్నగారికి ప్రమోషన్ వచ్చిందట. ఈ మధ్యనే నెల్లూరునుండి యిక్కడకు బదిలీ చేశారట...అందరం యిక్కడనే వుంటున్నామనీ చెప్పి, తన యింటి అడ్రస్ చెప్పి మరీ మరీ ఒకసారి తనను రమ్మని ఆహ్వానించారు లత, వాళ్ళన్నయ్య కూడా...

ఆ మరుసటి ఆదివారం తాను వాళ్ళింటికి వెళ్ళింది...అన్న ప్రకారం తాను వచ్చినందుకు లత యింట్లోవాళ్ళందరూ ఎంతో సంతోషించారు.. లత సరేసరి...తాను వచ్చినన్న సంతోషంతో యింట్లో అందరినీ పరిచయంచేస్తూ, యిల్లంతా కలియతిరుగుతూ 'కాఫీ కావాలా? కూల్ డ్రింక్ కావాలా?' అని యక్షప్రశ్నలువేయసాగింది.

నిజమయిన స్నేహంతో ఉన్న ఆప్యాయత అటువంటిది...ఆ వాత్సల్యం హృదయానికి సంబంధించినది...దానికి భాషలేదు...ఆ భావనతోనే స్నేహితురాలి అనురాగాన్ని చూసి తన హృదయం మూగపోయింది...

తిరిగి ఏర్పడిన పరిచయంతో రాకపోకలు ప్రారంభం అయ్యాయి. ఒకటి రెండు సార్లు లతతోబాటు వాళ్ళన్నయ్యకూడా వచ్చాడు... పేరు మోహన్. పరిచయం మరింత అధికమైన తర్వాత ఏర్పడిన చనువును పురస్కరించుకొని మోహన్ ఒక్కడే రెండు మూడుసార్లు వచ్చాడు... ఎప్పుడు వచ్చినా వాళ్ళచెల్లెలు లత చూసి రమ్మనమన్నదనో, ఏవేనా పుస్తకాలు ఇమ్మనమన్నదనో చెప్పి వెంటనే వెళ్ళిపోయేవాడు...

ఆవేళ శనివారం! తనకి బాగాగుర్తు!

లత వాళ్ళ నౌకరు కుర్రాడువచ్చి 'మిమ్మల్ని అమ్మాయిగారు అర్జంటుగా రమ్మని చెప్పారండి' అని చెప్పాడు...

'ఎందుకు?' అంది...

'నాకు తెలియదండి' అని వెళ్ళిపోయాడు.

అప్పటికే సాయంత్రం ఆరు గంటలు కావస్తున్నది...బహుశా పిక్చర్‌కై వుంటుందని అనుకొని, తల్లితో లత యింటికి వెళ్తున్నట్టు చెప్పి, బయలుదేరింది. బస్ స్టాప్‌కొచ్చి పదినిమిషాలు వెయిట్‌చేసినా వచ్చేసూచనలు కనుపించక పోవడంతో రిక్షాను పిలిచింది...

తాను వెళ్ళేసరికి లత వాళ్ళయిల్లంతా నిశ్శబ్దంగా, ప్రశాంతంగావుంది ఆసమయంలో. లోపల రేడియోనుండి లలిత సంగీతం మెల్లిగా వినబడుతున్నది... లత శ్రద్ధగా పెంచిన మొక్కలు చిరుగాలి తరంగాలకు తలలాడిస్తూ తనను ఆహ్వానిస్తున్నట్లున్నాయి...గేటుతీసి లోనికి కాలు బెడుతూంటే తన ఎడమకన్ను అదిరినట్లయింది... కించిత్కాలం నిలబడిపోయి, అన్యమనస్కంగా లోనికి అడుగుబెట్టింది...

హాలులో రెమింగ్టన్ టైపురైటర్ ముందు కూర్చుని టైపుచేస్తూ మోహన్ ఒక్కడే కనుపించాడు ... తటపటాయిస్తూ నిలబడివున్న తనను చూసి, 'ప్లీజ్, ఒక ఐదు నిమిషాలు కూర్చోండి...మీతో మాట్లాడుదామని నేనే కబురుపంపించాను ... యింట్లో ఎవరూ లేరు ... అందరూ పిక్చర్‌కెళ్ళారు'

అన్నాడు తన కళ్ళల్లోకి అదోలా చూస్తూ...
తనను అంత ప్రత్యేకంగా పిలిపించి మాట్లాడవలసిన రాచకార్యమేమిటాఅని ఆలోచిస్తూ, అతని అభ్యర్థన తిరస్కరించడం సభ్యతకాదని భావించి అక్కడేవున్న సోఫాలో కూర్చుంది ఊపిరి బిగపట్టి...

వాళ్ల నాన్నగారి ఉద్యోగం గూర్చి, లత పెళ్ళి గూర్చి, వరకట్నినిషేధాల్ని గురించి అనర్గళంగా ఉపన్యసించిన అతడు చివరకు తన అభిప్రాయాన్ని వెల్లడించాడు... చెబుతున్నది వినడం తప్పితే ఆసమయంలో తన మెదడు ఎందుకూ పనిచేయకుండా మొద్దుబారిపోయింది...

'లతా, మీరూ కలసి చదువుకొనే రోజుల లోనే మీరు నన్ను ఆకర్షించారు. కానీ మీకు మేనరికంవంటి దగ్గరసంబంధం ఏమయినా ఉందేమోనని భావించాను...మేము నెల్లూరు వెళ్లిపోవడంతో మీగురించి వివరాలు తెలిసిరాలేదు... మొన్న థియేటర్‌లో కలిసినతర్వాత లత చెప్పింది మీకింకా వివాహం కాలేదని... తిరిగి నా ఆశలు చిగురించాయి... మీరు నేనేదో కాలక్షేపంగా చెబుతున్నట్టు భావించక నిదానంగా ఆలోచించి మరీ మీ అభిప్రాయం చెప్పండి' అని ముగించాడు...

ఆలోచనల బరువుతో తాను యింటికి వచ్చేసింది...

ఇన్నాళ్ళుగా అతను తనతో పెంచుకున్న పరిచయానికీ, అతని నిండయిన కళ్లలోని కాంతికీ ఈనాడు అర్థం తెలిసివచ్చింది... ఒక్కొక్కళ్ళ మనస్తత్వమే అంతటిది... మనస్సులోని మమతను మభ్యపరచుకొని, పైకి అమాయకుల్లా కనుపిస్తారు... సమయంవస్తే వాళ్లంతటి సాహసికులు మరి వుండరు. ఎదుటివాళ్ల మనస్తత్వాన్ని అర్థం చేసుకోలేని తన అమాయకత్వానికి నవ్వు వచ్చింది... నవ్వుతూ, తుళ్ళుతూ, స్నేహితురాండ్రతో కలిసి తిరగడం, బోళాగా మాట్లాడటం తప్పితే, యింతటి లోతయిన ఆలోచనలు తనకురావు... తెగని ఆలోచన బహుచెడ్డది... సమస్య పరిష్కార మయేవరకూ మనసును వేధించి చంపుతుంది ... ఒక నిర్ణయానికి వచ్చిన తర్వాతగాని సంతృప్తి చెందదు. అదేజరిగింది... చదువు, సభ్యత, అందం అన్నీ వున్నవ్యక్తి మోహన్... అతని పరిచయంవల్లకానీ, మాటలవలవగానీ తన

తొలివిచ్చిన...

కేటువంటి అవిశ్వాసమూ కలగలేదు... ఏనాడో జరగవలసిన నిర్ణయం... ఒకనాటి కయినా జరగవలసినది... ఈనాడొక అవకాశం ఏర్పడింది... ఎవరి భవితవ్యానికి వాళ్ళు స్వతంత్రించి, మంచిబాటవేసుకుంటూంటే సహృదయులెవరూ కాదనలేరు. తాను ముందుగా తన నిర్ణయాన్ని లతతో చెప్పింది... లత వాళ్లతల్లిదండ్రులతో చెప్పింది... రాయబారాలు పంపించారు... సంబంధం ఖాయమయింది... ముహూర్తం నిర్ణయించుకొని తాంబూలాలు పుచ్చుకున్నారు... నిర్ణయించుకున్న వారం తిరగకుండానే వైభవోపేతంగా వివాహం జరిగిపోయింది...

అనురాగం మనస్సుకు చెందినది... అటువంటి రెండు మనస్సులు ఏకమై తోడు నీడగా దాంపత్యాన్ని సాగిస్తూంటే ఆసంసారం స్వర్గతుల్యమౌతుంది... నవవికసిత కుసుమ పరిమళమూ, ప్రకృతి అందమూ, పాపాయి చిరునవ్వు, చల్లని వెన్నెలా, నిష్కల్మషమయిన ప్రేమా యివన్నీ ఒక కోవకు చెందినవే...

మోహన్ సాహచర్యంలో తన మనస్సు అనవరతమూ ఆహ్లాదాన్ని పొందగలుగుతూన్నది...

బిందెడు పాలలో ఒక ఉప్పురాయిచాలు... పాలు విరిగిపోతాయి... నిర్మలంగాఉన్న కాసారంలో ఒక్కరాయి విసిరితేచాలు నీళ్లన్నీ చెదిరిపోతాయి ... వందువంటి నిండు



సంసారంలో ఒక్కసారి కలత రేగితేచాలు... ఆ కలత శాశ్వతంగా నిలిచిపోతుంది...

'ఏమిటి చెయ్యడం? తన కొక బావ వున్నాడని, అందులోనూ తనను వివాహం చేసుకోవడానికి ఎదురు చూస్తున్నాడని ఎప్పుడూ చెప్పలేదు...

తను మాత్రం ఏం చెబుతుంది? ఎవరితోనూ చెప్పనూ చెయ్యకుండా వెళ్ళిపోయిన వాడు మళ్ళీ తిరిగివచ్చి తననే వివాహం చేసుకుంటాడన్న నమ్మక మేమిటి? ఇంతకీ ఏదో మేనరికం గదా? అని తల్లిదండ్రులకు అభిమానమున్నా, వివాహవిషయంలో తర్వాత చెప్తానని అప్పటికి విముఖత్వం ప్రదర్శించిన శ్రీధర్ గురించి ఎవరూ అంతగా ఆలోచించలేకపోయారు. కళ్యాణయోగం వస్తే ఆగదంటారు పెద్దలు...అదే జరిగింది... మోహన్ అంటే తనకు సదభిప్రాయం ఏర్పడడమూ, ఆ అభిప్రాయం ఒక కార్యరూపాన్ని దాల్చడమూ జరిగిపోయిన యిన్నాళ్లకు ఏదో విపత్తు సంభవిస్తున్నట్లు మనస్సు కీడు శంకిస్తున్నది...

శ్రీధర్‌కి తన ఎడ్రస్ తెలియడం గూడా ఆశ్చర్యంగా వుంది...ఎవరో చెప్పిఉంటారు.. ఎవరయి వుంటారు చెప్మా అన్న విషయం కూడా ఆలోచనలో పడింది...తనను యింకా అవివాహితగానే వూహిస్తున్న శ్రీధర్ వస్తే ఎలా మాట్లాడుతాడో? ఎలా ప్రవర్తిస్తాడో?

గంపెడు ఆశతో, కోటి కోర్కెలతో తనకోసం, తనను వివాహం చేసుకోదలచి హఠాత్తుగా వస్తున్న అతడు, తనకు తెలియకుండా వివాహం చేసుకున్నందుకు, తనను వివాహం చేసుకోలేదన్న కక్ష కొద్దీ పగ బట్టడు గదా?

ఈ ఆలోచన రాగానే వేణూ గుండె ఝల్లుమంది...నీలాంబర పథంలో, క్షణ క్షణానికి క్రమ్ముకుంటున్న కారు మబ్బుల్లా మనస్సు కలుషితమయి, ఆలోచనలు క్రమ్ముకోసాగాయి.

వర్షాగమన సూచకంగా తూర్పుదిశను తళుక్కున విద్యుల్లతలా మెరుపు మెరిసి శబ్దం చేస్తున్న ఉరుముల ధ్వనిలా, హృదయంలో సుడిగుండంలా తిరుగుతూన్న ఆలోచనలనుండి, చాలాసేపటికిగానీ కృష్ణవేణి తేరుకోలేకపోయింది...



తొలిపిచ్చిన...

టైము చూస్తే సుమారు ఏడున్నర గంటలయింది ... అర్థంకాని ఆలోచనలతో సుమారు మూడుగంటలకాలం వృథా చేసినందుకు కృష్ణవేణి ఎంతగానో నొచ్చుకొంది... మోహన్ వచ్చేటైం కావడంతో, కంగారుగా లేచి, వంట ప్రయత్నం చేయసాగింది...వంటపనంత పూర్తయేసరికి రాత్రి తొమ్మిదిగంటలయింది...

ఆలోచించడం మానేసి మనసు నిరాభారం చేసుకోవాలని భావించి, గదిలోకొచ్చి రేడియో ఆన్ చేసింది...ఏదో నాటిక కాబోలు అప్పుడే ప్రారంభమయింది...తను వినేటప్పటికి భార్యాభర్తలు కాబోలు కీచులాడుకుంటున్నారు ... పచ్చని సంసారంలో చిచ్చు చెలరేగినట్లుంది...కృష్ణవేణికి భయం వేసి స్విచ్ ఆఫ్ చేసివేసింది ... టేబుల్ మీద మధ్యాహ్నమే వచ్చిన వీక్లీ కంట బడగానే అందుకొని, పేజీలు తిరగవేస్తూ ప్రముఖ రచయిత్రి ఒకామె వ్రాసిన కథ కంటబడగానే ఆసక్తితో చదవడం ప్రారంభించింది ... అదీ ఒక కుటుంబగాథ... రేడియో నాటికలానే వుంది... భార్యా భర్తలిద్దరూ విద్యాధికులే...చిన్న సమస్యను సామరస్యంగా పరిష్కరించుకునే విషయంలో చిలికి చిలికి గాలివానయినట్లు పెద్ద రగడ ప్రారంభమయింది...కథ చదవడం మానేసి, భయంగా కృష్ణవేణి పుస్తకం మూసేసింది. టేబుల్‌మీద రేడియో ప్రక్కనే వున్న ఫోటోపై దృష్టి పడింది...

అది తమ పెళ్లినాటి ఫోటో...

ప్రేమ నిండిన కనులతో: ప్రపంచంలో తనను తప్ప యింకేమీ కోరనట్లు తనవైపే చూస్తూ నిలబడి 'ఎప్పటికీ నువ్వు నా దానివే సుమా?' అన్నట్లున్న మోహన్‌ను చూస్తుంటే ఆలోచనలు తిరిగి రేకెత్తాయి... ...అన్న మాటను నిలబెట్టుకొనే తత్వం మోహన్‌ది ... తనను ఏ విషయంలోనూ ఎప్పుడూ దండించడంగానీ, కోపించడంగానీ ఎరుగని వ్యక్తి... నిరంతర దరహాసవదనంతో. తనను నవ్విస్తూ, కష్టాలను మరిపించి మురిపిస్తూ వుండే మనస్తత్వంగల మనిషి ...తనకేదయినా అవుసరం వస్తే కోరిందే తడవుగా తెచ్చియిచేస్తాడు...

ఒకసారి తను అడిగిన ప్రశ్నకు, 'వేణా! నీ కళ్లలో ఏదో మహత్తర శక్తి దాగి వున్నది ... లేకుంటే నా హృదయాన్ని యింతగా అకట్టుకొని ఉండవు... చూడు ఆ కళ్ళెంత అందంగా వున్నాయో' అంటే తను కిలకిల నవ్వింది...ఆ నవ్వుకు మోహన్ చిన్నబుచ్చుకున్నాడు గూడా ... అంతగా ప్రేమిస్తున్న మోహన్‌ను మోసగించడమా? ఛీ! ఛీ! ఇన్నాళ్ళుగా రాని శ్రీధర్ యిప్పుడు మాత్రం ఎందుకు రావాలి? ఈ నాలుగు సంవత్సరాలలో తనేమయినదో, ఎలావున్నదో అనయినా ఆలోచించాడా? కనీసం తను ఎక్కడున్నాడో కూడా తెలియపర్చలేదే ... ఈలోగా తనకు వివాహం జరిగిపోయినదేమో నన్న ఆలోచన అతనికి ఎందుకు కలుగలేదు?

ఇన్నాళ్లకు వివాహం చేసుకునే ఉద్దేశ్యం కలిగిందా? తను గూడా అవివాహితగానే వుండిపోయిందనుకున్నాడా? అలా అని తను ఎప్పుడూ అతనితో చెప్పలేదే? ఆ మాట కొస్తే తను ఎన్నడూ శ్రీధర్‌ను ఖచ్చితంగా వివాహం చేసుకుంటానన్న భావాన్ని వ్యక్తపరచనేలేదు...ఈ విషయంలో శ్రీధర్‌ను తానేమీ మోసం చెయ్యలేదు...

ఆలోచనా ప్రవాహంలో ఈదులాడుతున్న కృష్ణవేణికి బయట తలుపు దబదబా బాదినప్పుడు చాలాసేపటికిగానీ వినిపించనేలేదు.. వినబడటంతో కంగారుగాలేచి వెళ్లి తలుపు తీసింది.

వర్షం గాకపోయినా చినుకులు పడటం వలన కొద్దిగా తడిసిన మోహన్ లోపలికి అడుగు బెట్టి భార్య ముఖంవంక చూసి విస్తుబోయాడు...వాడిపోయినట్లున్న ముఖంతో, రేగిన జుట్టుతో, క్రొత్త రూపంలో కనుపిస్తున్న కృష్ణవేణిని చూసి, వెంటనే కారణం తెలిసికొనడం దేనికి లెమ్మని లోనికి వెళ్లి డ్రెస్ మార్చుకుని, బాత్ రూంకు వెళ్లి కాళ్ళు చేతులూ కడుక్కొని టవల్‌తో ముఖం తుడుచుకుంటూ హాల్లోకి వచ్చాడు...

'ఏం దేవిగారు మాకేమయినా ప్రసాదం అనుగ్రహిస్తారా?' అన్నాడు చిలిపిగా ఇంకా బొమ్మలా తలుపుదగ్గరే నిలబడి వున్న కృష్ణవేణిని చూసి...

కృష్ణవేణి భర్తవంక సూటిగా చూడలేక, ఏదో నేరం చేసిన దానిలా తలవంచుకొని నెమ్మదిగా వంటగదిలోనికి వెళ్లింది, భర్తకు భోజనం వడ్డించే వేళంతో...కొసరి కొసరి వడ్డిస్తూ, తన మాటలతోనూ, నవ్వులతోనూ ప్రతిరోజూ ఉక్కిరి బిక్కిరి చేసే భార్య అలా ముభావంగా ఎందుకుందో మోహన్‌కు అర్థం కాలేదు. కారణం చెప్పించాలని శతధా ప్రయత్నించి విఫలుడయ్యాడు... అడిగిన ప్రతి విషయానికీ ఔను, కాదు, ఏం లేదు అని ముక్తసరిగానే జవాబు చెప్పి కాలం గడిపేసింది...

ఉరుములతోను, మెరుపులతోను రాత్రి ప్రారంభమయిన వాన తెల్లవారినా యింకా జల్లు పడుతూనేవుంది ... దానికి ఈదురుగాలి తోడయిందేమో వాతావరణమంతా చికాకుగానే వుందీ...ఉదయమే లేచిన కృష్ణవేణి అస్తవ్యస్తంగానే పని చేయసాగింది... పనులన్నీ వాటంతట అవే మౌనంగా జరిగిపోతున్నాయి...ఆ మౌనానికి భాష, అర్థమూ వెతుక్కోవడంలో మోహన్ సతమతమయి పోతున్నాడు...

నిష్కర్షగా కారణం అడగడంవలన కలిగే పరిణామం మోహన్‌కు బాగా తెలుసు. పరిహాసానికయినా పరుషంగా మాట్లాడితే భార్య కళ్లల్లో నీళ్లు గిర్రున తిరుగుతాయి...అందుకే మోహన్ మౌనంగా ఉండిపోయాడు. తాను ఆఫీసుకు వెళ్లేవరకూ ఎంతో చలాకీగా తన పనులన్నీ త్వరత్వరగా చేసిపెట్టడం, సాయంత్రం తను వచ్చేవరకూ ఏవిషాతోచదని, పెందరాళే వచ్చేయమని, అమాయకంగా ముఖంపెట్టి అడగడం, సాయంత్రం ఎక్కడికి వెళ్లాలో తానే నిర్ణయించేసి ముందుగా తనకు చెప్పకుండా కొంచెంసేపు ఉడికించడం చేసే వేణా, పరధ్యానాన్ని చిత్రగిస్తూ, తను పిలిచినపుడల్లా ఉలిక్కిపడుతూ ఉంటే కావాలని రెండుసార్లు ఎగతాళి పట్టించాడు...అయినా ఆమె అదేమీ పట్టించుకోనట్లు భీతహరిణంలా చూస్తూ తనను తప్పుకొని తిరగసాగింది.

'ఏం వేణూ! వంట్లో బాగాలేదేమో! డాక్టరు వద్దకు వెళదామా' అంటే అక్కర్లేదని అడ్డంగా తలూపింది.

అర్థంకాని ఆమె వింత మనస్తత్వానికి కొంచెం అబ్బురపడుతూ, ఆఫీసు టైం కావడంతో డ్రెస్ చేసుకుని వెళ్లిపోయాడు.

సాయంత్రం క్లబ్బుకు వెళ్లకుండా పెందరాళే యింటికి తిరిగి వచ్చేశాడు... వేణా ముఖంలో మార్పేమీ కనుపించలేదు

పరిగెత్తే [illegible] కూడా [illegible] లేదు.

'ఏం వేణా! ఎందుకలా వున్నావ్'? నాతో చెప్పడానికేం? నేను పరాయివాణ్ణా?' అన్నాడు ఆమెను లాలిస్తూ దగ్గరకు తీసుకోబోతూ...

'ఏమీ లేదంటూ' తప్పించుకుంది. మోహన్ కించిత్కోపాన్ని గూడా అభినయం చేశాడు కానీ ఫలితం లేకపోయింది.

ఆ రాత్రి గూడా వానచినుకులు పడుతూనేవున్నాయి... అర్ధరాత్రి పీడ కల వచ్చి వేణా కెవ్వుమని అరచి లేచి కూర్చుంది. 'ఏం జరిగింది వేణూ' అంటూ నిద్రనుండి లేచివచ్చి తన ప్రక్కనే కూర్చున్న మోహన్ హృదయానికి బల్లిలా హత్తుకుపోయింది. మోహన్ వేణా ముఖాన్ని స్పృశించి చూశాడు...స్వేద బిందువులు ముఖాన్నిండా ఆవరించివున్నాయి...ఆమె పైట చెంగుతో ముఖాన్ని తుడిచి 'ఒంటరిగా పడుకోవద్దంటే విన్నావు కాదు' అని ఆమె చెయ్యి పట్టుకొని లేవదీసి, తన బెడ్ మీద కూర్చో బెట్టి, టేబుల్ ప్రక్క కూజాలో వున్న చల్లని నీళ్ళు తెచ్చియిస్తే గటగటా త్రాగేసింది.

'ఏం జరిగింది వేణూ' అంటే 'ఏం లే'దంది.

ఆ స్థితిలో ప్రశ్నించడం యిష్టంలేక మోహన్ 'నిద్రపో వేణూ' అన్నాడు. కొద్ది క్షణాలలో గాఢంగా నిద్రాదేవి ఒడిలో వాలిపోయిన వేణు, మోహన్ ఆ రాత్రంతా మేల్కొనివుండడం గమనించనేలేదు.

తెలతెలవారుతూండగా వేణాకి మెలుకువ వచ్చింది. ప్రక్కగదిలో ఏవో మాటలు వినబడుతూంటే కళ్ళు నులుముకుంటూ లేచివచ్చి కిటికీలోనుండి చూసింది.

గుండె ఝల్లుమంది. కనుపించిన దృశ్యాన్ని చూసి గిరుక్కున వెనక్కు తిరిగి చూసేసరికి మోహన్ బెడ్ మీద లేదు. ప్రక్క గదిలో మాటలతోబాటు నవ్వులు గూడా వినబడుతున్నాయి. వేణా కాళ్ళు తడబడసాగాయి. వాళ్ళెవరో ఏమిటో తెలియడంలేదు. ఏం చేయాలో తోచడంలేదు. పిలుద్దామంటే మోహన్ కనుపించడంలేదు.

వేణా కొన్ని క్షణాలు అచేతనంగావుండిపోయి, తానున్న స్థితి గుర్తుకు వచ్చి వెంటనే తేరుకుని గబగబా తడబడే అడుగులతో, చెదరిన గుండెలతో బయటకు వచ్చేసింది.

గదిలో మాటలతోబాటు నవ్వులుకూడా ఆగిపోయాయి. 'మీ బావగారట కదూ! వేణా, తెల్లవారుఝామున వచ్చారు... నువ్వు మంచి నిద్రలో వున్నావు. లేచే వేళయిందికదా నిన్ను డిస్టర్బ్ చెయ్యడం ఎందుకని లేపలేదు' అంటూ నవ్వి 'ఏం వేణా! కనీసం నీకొక బావగారున్నారన్న విషయం కూడా నాతో ఎప్పుడూ చెప్పేవు కావేం? పాపం ఆయన్ని గుమ్మంలోనే నిలేసి క్రాస్ ఎగ్జామినేషన్ చేశాను ఎవరో తెలీక' అన్నాడు అప్పుడే బాత్‌రూం నుండి వచ్చిన మోహన్...


వేణా హృదయంలో భయమూ, విభ్రాంతీ ఒక్కసారే కలిగాయి. శ్రీధర్ వచ్చాడని తెలియగానే భయమూ, నవ్వుతూ గదినుండి బయటకు వస్తున్న శ్రీధర్ వెనుకనేవున్న యువతిని చూసి విభ్రాంతి కలిగాయి. ప్రయాణం బడలికవలన కాబోలు అలసిపోయినట్లున్నా రిద్దరూ.

చిత్రంగా [illegible] చూస్తున్న దానిలా నిలబడిపోయింది వేణా...

'నేనే వేణా! చిత్రంగా చూస్తున్నావే. నేనీ ప్రాంతానికి చాలా వచ్చి రోజులయింది గదూ! నీ వివాహం సంగతి తెలిసినా అడ్రసు సరిగా తెలిసిందికాదు'. అంటూ నవ్వి, 'ఇంతకీ నేనెదో రాగానే శుభవార్త చెబుదామని వస్తే హాయిగా నిద్రపోయి ఆహ్వానించలేకపోయావు... మొత్తానికి తెలిసే యినదానివేలే గాని ఇదిగో ఈమె నీకు చెల్లెలవుతుంది. 'పేరు రమ' అన్నాడు పరిచయం చేస్తూ.

శ్రీధర్ ప్రక్కనే నిలబడివున్న రమ 'నమస్తే' అంది చిరునవ్వునవ్వుతూ. సంభ్రమాశ్చర్యాలనుండి తేరుకొని, వేణా ప్రతి నమస్కారం చేసి, నిరాభారమయిన హృదయంతో మనసులోని మబ్బులు విడిపోగా గబగబా వంటింట్లోకి దారి తీసింది. కాఫీ కోసం స్టవ్ వెలిగించే ప్రయత్నంలో...

రెండు రోజులుగా మేఘాచ్ఛాదితమై వున్న ఆకాశంలో కారుమబ్బులు విడిపోయి, దూది పింజాల్లా గాలిలో తేలిపోతూ, అప్పుడే ఉదయిస్తున్న బాలభానునకు స్వాగతం పలుకుతున్నట్లున్నాయి.




పార్వతీ పరమేశ్వరుల
అవతార లీలలను
అద్భుతముగా చిత్రించిన
అపూర్వ సృష్టి
విజయా వారి
ఉమా
చండీ
గౌరీ
శంకరుల
కథ
నిర్మాత : దర్శకుడు:
కే.వి.రెడ్డి B.Sc., (Hons)

ఒక వారం విపరీతం

దుర్భర దారిద్ర్యం-పిల్లల హత్య-ఆత్మహత్య!

పెద్దబావల్లి పాదుగ్రామం (కోయంబత్తూరు)లో గత బుధవారం 17 వ తేదీన ఒక వ్యక్తి తనముగ్గురు బిడ్డలకు విషంపెట్టి చంపి, తనకు తనుగా ఆత్మ హత్య చేసుకున్నాడట. దుర్భర దారిద్ర్యమే యీ హత్యలకూ, ఆత్మహత్యకూ కారణమట పాపం

మంత్రులకి చక్కెరలేని కాఫీ

పంచదార ధర పెరగడమే గాక, అది అందని ఫలముయినందువల్ల నిరసనగా కేరళ ప్రజలు, ఆ రాష్ట్రంలోని ఊళ్లకు వచ్చిన మంత్రులకు



పంచదారలేని కాఫీ యిస్తున్నారట. ఛీ...... పద్ధతి కొత్తగావుంది.

* * *

కోయంబత్తూరు— ఈరోడ్డు రైలుమార్గంలో 'ఊత్తుకుల్లి, కూలిపోలాయం'' స్టేషనుల మధ్య ఎవరో దుండగులు ఫిష్ ప్లేటులు, బోల్టులు వూడ లాగిపారేశారట. ఇది దేశద్రోహమా, ఆత్మద్రోహమా!!

* * *

'హిందూ' దినపత్రికను తీసుకుని వెళుతున్న విమానం తిరుచ్చి విమానాశ్రయంలో నేలమీదికి దిగుతుండగ ప్రమాదానికి గురియయ్యింది. విమాన చోదకులకు ఏ ప్రమాదమూ జరగలేదుకానీ, విమానంమాత్రం ఎందుకూ పనికిరాదట— ఈ డిశంబరు 25 న జరిగింది.

రైల్వేకి 15 లక్షలు నష్టం

హిందీ వ్యతిరేక చర్యలకు ఫలితంగా మద్రాసులో రైల్వేశాఖలకు సంబంధించిన నష్టం 15 లక్షలని అంచనా తేలింది. [illegible]

క్రిస్మస్ సందర్భంగా ప్రమాదాలు

క్రిస్టమస్ పండుగ సందర్భంలో అమెరికాలో చనిపోయిన వారిసంఖ్య 655 అని తేలింది. ఒడ్డిలో తాక్కిడులవల్ల యీ ప్రమాదాలు ఏమేమో సంభవిస్తూనే వున్నాయి. ఫ్రాన్సులో 410 మందికి గాయాలు తగిలియున్నాయట. 60 మంది చనిపోయారట.

* * *

ఢిల్లీలో చలిగాలి యీనెల 25 వ తేదీన నో రెండు వందు ప్రాణాలను బలి తీసుకుంది. చలికి గడ్డకట్టుకు పోయినట్టు లాభంయిన ఆ యిద్దరూ ఎవరో యింకా తెలతేదట. బహుశా ప్లాట్‌ఫారం వాసులయ్యుంటారేమో అనుకుంటున్నారు.

* *

'మై కాపుర్' అనే నేపాళ సినిమాలో నాలో హాసిని వివాహంచేసుకునే సీనొకటి వుందట. అయితే ఆసీనే ఆమెకు తన జీవితంలోనికి వచ్చిందట. ఆ హీరో హాసితో ఆమె వివాహం జనవరి 16 వ నిశ్చయమయింది.

చెట్టులో బంగారు నాణాలు

కౌనస్ లిథువానియా (రష్యా) అనేచోట విద్యార్థులు గాలికి పడిపోయిన ఒక 'ఏపిల్' చెట్టును పీకుతుండగా ఆ చెట్టు మొదట్లో వో జాడీలో బంగారు నాణాలు దొరికాయట. 1824 కి చెందిన యునైటెడ్ స్టేట్స్ డాలర్లు కూడా యిందులో వున్నాయట.





సంతకాలు కూడా హిందీలోనే?

1968 ఆగస్టు నెలాంతానికి హిందీ నేర్చుకోని వుద్యోగులకు (?) ప్రమోషనులుండవట. ఈ నియమం ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ యిటు పెట్టింది. జీతాలు తీసుకునేటపుడు చేసే సంతకాలు, తదితర సంతకాలు హిందీలోనే పెట్టాలని ఆజ్ఞలు రాసివచ్చాయట.

ఏమిటో యీ విపరీతం! ప్చ్.

గుండె పొరపాటు:కాదు!

18 రోజులు ''వరప్పుదయంతో'' బ్రతికిన లూయిస్ వాష్‌కెన్‌స్కీ మొన్న 21 వ తేదీన ఆకస్మికంగా మరణించారట. ఆయన మరణించినది గుండె నప్పుకపోవడంవల్ల మాత్రం కాదని ఆయనకు గుండె అమర్చిన డాక్టరు వుద్ఘాటించారట.

* * *

కర్నూలు జిల్లా వెంకసుపల్లి గ్రామంలో తొమ్మండుగురు పిరాయి థాటీతో ఒక వ్యక్తిని చంపిరి— ఇది డిశంబరు 23 న జరిగింది. కారణం తెలియలేదింకా.

—పాలాక్షుడు

కుమారి వైజయంతీమాల కూచిపూడి నృత్యప్రదర్శన

'శ్రేయాంసి బహు విఘ్నాని'
ఈ ముక్క అందరికీ, అన్నిటికీ కూడా అన్వయిస్తుంది.

ఇటీవల 'మన' కూచిపూడి నృత్యాన్ని కొందరు నేర్చుకుంటున్నారు. మరి కొందరు గౌరవించడం నేర్చుకుంటున్నారు.

కుమారి వైజయంతిమాల భారత దేశంలోనేగాక, ప్రపంచంలో చాలా చోట్ల నాట్య ప్రదర్శనాలను యిచ్చారు. ఇప్పుడామె కూచిపూడి నృత్యం శ్రీ వెంపటి చిన సత్యంగారివద్ద నేర్చుకొంటున్నారు. మద్రాసులో చాలాకాలంగా వుంటూ ఈ కూచిపూడి నృత్యాన్ని చాలామందికి నేర్పుతున్నారు శ్రీ వెంపటి చినసత్యంగారు.

ఇటీవల మద్రాసు వాణిమహల్లో జరిగిన 35వ దక్షిణ భారత సంగీత మహా సభల సందర్భంలో సోమవారం 25వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు కుమారి వైజయంతిమాల నృత్య ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనలో 'భామ కలాపం'



కూచిపూడి నృత్య భంగిమలో
కుమారి వైజయంతీమాల

అనే కూచిపూడి అంశాన్ని ఆమె చక్కగా అభినయించారు. ఈ విభాగాన్ని శ్రీ వెంపటి చినసత్యంగారు నిర్వహించారు. పాడినదీ (నట్టువాంగం) జతులను పలికినది కూడ ఆయనే!

'భామనే—సత్యభామనే' అంటూ సభకి తనకి తానే పరిచయం చేసుకుంటూ సత్యభామ ప్రవేశించడం నుండి, మరుని బాధ తాళలేనురా అనే విరహ వేదన, తరువాత శ్రీ కృష్ణునికి తన స్థితి తెలియజేస్తూ మదన లేఖ వ్రాయటం, ఆ తరువాత శుభశకునాలను చూచి, జరగబోయేది నిశ్చయంగా శుభమేనని పొంగిపోవడం వరకూ వుంది. ఈ కూచిపూడి అంశంతో పాటు తదితర అంశాలను కూడా ఆమె అభినయించారు. ఆమె ట్రూపులో మరీ పది పదకొండు సంవత్సరాల చిన్న పిల్లలనుగాక, కొంత ప్రౌఢలను ఎన్నుకుని వుంటే బాగుండేది. చిన్న పిల్లలు కూడా నృత్యం బాగానే చేశారు.

కూచిపూడిలో 'దశావతరములు' అభినయిస్తుందేమోనని కూర్చున్నవారు చివరికి నిట్టూరుస్తారు. 'భామకలాపం ఒక్కటే ఇప్పటికి నేర్పాను' అన్నారు శ్రీ వెంపటి చినసత్యంగారు.

కూచిపూడి నృత్యాన్ని పట్టుదలతో సాధిస్తున్న, నేర్పుతున్న శ్రీ వెంపటి చినసత్యంగారు అభినందనీయులు.

—[illegible]



కుమారి వైజయంతీమాలకి నృత్యరీతుల్ని బోధిస్తున్న నాట్యాచార్యుడు శ్రీ వెంపటి చినసత్యం.

చిత్ర సమీక్ష :

కాంభోజరాజు కథ

ఈ మధ్యన వచ్చే జానపద చిత్రాలన్నీ కలగాపులగంగా వుంటున్నాయి. కథలకి మాసికలు వేసుకుని రంగులు పులుముకుని ప్రేక్షకుల కళ్లు మాయడానికి ప్రయత్నిస్తున్నాయి. ఆ సంధాని విడిచి, ఎటువంటి కృత్రిమ అలంకారాలు లేకుండా ధయిర్యంగా కాంభోజరాజుకథని కాంభోజరాజుకథగా తెరకెక్కించిన అనంతలక్ష్మి ప్రొడక్షన్స్‌వారి కృషి ప్రశంసనీయం.

కాంభోజరాజుకథ ఆంధ్రులకి సుపరిచితమే. కథకి శని సూత్రధారుడు. పేదలని చవిచూసిన శని కాంభోజరాజుని అవహిస్తాడు. కాంభోజరాజుకి ఏడుగురు భార్యలు. అందులో మాణిక్యాందేవి ఒకరు. దైవప్రసాదంవల్ల అందరికీ పిల్లలు కల్గుతారు. సవతులు మాణిక్యాలదేవిని అపనింద పాల్జేసి దేశ బహిష్కారం చేయిస్తారు. శరాబంది ఆమె కుమారుడు. కాంభోజరాజు రాచవ్రణం నయంకావడానికి 'నిర్మల' అనే మందు కావలసివస్తుంది. గంధర్వలోకంలోని నిర్మలతోపాటు రత్నగంధి, యోజనగంధు లిద్దరినీ శరాబంది వెంటబెట్టుకు రావడంతో కథ కంచికి..

కథని యధాతథంగా నిర్మించడంలోని వ్యయప్రయాసలు ప్రేక్షకులకి అర్థమవుతూనే వుండడంవల్ల నిర్మాతల కార్యదీక్ష, శ్రమ ప్రత్యక్షసాక్ష్యంగా కనిపిస్తాయి. శరాబంది రాచవాతావరణంలో పడగానే అతని గూటిపలుకు మాటుకి తప్పుకొంటుంది. ఎబ్బెట్టుగా కనిపించకుండా వుండడానికి దానికో మంత్రమో తంత్రమో సూచిస్తే బావుండేది. చిత్రీకరణలో మరికొంత శ్రద్ధ తీసుకుని, చిత్రాన్ని సాంకేతికంగా మెరుగుపెట్టినట్టయితే ఆ దృశ్యంగా వుండివుండేది!

శరాబందిగా శోభన్‌బాబు నటన చిత్రానికి నిండయిన శోభ కూర్చింది. కోయగూడెంలో అతని మాటలు, చివరిదాకా అతని నటన ప్రతిభావంతంగా వున్నాయి. అంజలీదేవి మహాసాధ్వియైన మాణిక్యాందేవిగా నటించి స్త్రీలని మరింత దగ్గరగా చేర్చుకొన్నారు. గుమ్మడి కాంభోజరాజులో గంభీరాన్ని, మహోన్మాదంలని చక్కగా తీర్చారు. అలాగే ముక్కామల్ల పాత్రమ్ చక్కగా అమరింది. బాలయ్య శివునిపాత్రకి, చిత్రానికి వన్నెతెచ్చారు. రాజశ్రీ, వాణిశ్రీ, యల్. విజయలక్ష్మి మనోహరంగా నటించారు. పద్మశ్రీ వాగయ్య, ధూళిపాళ, చలం, బాలకృష్ణ, ప్రసాద్, రాజబాబు, లంకసత్యం, వేళంగి, జగ్గారావు, కే. శే. చదలవాడ, సూర్యకాంతం, జ్యోతి, కల్పన, సూర్యకళ, తిలకం, సవిత్రాదేవి మొదలైన అగ్రతారా బలమంతా వివిధ పాత్రల్లో కనిపిస్తారు.

చిత్రాన్ని సంగీతంలో ముంచెత్తిన టి. వి. రాజు ప్రత్యేకంగా అభినందించతగ్గవారు. 'కాంభోజరాజా కొడుకులమోయ్' పాటని [illegible] 'రావే చెలి' 'ఎందరెందరివో' [illegible] 'మందుపాట' 'మంజుల మంజుల మధుర గానముల' పాటలతో 'ఏరి బావ వరి?' అనిపించుకొన్నారు సంగీతదర్శకులు.

కమలాకర కామేశ్వరరావుగారి దర్శకత్వంలో విశిష్టత మీటరు మీటరులోనూ గోచరిస్తుంది. కుమ్మరి మాస్టారు దళంవారి బుర్రకథ మరో చక్కని ఆకర్షణ. పాటలు కొసరాజు, సి. నారాయణరెడ్డి రాశారు. సంభాషణలు కే. శే. పిచ్చేశ్వరరావు, పినిసెట్టి రాశారు. ఛాయాగ్రహణం: వెంకటరత్నం. కూర్పు: సంజీవి. నిర్మాతలు: దగ్గుపాటి భాస్కరరావు, కొసరాజు భానుప్రసాద్.

—సితరాజు



'కాంభోజరాజుకథ'లో వాణిశ్రీ, రాజశ్రీ.

బ్రహ్మానంద చిత్రపురికి బ్రహ్మాండమైన భవిష్యత్తు

ఆంధ్రరాష్ట్రం అవతరించిన పర్వదినంలోనే బ్రహ్మానంద చిత్రపురికి కూడ 1967లో శంఖుస్థాపన జరిగింది. స్టూడియో నిర్మాణానికి గాను శ్రీ ఎన్. టి. రామారావుకు, ఎల్. వి ప్రసాద్‌కు స్థలాలు కేటాయించబడ్డాయి. శ్రీ ఎన్. టి ఆర్. స్టూడియో నిర్మాణం సగంపైగా జరిగిపోయింది. ఇంకా కొద్ది పని మాత్రమే మిగిలింది. బహుశా ఉగాది నాటికి తయారౌతుంది. శ్రీ ఎల్. వి ప్రసాద్ కూడ అతిత్వరలోనే తమ స్టూడియో నిర్మాణాన్ని ప్రారంభిస్తారు. స్టూడియో నిర్మాణమేగాదు—ఈ ప్రదేశంలో షూటింగులన్నీ, అక్కడ వలసిన సౌకర్యాలన్నీ సకాలంలో జరిగేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫిలిం సెమినార్‌ను యేర్పాటు చేసేందుకు నిశ్చయించింది. అంతేకాదు ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో విద్యాభ్యాసం చేసే ఆంధ్ర విద్యార్థులకు ఉపకార వేతనాల్ని కూడ యివ్వడానికి నిశ్చయించింది. కొత్త నటీనటులను ప్రోత్సహించడానికి తగిన కమిటీల ద్వారా సెలక్షన్ జరిపించి, చక్కటి అవకాశాల్ని కల్పించాలని నిర్ణయించింది. ప్రభుత్వం ప్రస్తుతం యిస్తున్న సబ్సిడీ పథకాన్ని మరికొంతకాలం పొడిగించేందుకు ప్రయత్నిస్తోంది. ఈ విధంగా హైదరాబాదులో ఫిలిం పరిశ్రమ పురోభివృద్ధికి ముఖ్యకారకులు మన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ, శ్రీ నాగేశ్వరరావు, శ్రీ రామారావులు అని అనడం అతిశయోక్తి కాదేమో!

హైదరాబాదుకు తరలి వెళ్ళిన శ్రీ నాగేశ్వరరావు ఫిలిం పరిశ్రమ అభివృద్ధి పొందడానికి ప్రభుత్వానికి కొన్ని సలహాల నిచ్చారు. వాటిని ప్రభుత్వం పరిశీలించి, అందులో ముఖ్యమయిన వాటికి కార్యరూపం కల్పించింది. శ్రీ అక్కినేని హైదరాబాదుకు పోవడం చేతనే మన రాజధానికి కొత్తరూపం ఫిలిం రంగంలో వచ్చిందనడంలో తప్పులేదు. శ్రీ నాగేశ్వరరావుతో చిత్రాలు నిర్మించే నిర్మాతలు అక్కడికి వెళ్ళి చిత్రాలు నిర్మించడం చేత సారథి స్టూడియోలో మరికొన్ని ఫ్లోర్‌ల నిర్మాణం జరిగింది. ఒకే సమయాన రెండు చిత్రాల షూటింగుకు వీలుకలిగింది.

మద్రాసులో నిర్మింపబడే చిత్రాల్లో నాయకుడి పాత్రను ధరించే శ్రీ ఎన్ టి. రామారావుకు కూడ మాతృదేశంమీద భక్తి లేకపోలేదు. కాని, శ్రీ ఎన్. టి. ఆర్. తగిన కట్టుదిట్టాలతో తరలి వెళ్ళాలని నిశ్చయించి ఆ సమయం ఆసన్నమయ్యేంతవరకు దాన్నిగూర్చి ప్రస్తావించలేదు. ఇప్పుడు శ్రీరామారావు చేపట్టిన హైదరాబాదుయాత్ర ద్వితీయాత్రగా వుండబోదు. తాను సంపాదించిన సినిమా డబ్బును సినిమా పరిశ్రమకే ఖర్చుపెట్టి, తద్వారా కొన్నివేలమందికి జీవనోపాధి కల్పిస్తున్న శ్రీరామారావును వేనోళ్ల అభినందించాలి. ఒకప్రక్క స్టూడియో నిర్మాణం, మరియొకప్రక్క థియేటర్ల నిర్మాణం జరిపి, తాను సినిమాల్లో ఆర్జించిన ఆస్తిని ఆ వృత్తికే సమర్పించి నిజమయిన కళాభక్తిని విశదం చేసారు. ఈవిధంగా శ్రీరామారావు, నాగేశ్వరరావులు రామ, లక్ష్మణులుగా వ్యవహరిస్తూవుంటే, శ్రీ బ్రహ్మానందరెడ్డి, లక్ష్మణ్ బాపూజీ కృష్ణార్జునులుగా చిత్రపరిశ్రమ అభివృద్ధికి కంకణం కట్టుకున్నారు.

ప్రపంచంలో యేనటులు సాధించని కార్యాల్ని మన నాగేశ్వరరావు, రామారావులు తమ జీవితంలో సాధించారు. సినిమా నటులకు కేవలం గ్లామర్ మాత్రమేకాదు వుండేది. మానవత్వం, సోదరభావం, సంఘ శ్రేయస్సు వీరిలో కూడ గలవని వీరి బృహత్తర కార్యక్రమాలే నిరూపిస్తున్నాయి.

హైదరాబాదులో యివిగాక మరి రెండు స్టూడియోలనిర్మాణం కూడ జరగవచ్చు. ఇది అన్నిభాషలవారికీ కూడని. చిత్రనిర్మాణానికి యిక్కడవున్న వసతులు యింకెక్కడాలేవు అందుకే ప్రసిద్ధ మల్లయుద్ధ వీరుడు శ్రీ దారాసింగ్ స్టూడియోను నిర్మించ నిశ్చయించారు. ప్రముఖ హిందీ చిత్రనిర్మాత లిద్దరు యిక్కడ స్టూడియోలు నిర్మించాలనే ప్రయత్నాల్లో వున్నారు. ఆసియా ఖండంలోకెల్లా వున్నతమైనదిగా పరిగణింపబడుతున్న వాహిని స్టూడియో యజమాని శ్రీ నాగిరెడ్డి భాగ్యనగరంలో బ్రహ్మాండమైన స్టూడియోను నిర్మించే యత్నంలో వున్నట్లు చెప్పబడుతోంది. పై పరిస్థితులను పరికిస్తే, బ్రహ్మానంద చిత్రపురికి బ్రహ్మాండమయినదశ వుంటుందని ఘంటాపథంగా చెప్పొచ్చు.

—శ్రీనివాస్ ●



'బ్రహ్మచారి' లో నాగభూషణం, సూర్యకాంతం.



తప్పక చూడండి!
అనంతలక్ష్మీ ప్రొడక్షన్స్
కాంభోజరాజు కథ
దర్శకత్వం: కె. కామేశ్వర రావు
నిర్మాతలు: దగ్గుబాటి భాస్కర రావు
కొసరాజు భాను ప్రసాద్
శ్రీ ఫిలిమ్స్ రిలీజ్
మైసూర్: రేవతీ ఎంటర్ ప్రైజెస్

సినిమా

సందడిలేని స్టుడియోలు !

గత పది రోజాలుగ మద్రాసు స్టుడియోల్లో షూటింగు సందడి చాలా మందకొడిగా వుండడం ఆశ్చర్యాన్ని, ఆందోళనను వ్యక్తం చేస్తుంది. దీనికి కన్పడుతున్న కారణాలు రెండే రెండు.

మొదటిది ఆంధ్రుల అభిమాన కథానాయకుల్లో ఒకరయిన శ్రీ ఎన్. టి. రామారావు నటిస్తున్నచిత్రాలన్నీ పూర్తయి విడుదలకు వురకలేస్తున్నాయి. వీరు నటించబోయే కొత్త చిత్రాల షూటింగు 1968 సంవత్సరం ప్రారంభమయితేనే గానీ జరుగదు. శ్రీ రామారావు నటించిన విజయవారి 'ఉమ—చండీ—గౌరి శంకరుల' కథ, మంజులా సినీ సిండికేటువారి 'నిలువు దోపిడి', డి. వి. ఎస్. వారి 'తిక్క శంకరయ్య', అజాం ఆర్ట్సువారి 'తల్లి ప్రేమ' చిత్రాల షూటింగులు పూర్తయి రి—రికార్డింగ్, ఎడిటింగ్, సెన్సారింగ్ దశల్లో వున్నాయి. కాబట్టి శ్రీ ఎన్. టి. ఆర్. చిత్రాలేమీ స్టూడియోల్లో షూటింగు దశల్లో లేవు.

ఇక రెండోది కౌముది ఫిలింస్ 'విడాకులు' విజయ—సురేష్ కంబైన్స్ 'పాపకోసం', పి. ఎస్. ఆర్. 'రణభేరి', శ్రీకాంత్ పాంఘికం, గౌరి ఆర్ట్సు 'సర్కార్ ఎక్స్‌ప్రెస్' షూటింగులు కూడా అంతిమ ఘట్టంలో వున్నాయి. ఇంకా ఒకటి, రెండు పెద్ద్యాల్యుతో ఉంగా చిత్రాల షూటింగు కూడా పూర్తవుతుంది.

ఈ కారణాలచేత, యే స్టుడియోకు వెళ్లినా, మన తెలుగు చిత్రాల సందడి కన్పడడం లేదు. అయినా పని గట్టుకొని వాహిని స్టుడియోకి వెళ్లాను. అదృష్టవశాత్తు ఆరోజు 'కౌముది 'విడకులు', 'పాపకోసం' చిత్రాల షూటింగు జరుగుతూ వుండింది. ఏది యేమయినా, మద్రాసులో ముమ్ముందు మన తెలుగు చిత్రాల సందడి అంతగా ఉండదు.



'రణభేరి'లో గీతాంజలి,

'రియాక్షన్ ఎలా రాబడుతున్నారోనని'

వాహిని స్టుడియోలోని కాల్వి ఫ్లోర్‌లో దర్శకులు కె. ఎస్. ప్రకాశరావు, వారి ప్రక్కన హాస్యనటుడు రాజ్‌బాబు 'విడాకులు' క్లయిమాక్సు సన్నివేశాల చిత్రీకరణ సందర్భంలో నిల్చుని వుండడం చూచి, రాజ్‌బాబు నటనకు స్వస్తి చెప్ప



'సుఖదుఃఖాలు'లో జయంతి.

సినిమా డైరీ

● "మాఁగేవి" హిందీచిత్రంలో నాయకీ నాయకులుగా నూతన్, ధర్మేంద్ర నిర్ణయింప బడ్డారు

● శ్రీ రాజబాల, కాంతి రావు, తండ్రి, కొడుకులుగా నటిస్తున్న చిత్రాన్ని శ్రీ దాసు డైరెక్టు చేస్తున్నారు.

● నిర్మాతలపట్టిలో శ్రీ టి. ఎల్. కాంతారావుకూడ చేరిపోయారు. వీరు ఒక సాంఘిక చిత్రాన్ని నిర్మించ నిశ్చయించారు.

● 'నాప' హిందీచిత్రంలో జితేంద్ర, బబితా, నాగేష్ ముఖ్య భూమికల్ని ధరిస్తారు.

● తెలుగుచిత్రాలను నిర్మించే రామానాయుడు, శ్రీ నాగిరెడ్డిగారితో కలిసి ఒక తమిళ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో జయశంకర్ కథానాయకుడు.

● బాలన్ ప్రొడక్షన్స్ నిర్మించే సాంఘికచిత్రం యొక్క ప్రారంభపూజ డిసెంబర్ 23 వ తేదీన జరిగింది. ఈ చిత్రానికి శ్రీ జి. రామినీడు దర్శకులు.

● ప్రఖ్యాత నేపథ్యగాయిని లతామంగేష్కర్ రు. 3,35,771 లను 1962—66 సంవత్సరాలకి ఆదాయపు పన్నును చెల్లించింది.

● రేఖా అండ్ మురళీ ఆర్ట్సువారు ఒక సాంఘికాన్ని, ఒక పౌరాణికచిత్రాన్ని ఒకేసారిగా ప్రారంభించ నిశ్చయించినట్లు శ్రీ పద్మనాభం వ్యక్తపర్చారు.

● "కొయినా" నగరంలో యిటీవల భయంకరమైన భూకంపానికి బాధపడ్డ కుటుంబాలకు ప్రముఖ హిందీనటుడు శ్రీ సునీల్‌దత్, ప్రఖ్యాత తమిళనటుడు శ్రీ ఎం. జి. రామచంద్రన్ వరుసగా పదివేల రూపాయలను విరాళంగా పంపించారు.

● ఆడిటర్ శ్రీ వి. జి. కె. చారి రచించిన "సుప్రభాతమ్మయె తిరువెంకటేశా", "నిత్య కల్యాణమూర్తి !" అనే రెండు భక్తిగీతాల్ని శ్రీ సాలూరి రాజేశ్వరరావు పాడగా, హెచ్. ఎం. వి. వారు రికార్డు చేశారు. చాలకాలంతర్వాత శ్రీ రాజేశ్వరరావు ప్రయివేటు రికార్డుల నివ్వడం యిదే ప్రథమం.

దర్శకత్వ విభాగంలో శిక్షణ పొందుతున్నాడేమో ననుకున్నా. కాని తీరా రాజ్ బాబును విచారిస్తే 'అబ్బే' అదేమీ లేదు. డ్యాడీ దగ్గర కాస్త నిలబడివుంటే ఆయన యెలా ఆర్టిస్టుల దగ్గర రియాక్షన్స్ రాబట్టగలరో చూడాలని ఆశపుట్టింది' అని చెప్పాడు. మేము మాట్లాడుతూవుంటే లైట్స్ రెడీ సార్ అని కెమరామెన్ చెప్పడంతో శ్రీ ప్రకాశరావు 'ఎస్. స్టార్ట్ కెమెరా' అన్నారు. 'ఎస్. రన్నింగ్‌సార్. క్లాప్ ఇన్' అనడంతో సెట్లోవున్న కృష్ణకుమారి తన సహజమయిన నటనా పద్ధతిలో గ్లిసరిన్ లేకుండానే 'తెలియదు ... తెలియదు ... తెలియదు' అని గట్టిగా అరుస్తూవుండే ఆమె కంటివెంట కన్నీరు ధారా ప్రవాహంగా వస్తూవుండటాన్ని చూచి శోభన్‌బాబు 'తెలియదు ? కాదా ... ఆ బిడ్డని యిలా యివ్వు' అని కాని శ్రీ దగ్గరవున్న పిపాయిని కృష్ణకుమారికి అందిస్తాడు. ఈ సన్నివేశంలో యిద్దరూ బాగా నటించడంతో దర్శకులు ఓ. కే. చేసారు. ఈ రసవంతమయిన సన్నివేశాన్ని 'విడ కులు' చిత్రంలో మీరు చూడగలరు.

క్లయిమాక్స్‌లో మార్పు

'విడ కులు' చిత్రంలో కృష్ణకుమారి


'నిలువుదోపిడి'లో జయలలిత

నాగభూషణం భార్యా, భర్తలు. నాగభూషణం తమ్ముడు శోభన్‌బాబు-వాణిశ్రీ శోభన్‌కు అర్ధాంగి. కానీ, నాగభూషణం తనకు పెండ్లికాలేదని బుకాయించి రమణారెడ్డి కూతురయిన విజయలలితను పెండ్లాడటానికి అన్నీ యేర్పాట్లు చేస్తాడు. పెండ్లి ముహూర్తం సమీపించే సమయంలో నాగభూషణం గుట్టు బట్టబయలవుతుంది: సినిమాలోని ఆర్టిస్టులందరూ ఒకటయి హాయిగా జీవితాన్ని గడుపుతారు.

'విడాకులు' చిత్రం తమిళ 'భవానీ, చిత్రానికి ఆధారం. అయినా తెలుగులో క్లయిమాక్సు మార్చారు. అంటే శోభన్‌బాబు క్యారెక్టరును సుఖాంతం చేసారన్నమాట' అని యింటికి రాబోతుంటే రాజబాబు మా యింటికిపోదాం పద అని పిలవడంతో నాగార్జున నగర్‌కు వెళ్లాను.

'కాలం, ఖర్మం కలిసిరావాలి'

రాజబాబు యింట్లోకి వెళ్లగానే ఆయన శ్రీమతి మృదుమధురంగా యేదో



'కన్నీరు-కన్నీరు'లో అనూరాధ.

సినిమా

హిందీపాటను పాడుతూవుండడం చూచి 'ఏమండీ, మీ భార్య యింత బాగా పాడుతారే. మరి సినిమాల్లో పాడించకూడదా?'అని రాజబాబును అడిగాను. 'అవును బ్రదర్ పాడించాలి. దేనికయినా కాలం, ఖర్మం కలిసిరావాలిగదా' అన్నాడు. 'నా భార్యకు లత మంగేష్కర్ అంటే మహా యిష్టం. అందుకే ఆమె ఫోటోను యిక్కడ తగిలించాను' అని డ్రాయింగ్ రూంలో వున్న లత చిత్రాన్ని చూపించాడు. 'మరి నీవు షూటింగుకు వెళితే ఆమె ఒంటరిగా వుండొద్దూ' అన్నాను. 'అందుకే ఆమె పాటల్ని ఆలాపిస్తూ కాలాన్ని గడుపుతూ వుంటూంది. మా సంసారం చాలా సంతోషంగా గడిచిపోతూ వుంది. మాకు తోడుగా ఒక పాపాయిగాడు పుట్టడంటే మా గృహం స్వర్గసీమ అవుతుంది' అని రాజ్‌బాబు వెల్లడించాడు.

జిప్సీ డ్రస్‌లో దేవిక

వాహినిలోని ఏడవ ఫ్లోర్‌లో కుమారి దేవిక జిప్సీ డ్రస్సులో జిల్ జిల్‌గా వుండడం చూచి లోనికి వెళ్లాను. సెట్సులో దొంగలు మంచి మజాలో వుండడమే గాక, దేవిక అంద, చందాలకు ముగ్ధులవుతూ యేదో పిచ్చివాగుడు పేలుస్తూ వుంటే వారిలో మరింత ఖుషీని రేపే విధంగా కమ్మని పాటను పాడుతూ, దానికి తగ్గట్లు దేవిక ఆడుతూ వుంటే దొంగలు మైమరచి పోయే సన్నివేశాన్ని దర్శకులు శేషగిరిరావు చిత్రీకరించారు. ఈ ఘట్టం 'పిపకోసం'లో వస్తుంది. ఈ షూటింగులో విశేషమేమిటంటే నిర్మాత రామానాయుడు దగ్గరే వుండి తనకు నచ్చిన సలహాలను యిస్తూ వుండడమే. ఆ రోజు జరిగిన షూటింగు వివరమిది.

'ఉల్లిపూలా పడవగట్టి నా మా...
మల్లెరేకుల తెరచాప దించెద నా మా...'

యీ పాటను ఆత్రేయ వ్రాసారు. పెండ్యాల స్వరం చేసారు. సుశీల పాడిన పాటకు దేవిక లిప్ మూవ్‌మెంటు యిస్తూ ఆడింది.

* * *

ఎడిటింగ్ రూములో వీనస్ శాస్త్రి కన్పడి మా 'లక్ష్మినివాసం' షూటింగు పూర్తయిందండి. జనవరి ఆఖరుకు విడుదల చెయ్యదల్చుకున్నాం అన్నారు. తమిళంలో 'ఎంగవీట్టు లక్ష్మి' చిత్రాన్ననుసరించి 'లక్ష్మి నివాసం' నిర్మింపబడింది. కాని, దర్శకులు శ్రీ వి.

మధుసూదనరావు తన స్వయం ప్రతిభా విశేషాల్ని చిత్రకథలో చూపించి తమిళం కన్నా తెలుగు చిత్రాన్ని సర్వాంగ సుందరంగా తయారు చేసేరండీ అన్నారు శాస్త్రి. మరి పాటల సంగతేమిటి అని ప్రశ్నించా. పాటలు కూడా అన్నీ బాగా వచ్చాయండీ. శ్రీ ఘంటసాల, శ్రీనివాస్, సుశీల, ఈశ్వరి యిూ పాటలను పాడారు' అన్నారు. 'లక్ష్మీనివాసం'లో శ్రీ రంగారావు, అంజలీదేవి, శోభన్‌బాబు, కృష్ణ, రాంమోహన్, వాణిశ్రీ, భారతి, పద్మనాభం, నాగయ్య ముఖ్యపాత్రల్ని పోషించారు. శ్రీ కె. వి. మహదేవన్ సంగీతాన్ని సమర్పించారు. శ్రీ వి. మధుసూదనరావు డైరెక్టు చేసారు.

'ఇంకా కథ నిర్ణయించుకోలేదు'

'మనసే మందిరం' చిత్రాన్ని నిర్మించిన శ్రీ యర్రా అప్పారావు 'దోపిడి దొంగలు' డబ్బింగ్ చిత్రాన్ని నిర్మిస్తున్నారని తెలిసి వారి ఆఫీసుకెళ్ళి 'ఏమండీ? తెలుగు చిత్రం నిర్మించే ప్రయత్నాలేమయినా వున్నాయా? అని ప్రశ్నించాను. 'తప్పక తీస్తానండీ. ఇంకా కథ నిర్ణయించుకోలేదు. శ్రీ నాగేశ్వరరావును కలుసుకోలేదు. ఈ గ్యాప్‌లో ఖాళీగావుండడం దేనికని యిూ 'దోపిడీ దొంగలు' చిత్రాన్ని విడుదల చేస్తున్నాను. 'దోపిడీ దొంగలు'లో జయలలిత, జయంతి, ఎం. జి. రామచంద్రన్, జెమినీ గణేష్, నాగేష్, ముఖ్యపాత్రల్ని ధరించారు. శ్రీ మహదేవన్ పాటలకు స్వరకల్పన చేసారు. శ్రీ ఆరుద్ర మాటలను వ్రాసారు. శ్రీ తిరుముగం డైరెక్టు చేసారు.

'లక్ష లాభాలు'

నాసూ స్టుడియోకి 'దేవకన్య' షూటింగు వుందని అక్కడికి వెళ్ళాను. కానీ, అప్పటికి ఆ 'ఫ్లోర్' మరెవ్వరికో యివ్వడంవల్ల తమ షూటింగును కాస్త ముందుకు నెట్టామని అన్నారు నిర్మాత రామరాజుగారు. మరి యిక్కడ వున్నారేమిటి ఈవేళ అని ప్రశ్నించాను. 'రేపు సెట్టువెయ్యించాలిగదా. దాని యేర్పాట్లను చూసేందుకు వచ్చాను' అన్నారు. అక్కడే



'అసాధ్యుడు'లో కె. ఆర్. విజయ, కృష్ణ.

వున్న శ్రీ హేమాంబరధరరావును మీ 'అడంగచు' రిపోర్ట్సు ఎలా వున్నాయండీ? అని అడిగాను. 'ఎక్సలెంట్‌గా వున్నాయండీ. కనీసం 1 లక్ష లాభాలు వస్తాయని యెదురుచూస్తున్నాను' అని చెపుతూ యికపై సాంఘికాలనే డైరెక్టు చెయ్యదల్చుకున్నాను. 'దేవకన్య' యిూ నా లాస్టు 'ఫోక్‌లోర్' అన్నారు హేమాంబరధరరావు.

నాగేష్ హిందీలో కూడా నటిస్తాడు

సరే, యింత దూరం వచ్చాముగదా, వాసూ మీనన్‌ను కలుసుకుందామని ఆఫీసు రూంలోకి వెళ్ళాను. మంచితనం మూర్తీభవించిన శ్రీ వాసుమీనన్ సాదరంగా ఆహ్వానించారు.

మీ 'పుణ్యవతి' ఎలా పోయిందండీ? అని ప్రశ్నించాను. 'సబ్జెక్టు చాలా మంచిదండీ. కలెక్షన్సు కూడా పర్వాలేదు.' 'మీ కార్యక్రమం ఏమిటి?' అని అడిగాను. 'వాన్' చిత్రాన్ని హిందీలో నిర్మిస్తున్నానండీ' అన్నారు. 'ఆర్టిస్టులను, దర్శకుడ్ని నిర్ణయించారా?' అన్నాను. 'ఓ. ఎస్. శ్రీ టి. ఆర్. రామన్న హిందినీ కూడ డైరెక్టు చేస్తారు. రవిచంద్రన్, జయలలితకు బదులు జితేంద్ర, బబితా ఆ పాత్రల్ని పోషిస్తారు. నాగేష్ హిందిలో కూడ నటిస్తారండీ' అన్నారు శ్రీ వాసూమీనన్.

* * *



విజయా కెమికల్స్, మద్రాసు అధిపతి శ్రీ డా. వి. కృష్ణయ్యగుప్తగారి కుమార్తె చి. సౌ. నిర్మల కుమారి దేవికి శ్రీ మేడం వెంకయ్య శ్రేష్ఠిగారి కుమారుడు చి. రామనాథ్, వి. ఇ. 9వ తేదీ ఉదయం తెల్లవారి ధర్మప్రకాశ కళ్యాణ మండపంలో వైభవంగా వివాహం జరిగినది.

సి ని ష్లా

ప్రముఖ హాస్యనటుడు నాగేష్ నటించనున్న మొదటి హిందీ చిత్రం యిది. ఈ చిత్రంలో హిందీ చిత్ర రంగంలో కూడ తన నటనా ప్రతిభను చూపించి వారి ఆదరాభిమానాల్ని చూరగొనడం ఖాయం. నాగేష్ కేవలం హాస్యనటుడు మాత్రమేగాదు. ఎంతటి కష్టమయిన భూమికను కూడా సునాయాసంగా పోషించగల సమర్థుడు. 'సిర్ కుమిళి', 'సర్వర్ సుందరం', 'మేజర్ చంద్రకాంత్' నాగేష్ నట జీవితానికి గీటురాళ్ళు.

* * *

మధు పిక్చర్స్ 'మంచి కుటుంబం'లో శ్రీ నాగేశ్వరరావు నటన మహోన్నతంగా వుందని, వుదాత్త సన్నివేశాల్లో శ్రీ అక్కినేని యేడవకుండనే కళ్ళతోనే ఎక్స్‌ప్రెషన్ యిచ్చారని, ప్రతి ఘట్టంలో ప్రేక్షకులు కంట తడిపెట్టక మానరని, చిత్రాన్ని చాలా నీట్‌గా శ్రీ మధుసూదనరావు డైరెక్టు చేసారని నిర్మాత మల్లికార్జునరావు వ్యక్తపర్చారు. నాగేశ్వరరావు, షావుకారు జానకిల నటన పరాకాష్ఠనందుకుంది 'మంచి కుటుంబం' చిత్రంలో. 'శ్రీ కోదండపాణి తమిళ చిత్రంలోని ట్యూన్సును కాపీ కొట్టకుండా ఒరిజనల్ బాణీలను కూర్చారండీ' అన్నారు మల్లికార్జునరావుగారు.

* * *

హైద్రాబాదు సదరన్ మూవీటోన్ స్టుడియోలో కె. ఎ. ఫిలింస్‌వారి 'సతీ అరుంధతి' చిత్రం షూటింగు పూర్తయింది. ఇప్పుడు రీ–రికార్డింగ్ జరుగుతూ వుంది మొదట్లో ఈ చిత్రానికి శ్రీ సి. ఎస్. రావు దర్శకులు. కాని, వారి వత్తిడి కార్యక్రమాలవల్ల యిప్పుడు 'సతీ అరుంధతి'ని శ్రీ నందనరావు పూర్తి చేసారు. చాలాకాలం తర్వాత శ్రీ అమర్‌నాథ్ యిందులో ఒక ముఖ్యపాత్రను పోషించారు. శ్రీ కృష్ణారెడ్డి నిర్మించిన ఈ పౌరాణిక చిత్రంలో శ్రీ కాంతారావు, గుమ్మడి, నాగయ్య, జమున, అంజలీదేవి, బేబి రోజారమణి వివిధ భూమికల్ని ధరించారు.

* * *

రాజ్యం పిక్చర్స్ నిర్మిస్తున్న పాంఫిక్ చిత్రంయొక్క షూటింగు ఈ నెలాఖరులో పూర్తవుతుంది. ఇందులో నాగేశ్వరరావు ద్విపాత్రాభినయం, ఘంటసాల సంగీతం బ్రహ్మాండగా వున్నట్లు రషెస్ చూసినవాళ్ల అభిప్రాయం. భారతి నాగేశ్వరరావుతో నటించిన మొదటిచిత్రం కూడా యిదే. రాజశ్రీ, గుమ్మడి, రేలంగి, సూర్యకాంతం కొన్ని ముఖ్యపాత్రల్ని పోషించారు. శ్రీ పి.ఎస్. రావు డైరెక్టు చేస్తున్నారు. శ్రీమతి లక్ష్మీరాజ్యం, శ్రీధరరావులకు శ్రీ సుందర్‌లాల్ నవతా సమర్పించే పాంఫిక చిత్రం యిది.

—శ్రీనివాస్



ప్రముఖ హాస్యనటుల్లో ఒకరయిన శ్రీ అల్లు రామలింగయ్యకు వారి స్వస్థలమయిన పాలకొల్లులో జనవరి 1 వ తేదీన ఘనమైన సన్మానం జరిగింది. వీరు వందచిత్రాల్లో వైవిధ్య స్వభావాలుగల్గిన హాస్య పాత్రలను సహజమయిన తన నటనా కౌశలంతో ప్రతిభావంతంగా పోషించి అందరిచేతా సెభాష్ అనిపించుకున్నారు. ఈ సన్మానం సందర్భంలో శ్రీ రామలింగయ్య వెయ్యిమంది పేదలకు అన్నదానం చేసారు.

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.